ఆంధ్రజ్యోతి 20 నల్లగొండ

epaper.andhrajyothy.com

గురువారం 31 ఆగస్టు 2017

రైతు సమన్వయ సమితులకు..
కసరత్తు




తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలతోపాటు వ్యవసాయరంగంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. వచ్చేనెల తొమ్మిదికల్లా ఈ సమితులను ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ జీవో జారీచేసింది. పూర్తిగా నామినేషన్ పద్ధతిలోనే ఈ ప్రక్రియను చేపట్టనుంది. సమన్వయ కమిటీలను ఖరారు చేసేందుకు మంత్రులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసి ఒక్కో మంత్రికి ఒకటినుంచి మూడు జిల్లాలు అప్పగించింది.

- సెప్టెంబర్ తొమ్మిదికల్లా ఏర్పాటు
- మహిళా రైతులకు కూడా సమితుల్లో చోటు
- అర్హులైన వారే ఎంపిక
- ప్రతి గ్రామపంచాయతీలో 15 మంది సభ్యులతో కమిటీ

వివరాలు 2లో...

బీ ఎస్..నిల్ సేవలు



మీరు ప్రయత్నిస్తున్న వ్యక్తి మా నెట్ వర్క్ పరిధిలో లేడు.. దయచేసి కాసేపాగి ప్రయత్నించండి.. ఇది భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) వినియోగదారులకు నిత్యం వినిపిస్తున్న గొంతు. గంట కాదు, రోజు కాదు, వారాల కొద్దీ ఇదే పరిస్థితి. దీంతో విసిగివేసారిపోతున్న వినియోగదారులు కొందరు నెట్‌వర్క్ మారుతుండగా, మరికొందరు తల పట్టుకుంటున్నారు.

వివరాలు 7లో...

డేరా భూముల్లో ఎర్రజెండాలు

చిట్యాల మండలం వెల్మినేడులోని డేరా స్వచ్ఛ సౌధా ఆశ్రమంలోని అసైన్డ్ భూముల్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతారు.



మెయిన్‌లో..

జీవన పోరాటంలో.. ఓడిన కానిస్టేబుల్



- రైలు కిందపడి శ్రీనివాసచారి ఆత్మహత్య
- మిర్యాలగూడ పరిధి.. వాటర్‌ట్యాంక్ తండా వద్ద ఘటన
- వ్యక్తిగత సమస్యలే కారణమా..

సమాజంలో శాంతిభద్రతలను పర్యవేక్షించే కానిస్టేబుల్ జీవన పోరాటంలో ఓడిపోయాడు. ఆర్థిక సమస్యలు.. అనారోగ్యం అతడిని వెంటాడాయి. తనువు చాలించుకోవాలని ఈనెల12న సూసైడ్ నోట్ రాసి జేబులో పెట్టుకున్నాడు. 17రోజులు ఎంతో మదనపడి చివరకు బలవన్మరణం పొందాడు.

3,10,11 లో

తీరనున్న తాగునీటి.. కష్టాలు

- సీఎం ఆదేశంతో ప్రారంభమైన 1.05 టీఎంసీల నీటి విడుదల

20

డొంక.. కదులుతోంది

- డిండి భూదందాపై కలెక్టర్ ఉప్పల్ ఆరా
- నివేదిక ఇవ్వాలని ఆదేశం

3



పల్లెకు పదవులు

ఇక రైతు సమన్వయ సమితులు
9వ తేదీ వరకు ఏర్పాటు
సమితుల్లో మహిళా రైతులకు కూడా చోటు

■ ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలతో పాటు వ్యవసాయ రంగంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. వచ్చే నెల 9వ తేదీ వరకు ఈ సమితులను ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ జీవో జారీచేసింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేస్తోంది. పూర్తిగా నామినేషన్ పద్ధతిలోనే ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. గ్రామ, మండల, జిల్లా సమితులు ఏర్పాటు చేసేందుకు, సమన్వయ కమిటీలను ఖరారు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే మంత్రులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయడమే కాక ఒక్కో మంత్రికి 1 నుంచి 3 జిల్లాల బాధ్యతలన అప్పగించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా బాధ్యతలను మంత్రి జగదీష్‌రెడ్డి పర్యవేక్షించనున్నారు. వచ్చే ఏడాది నుంచి ఎకరాకు రూ.4వేల చొప్పున ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం పథకం మొదలు క్రాప్ కాలనీలు, ఉత్పత్తుల మార్కెటింగ్ వరకు ఈ సమన్వయ సమితులే కీలకం కానున్నాయి. గ్రామ రైతుల సమన్వయ సమితులను రెవెన్యూ గ్రామాల మధ్య ఏర్పాటు చేయనున్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో అంచెలవారీగా సమితులను ఏర్పాటు చేస్తారు. గ్రామ సమితుల్లో 15 మంది సభ్యులు, మండల, జిల్లా సమితుల్లో 24 మంది చొప్పున సభ్యులు ఉండనున్నారు. అదేవిధంగా ఒక్కో కమిటీకి ఒక్కో సమన్వయకర్త ఉంటారు. గ్రామం నుంచి జిల్లా వరకు ప్రతి సమన్వయ సమితి సభ్యులను, సమన్వయకర్తలను ప్రభుత్వమే నామినేట్ చేయనుంది. సభ్యులు పట్టాదారు అయి ఉండటమే కాకుండా ఆ గ్రామ నివాసిగా ఉండాలి. అదేవిధంగా 1/3 స్థానాలను మహిళా రైతులకు రిజర్వ్ చేశారు. గ్రామాల్లో అన్ని కులాలకు ప్రాతినిధ్యం కల్పించనున్నారు.

సమితులకు కీలక బాధ్యతలు...

రైతు సమన్వయ సమితులకు ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించనుంది. ఈ సమితులకు వ్యవసాయశాఖ నోడల్ శాఖగా కేటాయించారు. ఈ సమితులకు కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరించనున్నారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారులు సహాయకులుగా ఉంటారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలన్నింటినీ సమన్వయ సమితుల ద్వారానే పర్యవేక్షించనున్నారు. మండల, జిల్లాస్థాయిలో నామినేటెడ్ చేసే విషయంలో పంటలు సాగుచేసే వారికి ప్రాధాన్యత కల్పించనున్నారు. ఆదర్శంగా ఉండి ఆధునిక వ్యవసాయం చేస్తూ దిగుబడులను సాధించే వారిని కూడా దృష్టిలో పెట్టుకోనున్నారు. ఈ పదవుల నియామకంపై విధి విధానాలను విడుదల చేయడమే కాక వ్యవసాయాధికారులు, గ్రామ, మండల స్థాయిలో స్థానిక సిబ్బందికి అవగాహన కల్పించనున్నారు. వచ్చే ఏడాది ఖరీఫ్, రబీలో ప్రతి ఎకరాకు రూ.4వేల చొప్పున ఉచిత ఎరువుల పథకం కోసం రైతుల ఖాతాల్లో నేరుగా జమచేయనున్న నేపథ్యంలో ఈ సమితుల ఏర్పాటుకు ప్రాధాన్యత లభించింది. ఇప్పటికే అధికారులు సమగ్రసర్వేను పూర్తి చేసిన విషయం తెలిసిందే.

దీనికి తోడు మరోసారి భూ సమగ్ర సర్వేకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూములు, పట్టా భూములన్నింటినీ సర్వే చేసి ఆన్ లైన్ లో నమోదు చేయనున్నారు. దీని ద్వారా సేద్యం చేసే భూములకే ఈ నిధులు కేటాయించనున్నారు. ఈ సర్వే విషయంలో కూడా రైతు సమితుల సహకారం తీసుకోనున్నారు. ఇకపోతే పెట్టుబడి సాయాన్ని వ్యవసాయానికి యోగ్యం కాని భూములు, వ్యవసాయేతర భూములకు వర్తించదని స్పష్టం చేశారు. తొలివిడతలో వివాదంలో ఉన్న భూములను పరిగణలోకి తీసుకోకూడదని నిర్ణయించారు.

వ్యవసాయ, ఉద్యానవన రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుల మందు కొనుగోలు, సేద్యంలో ఇతర పెట్టుడుల కోసం ఈ సాయాన్ని అందజేయనున్న విషయం తెలిసిందే. ఇవన్నీ పథకాలు అమలవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయడం ప్రాధాన్యతను సంతరించుకొంది. ఈ సమితులకే కీలక బాధ్యతలు అప్పగించి పథకాల అమలు తీరును పర్యవేక్షించేలా చేయనున్నారు.

సమన్వయ సమితుల పదవులను సెప్టెంబర్ 9వ తేదీ వరకు నామినేటెడ్ చేయనుండటంతో గ్రామీణ ప్రాంతాల్లో సందడి నెలకొంది. అయితే గ్రామీణ, మండల, జిల్లా స్థాయిల్లో అర్హులైన రైతులకు చోటుకల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే రాజకీయ జోక్యం మితిమీరే అవకాశాలు

రాజకీయ జోక్యం మితిమీరేనా..?

స్పష్టంగా ఉన్నాయి. ప్రధానంగా అధికార పార్టీ జోక్యం పెరిగే అవకాశాలు ఉన్నాయి. అధికారులకు బాధ్యతలు ఉన్నా ఇందులో రాజకీయ పలుకుబడి ఆధారంగా పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయి. అప్పుడే గ్రామాల్లో రైతు సమన్వయ సమితుల విషయంలో రాజకీయ జోక్యం ఉన్నట్లు తెలుస్తోంది. రైతుల సంఖ్య విషయానికి వస్తే నల్లగొండ జిల్లాలో 2లక్షల 62వేల 437 మంది రైతులు, సూర్యాపేట జిల్లాలో 1 లక్ష 20 వేల 504 మంది రైతులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2 లక్షల 2 వేల మంది రైతులు ఉన్నారు. రాజకీయ జోక్యం తగ్గితే ప్రభుత్వం ఆశించిన విధంగా రైతు సమన్వయ సమితుల ద్వారా లక్ష్యం నెరవేరే అవకాశాలు ఉన్నాయి. ఒకవేళ రాజకీయ నాయకులు పదవులు పంచుకున్నట్లయితే సమితులు ప్రాధాన్యత కోల్పోయే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వంతో పాటు జిల్లా అధికారులు సమన్వయ సమితులను బలోపేతం చేసేందుకు మార్గదర్శకాలను విడుదల చేయాల్సిన అవసరం ఉంది.



ఆస్పత్రిలో తిరగని ఫ్యాన్లు



పెచ్చులూడుతున్న పైకప్పు

ఫ్యాన్ తెచ్చుకోవాల్సిందే....



చాపలే బెడ్లు..







పగిలిన కిటికీలు





క్లిక్ క్లిక్



● ఆస్పత్రికి సమస్యల సుస్తీ

కేంద్రప్రభుత్వాస్పత్రిలో రోగులు సమస్యలతో కుస్తీ పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ వైద్యం అందిస్తామని పేర్కొంటున్న ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతోంది. ఆస్పత్రుల్లోనే పురుడు పోసుకొని మాతాశిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వం కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీంతో దవాఖానాలకు గర్భిణుల నమోదు పెరిగింది. కాని కాన్పుకు వచ్చిన తర్వాత సౌకర్యాల లేమితో అగచాట్లు పడాల్సి వస్తుంది. పారిశుధ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. తిరగని ఫ్యాన్లు, బెడ్ల కొరత వేధిస్తోంది. నల్లగొండ ప్రభుత్వ కేంద్రాస్పత్రిలో రోగులు వేచి వుండే గది వద్ద కరెంటు స్తంభాన్ని, సపోర్టుగా ఉండే తీగను కూడా మధ్యలో ఉంచి రేకుల షెడ్డు వేశారు. దీంతో రోగి సహాయకులకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆవేదనలో ఉన్నారు. ఒకవేళ విద్యుదాఘాతం జరిగితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.





రోగి సహాయకులు ఉండే ప్రదేశంలో ఉన్న విద్యుత్ స్తంభం దానికి వేలాడుతున్న విద్యుత్ వైర్లు

ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్


విద్యార్థిని తల్లితో మాట్లాడుతున్న చైల్డ్ హెల్ప్‌లైన్ సభ్యులు

హాలియా: విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో మండలంలోని హాలియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తిని సీసీఏ రూల్ 1, 1991 ప్రకారం సస్పెండ్ చేసినట్లు మండల విద్యాధికారి తరి రాము తెలిపారు. బుధవారం హాలియా జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దీనిపై త్వరలో విచారణ కమిటీ ఏర్పాటు చేసి విద్యార్థినుల వాంగ్మూలాలను సేకరించనున్నట్లు తెలిపారు. పాఠశాలను సజావుగా నడిపించేందుకు సీనియర్ ఉపాధ్యాయుడిని ఎఫ్‌ఏసీ చార్జ్ అప్పగిస్తామన్నారు. హాలియా పాఠశాలకు జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ సభ్యులు చిట్టి, రేవతిలు బుధవారం విచ్చేసి విద్యార్థినులు. వారి తల్లుల వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. దీనిని జిల్లా అధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్నా 1098కు ఫోన్ చేస్తే వెంటనే స్పందిస్తామన్నారు. ప్రధానోపాధ్యాయుడిని శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్‌నాయక్ సర్దార్ నాయక్, ముదికొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

యువకుడి ఆత్మహత్య

గుర్రంపోడు: నరాల బలహీనతతో గుర్రంపోడుకు చెందిన సురుపాటి గోపాల్ (23) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గోపాల్‌కు పెళ్లి సంబంధాలు చూస్తుండగా ఈ నెల 29న ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. అతడిని కుటుంబసభ్యులు వెతుకుతుండగా బుధవారం ఏఎమ్మార్పీ కెనాల్ వద్ద చెట్టుకు ఉరేసుకుని శవమై కనిపించాడు. మృతుడి తండ్రి సోమయ్య ఫిర్యాదు మేరకు గుర్రంపోడు ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డొంక కదులుతోంది..!

- డిండి భూ దందాపై కలెక్టర్ ఉప్పల్ ఆరా
- నివేదిక ఇవ్వాలని ఆ మూడు శాఖలకు ఆదేశం
- అవసరమైతే అక్రమ రిజిస్ట్రేషన్ల రద్దుకు అవకాశం
- రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇచ్చేందుకు సిద్ధం
- దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల దందా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

డిండిలోని నీటి పారుదల శాఖకు చెందిన వందలాది ఎకరాలు అన్యాక్రాంతం కావడంపై అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. 'ఆంధ్రజ్యోతి' మినీలో 28న భూమ్ మంతర్, 29న నకిలీ డాక్యుమెంట్లు దొంగ రిజిస్ట్రేషన్ల పేరిట వరుస కథనాలు వెలువడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ స్పందించారు. ఆ వెను వెంటనే రెవెన్యూతోపాటు ఐబీ, రిజిస్ట్రేషన్ శాఖలకు ఆదేశాలు జారీ చేయడమే గాకుండా తక్షణమే నివేదికివ్వాలంటూ సూచించారు. దీంతో సంబంధిత శాఖల అధికారులంతా నివేదిక ఇవ్వడానికి సిద్ధమయ్యారు. ఈ నివేదిక అక్రమ అధికారులు గుండెల్లో గుబులురేపుతోంది.

గతంలో పనిచేసిన వారేనా?

అయితే దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు మాత్రం గతంలో ఉన్న వారిదే తప్పని తమ హయాంలో ఏమీ జరగలేదని చెబుతున్నట్లు సమాచారం. అయితే రిజిస్ట్రేషన్ల విషయంలో గతంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లతోపాటు ప్రస్తుతం ఏమైనా జరిగాయా? అనే కోణంలో కూడా లోతుగా విచారణ చేయాల్సి ఉంది. డిండిలో ఐబీ భూములను ప్లాంట్లుగా చేసి ఇతర వ్యవసాయ భూముల నెంబర్లను వాడుకుంటూ రిజిస్టేరషన్లు చేసిన విషయం తెలిసిందే. ప్రధానంగా 199, 212 సర్వే నెంబర్ల భూములను ఆధారంగా ప్రభుత్వ భూమిని దొడ్డిదారిన రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ పూర్తయిన వెంటనే అక్రమాలు తేలితే సంబంధిత అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేసే అవకాశామున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదిలా ఉండగా దేవరకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల దందా సాగుతున్నట్లు తెలిసింది. దీనిని అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది.

కోట్లకు పగడలెత్తిన వ్యక్తి..

ఓ ప్రైవేటు వ్యక్తి రిజిస్ట్రేషన్ కార్యాలయంపై ఆధారపడి కోట్లకు పడగలెత్తినట్లు దే వరకొండ పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. చాలా సంవత్సరాల నుం చి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ ఉద్యోగులు అతడు చెప్పినట్లు వినడంతో పాటు అక్రమ రిజిస్ట్రేషన్లకు సహకరిస్తున్నట్లు సమాచారం. గతంలో ప్రభుత్వ భూములతోపాటు వక్ఫ్‌బోర్డు, పోరంబోకు భూములు కూడా ఆ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు అయినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. డిండిలో భూదందాకు కూడా స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బం ది సహకరించినట్లు చర్చ సాగుతోంది. మూడు శాఖల అధికారులు నివేదికిచ్చిన వెంటనే ఆ సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నతాధికారులు చేరవేయనున్నట్లు వినికిడి. దీంతో ఈ వ్యవహారం ఓ కొలిక్కి వచ్చే అవకాం ఉంది.

కలెక్టర్ సీరియస్..

. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడమే గాకుండా అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగితే చూ స్తూ ఊరుకునేది లేదని సీఎం కేసీఆర్ పలుమార్లు స్పష్టం చేస్తూ వస్తున్న వి షయం తెలిసిందే. హైదరాబాద్‌లోని మియాపూర్ భూ కుంభకోణం తర్వాత ప్ర భుత్వం అప్రమత్తమయ్యింది. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై కొద్ది రోజుల పాటు ఏసీబీ అధికారులు నిఘా పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం డిండిలోని భూ దందాపై కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ సీరియస్‌గా ఉండటమే గాకుండా నివేదిక కోరడంతో తీగ లాగితే డొంక కదిలందన్న చందంగా అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చే అవకాశాలున్నాయి. ఈ అక్రమాల్లో రెవెన్యూ, ఐ బీ, రిజిస్ట్రేషన్ శాఖలోని కొందరు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు ఇప్పటికే ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే.

జీవనపోరాటంలో ఓడిన కానిస్టేబుల్

- రైలు కిందపడి శ్రీనివాసచారి ఆత్మహత్య
- వాటర్‌ట్యాంక్ తండా వద్ద ఘటన
- వ్యక్తిగత సమస్యలే కారణమంటూ సూసైడ్‌నోట్
- దిగ్భ్రాంతి చెందిన పోలీసులు



మిర్యాలగూడ అర్బన్: సమాజంలో శాంతిభద్రతలను పర్యవేక్షించే కానిస్టేబుల్ జీవన పోరాటంలో ఓడిపోయాడు. ఆర్థిక సమస్యలు.. అనారోగ్యం అతడిని వెంటాడాయి. తనువు చాలించుకోవాలని ఈనెల 12న సూసైడ్ నోట్ రాసి జేబులో పెట్టుకున్నాడు. 17 రోజులు ఎంతో మదనపడి బలవన్మరణం పొందాడు.

దామరచర్లకు చెందిన తంగెళ్లపల్లి శ్రీనివాసచారి(49) మిర్యాలగూడ పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. రెండునెలల క్రితమే తిప్పర్తి పోలీస్‌స్టేషన్ నుంచి మిర్యాలగూడకు బదిలీపై వచ్చాడు. మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఆయన మిర్యాలగూడ మండలం వాటర్‌ట్యాంక్ తండా వద్ద రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైలు పట్టాల పక్కన పడివున్న మృతదేహాన్ని తండావాసులు బుధవారం గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. మృతుడి జేబులో ఉన్న ఐడీకార్డు ఆధారంగా పోలీసులు అతడిని కానిస్టేబుల్ శ్రీనివాసచారిగా గుర్తించి ఉన్నతాధికారులకు, కుటుంబసభ్యులకు తెలియజేశారు. నల్లగొండ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవపంచనామా నిర్వహించి అనంతరం మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు. భార్య రాధిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు రైల్వే ఎస్ఐ అచ్యుతం కేసు దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనివాసచారికి కుమార్తె భార్గవి, కుమారుడు ప్రణీత్‌కుమార్‌లున్నారు. శ్రీనివాసచారి ఆత్మహత్యతో బాధిత కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. పిల్లలు రోదించిన తీరు పలువురిని కంటతడిపెట్టించింది.


పట్టాల వెంట శ్రీనివాసాచారి మృతదేహం, సూసైడ్ నోట్ ఇన్‌సైట్లో ఫైల్ ఫోటో

శ్రీనివాసచారి మృతదేహానికి డీఎస్పీ రాంగోపాల్‌రావుతోపాటు సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్ల నివాళులర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. విధి నిర్వాహణలో శ్రీనివాసాచారి నిబద్ధతతో, నిజాయితీగా పనిచేసేవాడని అధికారులు తెలిపారు. అతడి మృతికి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

ఎవరూ బాధ్యులు కాదని సూసైడ్ నోట్..

"రాధిక (భార్య).. భార్గవి, ప్రణీత్‌కుమార్ (పిల్లలు) మిమ్ములను సంతోషపెట్టలేకపోయినందుకు మన్నించ గలరు.. మిమ్మల్ని బాధపెట్టినందుకు క్షమించ గలరు..నాయొక్క చావుకు మీరు కారకులు కారు.. నా యొక్క మెమోరీ లెస్.. ఆరోగ్యం బాగోలేక ఆత్మహత్య చేసుకుంటున్నాను" అంటూ శ్రీనివాసచారి రాసుకున్న సూసైడ్‌నోట్ సంఘటన స్థలం వద్ద లభించింది.

వరకట్న వేధింపులకు మహిళ బలి


మృతి చెందిన రూప, చిన్న కుమార్తెను ఓదారుస్తున్న ఎస్ఐ

తిప్పర్తి: వరకట్న వేధింపులు మహిళలను బలి తీసుకున్నాయి. ఆమెను ఆత్మహత్యకు పురిగొల్పాయి. మండలంలోని జంగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మైనం చినమల్లయ్యకు ఐదుగురు కుమార్తెలు. మూడో కుమార్తె రూప (30)ను ఐదేళ్ల క్రితం కేతేపల్లి మండలం కొర్లపహాడ్ గ్రామానికి చెందిన బొల్లంపల్లి శ్రీకాంత్‌కు ఇచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు (మూడేళ్ల సింధూర, 14 నెలల చందన) ఉన్నారు. గత ఏడాది మల్లయ్య తన నాలుగో కుమార్తెకు అర ఎకరం కట్నంగా ఇచ్చి వివాహం చేశారు. అప్పటి నుంచి శ్రీకాంత్ తనకు కూడా అర ఎకరం ఇవ్వాలని మామపై ఒత్తిడి తెస్తూ భార్య రూపను వేధించటం ప్రారంభించాడు. 10 రోజుల క్రితం ఇదే విషయంలో కొర్లపహాడ్‌లో గొడవ పెట్టుకోవడంతో ఆమె పుట్టినిల్లు జంగారెడ్డిగూడానికి వచ్చింది. రెండు రోజుల క్రితం శ్రీకాంత్ మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో జంగారెడ్డిగూడానికి వచ్చి రూపను తీవ్రంగా దూషించాడు. కుమార్తె సింధూరను తనతో కొర్లపహాడ్‌కు తీసుకెళ్ళాడు. దాంతో తీ వ్ర మనోవేదనకు గురైన రూప బుధవారం తెల్లవారుజామున ఎవరూ లేకుండా ఉన్న పక్కింట్లోకి వెళ్ళి ఉరేసుకుంది. ఆమె కోసం తండ్రి వెదికి చివరికి పక్కింట్లో చూడగా ఆమె మృతదేహం కన్పించింది. తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు ఆమె భర్త బొల్లంపల్లి శ్రీకాంత్, అత్తామామలు బొల్లంపల్లి చంద్రయ్య, సలోనిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు. నడక నేర్వని, సరిగా మాటలు కూడా రాని మృతురాలి చిన్న కుమార్తె చందనను చూ సి కుటుంబసభ్యులు, బంధువులు, అధికారులు కన్నీటి పర్యంతమయ్యారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు

మునుగోడు రూరల్ : మండలంలోని పలివెల గ్రామంలో గణేష్ ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద గ్రామస్థులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పనస మురళీ గౌడ్, పాలకూరి సైదులు గౌడ్, కొండూరి చంద్రశేఖర్, శివ శంకర్ పాల్గొన్నారు.

రైతులను అభివృద్ధి చేయాలన్నదే...

- రైతు సమన్వయ కమిటీల ముఖ్య ఉద్దేశ్యం
- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు: రైతులను అభివృద్ధి చేయాలన్నదే రైతు సమన్వయ కమిటీల ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రలోని భరత్‌చంద్ర గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు రైతు పక్షపాతిగా ప్రకటించుకున్నాయని, కాని ఏనాడు రైతుల అభివృద్ధికి ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. రైతు బిడ్డ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చాక రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని, కావున దేశవ్యాప్తంగా ఉత్తమ పరిపాలన అందిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందిందని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైతుకు ఖర్చుల నిమిత్తం ఏడాదికి ఎకరాకు రూ. 8 వేల ఇవ్వడమంటే సాధారణమైన విషయం కాదన్నారు. దీంతో పాటు విత్తనాలను, ఎరువులను సకాలంలో పంపిణీ చేస్తు రైతుకు అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. రైతు సమన్వయ కమిటీలను గ్రామాల వారిగా ఏర్పాటు చేస్తారని, ప్రతి గ్రామంలో 15 మంది సభ్యులుంటారని, అందులో ఒకరిని కన్వీనర్‌గా ఎన్నుకుంటారని ఆయన తెలిపారు. గ్రామానికి చెందిన ప్రతి రైతు ఇందులో సభ్యుడే నన్నారు.

అదే విదంగా 15 మంది సభ్యులతో మండల కమిటీని, 42 మంది సభ్యులతోను జిల్లా కమిటీని, 51 మందితో రాష్ట్ర కమిటీని ఎంపిక చేస్తారని ఆయన తెలిపారు. ఈ కమిటీలన్ని సెప్టెంబర్ 9 లోపు పూర్తి చేసుకొని 10 నుంచి 15వ తేదీ వరకు వారికి అవగాహన కార్యక్రమాలను చేపడతారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెదగోని వెంకన్న అధ్యక్షత వహించగా సమావేశంలో ఎంపీపీ తోకలి వెంకన్న, టీఆర్‌ఎస్ కార్మిక విబాగం జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి, చేనేత సహకార సంఘం చైర్మెన్ జూలూరి శ్రీనివాసులు, దేవాలయ కమిటీ చైర్మెన్‌లు బోయపల్లి సురేందర్, పున్న భిక్షమయ్య, సర్పంచ్‌లు నల్లగంటి మల్లేశం, బొమ్మరబోయిన లచ్చయ్య, దామెర యాదయ్య, నారపాక లింగమ్మ, శంకరయ్య, పందుల భిక్షం, కళ్ళెం సురేందర్‌రెడ్డి, కోడి వెంకన్న, వరికుప్పల సురేష్, ఎంపీటీసీలు గుండమళ్ళ వెంక టేశం, తిరందాసు ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సామూహిక సెలవు



సెలవుపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

నాంపల్లి: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవుకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఉపాధ్యాయులు ఎంఈవో గురువారావుకు సెలవు పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పల్లేటి వెంకటయ్య, ఎస్.నారాయణ, సీహెచ్.లలిత్‌మోహన్, మణెమ్మ పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుడినికి ప్రత్యేక పూజలు



భవానీశంకర ఆలయంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

చండూరు: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం 6వ రోజున మండల కేంద్రలోని వివిధ విఘ్నేశ్వరుడి మండపాల వద్ద పత్ర్యేక పూజలు చేపట్టారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన వారిలో సర్పంచ్ కలిమికొండ పారిజాతా జనార్దన్, కల్లెట్ల శ్రీను దంపతులు, దాచెపల్లి సంపత్ దంపతులు, చనగాని కిరణ్, ఏలె సుధాకర్ వార్డు సభ్యులు పున్న ధర్మేందర్, మొగుదాల దశరథ, భూతరాజు దశరథ, భీమనపల్లి, శేఖర్ తదితరులు ఉన్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి కలిసి కృషి చేద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకన్న

చండూరు: ఆసుపత్రి అభిఇవృద్ధికి ప్రతి ఒక్కరం కలిసికట్టుగా కృషిచేద్దామని ఎంపీపీ తోకలి వెంకన్న అన్నారు. బుధవారం చండూరు పీహెచ్‌సీలో జరిగిన అబివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసుపత్రి నిధులతో పలు అబివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని తీర్మాణించారు. సమావేశంలో జడ్పీటీసీ అన్నెపర్తి సంతోషశేఖర్, పీహెచ్‌సీ డాక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, డాక్టర్ నవనీత, సర్పంచ్‌లు నల్లగంటి మల్లేష్, గాదె పుష్పమ్మ, దామెర యాదయ్య, బొమ్మరబోయిన ప్రేమలత సైదులు, నారపాక లింగమ్మ, ఎంపీటీసీ తిరందాసు అనితా ఆంజనేయులు పాల్గొన్నారు.

దాటవేసే ధోరణిని
అవలంభించడం సరికాదు

చండూరు: గట్టుప్పల మండల విషయంలో ప్రజాప్రతినిధులు దాట వేసే ధోరణిని అవలంభించడం సరికాదని మండల సాధన కమిటీ సభ్యుడు బాణావత్ పర్వానాయక్ అన్నారు. బుధవారం చేపట్టిన 324వ రోజు దీక్షా శిబిరంలో పాల్గొని ఆయన మాట్లాడారు. 324 రోజులుగా గట్టుప్పలను మండలంగా చూడాలన్న ఉద్దేశంతో ఉద్యమాలు చేస్తున్నారని తెలిపారు. ఇకనైనా ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి గట్టుప్పలను మండలంగా ప్రకటింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇడెం కైలాసం, మోదుగు బాల్‌రెడ్డి, భీమగాని మల్లేశం, బీపీఎల్ గౌడ్, కిషన్‌నాయక్, యాదయ్య, పులిపాటి రాములు, పెదగోని రాములు, సుధాకర్, వెల్మకన్నె వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యను వ్యాపారం చేస్తున్న ప్రభుత్వాలు: ఏఐఎస్‌ఎఫ్



జెండా ఆవిష్కరిస్తున్న మురళీకృష్ణ

నాంపల్లి: నిరుపేద విద్యార్థులకు అందాల్సిన విద్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారంగా మారుస్తున్నాయని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు. ఏఐఎస్‌ఎఫ్ 82వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని బుధవారం మండలకేంద్రలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించుకోవడంకోసం విద్యార్థులు ఉద్యమాలు చేయాలన్నారు. ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గురుకులాలలో కేవలం రెండు లక్షల మంది విద్యార్థులకే అవకాశం ఉందని, మిగిలిన ముప్పై లక్షల విద్యార్థుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. పాఠశాలల్లో వసతులు కల్పించకుండా విద్యార్థులు లేరనే సాకుతో మారుమూల గ్రామాల్లో పాఠశాలలను మూసివేయడం సమంజసం కాదన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేసి, ప్రతి మండలకేంద్రంలో డిగ్రీ, ఐటీఐ కళాశాలలను ఏర్పాటు చేయాల ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి పంబాల శంకర్, రాంబాబు, నరేష్, శ్రీశైలం, నరేంధర్, అనూష, రాధ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

సాక్షర భారతి కోఆర్డినేటర్
సమస్యలు పరిష్కరించాలి వినతి

మర్రిగూడ: మండలంలో సాక్షర భారత్ కోఆర్డినేటర్ల సమస్యలు పరిష్కరించాలంటూ బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనంతరాజుగౌడ్‌కు, జడ్పీటీసీ మేతరియాదయ్యకు, ఇంచార్జీ ఎంపీడీవో రామకృష్ణశర్మకు మండల కోఆర్డీనేటర్ల అధ్యక్షుడు లఫంగి సురేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. గ్రామాల్లో నిరాక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తిర్చిదిద్దుతున్నప్పటికి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలేదని, వేతనాలు సక్రమంగా అందడంలేదని, సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో చాపల రవి, లఫంగి విష్ణు, మామిడి లింగయ్య, శ్రీలత, అక్షరబేగం, సునీత, తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

చెక్కుల అందజేత

కట్టంగూరు: మండలంలోని పిట్టంపల్లికి చెందిన మహేష్‌కు మంజూరైన రూ.17 వేలు, గండమళ్ళ వనజకు మంజూరైన రూ.12 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బుధవారం ఎమ్మెల్యే వీరేశం అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

గణనాథా.. కాపాడుమా..

నార్కట్‌పల్లిలో శోభాయాత్ర



కట్టంగూరులో..



నకిరేకల్‌లో చిరుమర్తి అన్నదానం

నకిరేకల్: వినాయకచవితి నవరాత్రుల్లో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన గణనాథుల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు, అన్నదానాలు చేశారు. చీమలగడ్డలో నెలకొల్పిన గణనాథుడి వద్ద ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు చేసి అన్నదానం ప్రారంబించారు. మూసీరోడ్డు అభ్యుదయ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సర్పంచ్ పన్నాల రంగమ్మ రాఘవరెడ్డి, అయోధ్యనగర్‌లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్నరాజ్, నూక కిరణ్ యాదవ్, రఘురామా థియేటర్ వెనుక ప్రాంతంలో తెలంగాణ ఉద్యమ వేదిక వ్యవస్థాపక కన్వీనర్ యానాల లింగారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా పలు ప్రాంతాల్లో అన్నదానం చేశారు. కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ మంగినపల్లి రాజు, సామ శ్రీనివాస్‌రెడ్డి, కొండ వెంకన్న, వీరవెల్లి సీతారాములు, చిట్యాల నిర్మల, పిల్లి రామకృష్ణ, నాగరాజు, పొడుగు లక్ష్మయ్య, పాల్గొన్నారు.

కట్టంగూరు: ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూరులోని అంబేద్కర్‌నగర్, పద్మశాలినగర్ కాలనీల్లో నెలకొల్పిన వినాయకుల వద్ద బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండా లింగస్వామి, జడ్పీటీసీ మాద యాదగిరి, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, నాయకులు ఏడుకొండలు, శంభయ్య, నర్సింగ్ శ్రీను, అయితగోని నరసింహ, అంజన్‌కుమార్, నల్లా పాండరి,పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్, 12వ వార్డులో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద బుధవారం పలువురు నాయకులు పూజలు చేశారు. 12వ వార్డులో యువ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద జడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య యాదవ్, వార్డు సభ్యుడు కన్నెబోయిన సైదులు యాదవ్‌లు పూజలు చేశారు. అదేవిధంగా తిరుమల కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎంఏ ముజఫర్ పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బైరోజు వెంకటాచారి, బోయపల్లి శ్రవణ్‌కుమార్, పురం సంతోశ్ కుమార్, మీలా సోమయ్య, రంగా శేఖర్, పాల్గొన్నారు. ఎల్లారెడ్డిగూడెంలో వినాయకుని వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండూరు శంకరయ్య, వడ్డే భూపాల్‌రెడ్డి, మేడి శంకర్, సురేందర్, తదితరులు ఉన్నారు.



నకిరేకల్‌లో ఎమ్మెల్యే వీరేశం అన్నదానం

నార్కట్‌పల్లిలో బుధవారం గణనాథుల శోభాయాత్ర శోభాయమానంగా జరిగింది. ఐదు రోజుల పాటు భక్తుల పూజలందుకున్న బొజ్జ గణపయ్య విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పలు ప్రాంతాలకు తీసుకెళారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో శోభాయాత్రను ఆనందోత్సహాల మధ్య నృత్యాలు చేసుకుంటూ పరస్పరం రంగులు చల్లుకుంటూ ప్రసాద వితరణతో ముందుకు సాగారు.

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రోత్సవ మండపాల్లో పూజలు కొనసాగుతున్నాయి. గ్రామాల్లో యువకులు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న నవరాత్రోత్సవాల్లో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పూజలు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని ఉప్పలపహాడ్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య స్థానిక నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎస్.వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని 24 గంటల ఆసుపత్రిగా మార్చాలి



అక్కెనపల్లి పీహెచ్‌సీ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

అక్కెనపల్లి (నార్కట్‌పల్లి): గ్రామీణ ప్రాంతంలో ఉన్న మండలంలోని అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 24 గంటల ఆసుపత్రిగా మార్చాలని కోరుతూ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ తీర్మానం చేసింది. ఈ మేరకు ప్రభుత్వానికి ఈ తీర్మానాన్ని పంపాలని నిర్ణయించారు. అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం ఆసుపత్రి కమిటీ పీహెచ్‌సీలో సమావేశం నిర్వహించారు. కేసీఆర్ కిట్లు ఇస్తున్నందున ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలు పెరిగేలా ఆరోగ్య కేంద్రం సిబ్బంది విస్తృతం గా కరపత్ర ప్రచారం చేయాలని, రోగులకు మెరుగైన సేవలందించాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ఎంపీపీ పుల్లెంల పద్మ, సర్పంచ్‌లు చిరబోయిన కుమారస్వామి, శనిగరపు రేణుక, గాయం శ్యాంసుందర్‌రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రవీణ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా చెరుకు జన్మదిన వేడుకలు



నకిరేకల్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

నకిరేకల్: తెలంగాణ ఇంటిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ జన్మదిన వేడుకలను బుధవారం పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరికుప్పల రాందాసు, చింతమళ్ల వెంకటేష్, దోమలపల్లి సంపత్, బయ్య కృష్ణ, జిల్ల సంపత్, చెరుకు సైదులు, కందికంటి నాగేంద్రబాబు, బండారు ఉపేందర్, బొల్లెపల్లి నాగయ్య, జిల్ల సంతోష్, బండారి లెనిన్, మహేష్, శ్రీనివాస్, శివ, గణేష్, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: తెలంగాణ ఇంటి పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్ పుట్టిన రోజు వేడుకను మండల కేంద్రం కేతేపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఇంటి పార్టీ మండల అధ్యక్షుడు దోమలపల్లి సంపత్, కార్మిక విభాగం మండల అధ్యక్షుడు చెరుకు సైదులు, నాయకులు వి.కళ్యాణి, గాదె మహేష్, బొజ్జ సందీప్, శివ, అనిత, రాంచరణ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ భూములను కాపాడతాం'



ప్లెక్సీ ఏర్పాటు చేసిన తహసీల్దార్

చిట్యాల: మండలంలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను కాపాడతామని తహసీల్దార్ విశాలాక్షి అన్నారు. బుధవారం మండలంలోని వెల్మినేడు డేరా సచ్చ సౌధా ఆశ్రమంలో గల 9.29 ఎకరాల అసైన్డ్ భూమిలో ఇది ప్రభుత్వ భూమి అని తెలుపుతూ ప్లెక్సీ పెట్టారు.. రాంకీ భూముల విచారణ వేగవంతం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పృథ్వీ, వీఆర్ఓ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టులో పిచ్చికుక్క స్వైరవిహారం

● 15 మందికి తీవ్ర గాయాలు ● కుక్కను చంపిన గ్రామ యువకులు



నల్లగొండ ఆస్పత్రిలో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి: మండలంలోని చెర్వుగట్టులో ఓ పిచ్చికుక్క స్వైర విహారం చేసి 15 మందిని తీవ్రంగా గాయపర్చింది. కొన్ని రోజుల క్రితం గ్రామంలో మూడు గేదెలను, మూడు దూడలను కరిచింది. బుధవారం తెల్లవారుజామున మరింత రెచ్చిపోయిన ఆ పిచ్చికుక్క దారిన వెళుతున్న వారితో పాటు సమీపంలోని ఇళ్లలోకి చొరబడి ఇంట్లోవారితోపాటు కొందరు బంధువులను కరిచింది. దీంతో కట్ట అంబిక, గౌరీదేవి లక్ష్మయ్య, మల్గ శంకరమ్మ, కూకుట్ల యాదయ్య, మందుల చంద్రయ్య, అంతయ్య, దేవర అండాలు, కుక్కల నర్సింహ్మ, బాలెం సైదులు, అండాలు, కట్ట శ్రీజలతో పాటు మరికొంత మంది గాయపడ్డారు. వీరందరినీ చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గ్రామానికి చెందిన యువకులు ఆ పిచ్చికుక్కను వెంటాడి చంపేశారు. నల్లగొండ ఆస్పత్రిలో బాధితులను ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎంపీపీ రేగెట్ట మల్లికార్జున్‌రెడ్డిలు పరామర్శించారు. నార్కట్‌పల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి హర్షం ఆధ్వర్యంలో చెర్వుగట్టుకు వచ్చి కుక్క కరిచిన బాధితుల వివరాలు సేకరించారు

వైద్య సిబ్బంది మెరుగైన సేవలు అందించాలి



పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

కేతేపల్లి: వైద్య, ఆరోగ్య సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కేతేపల్లి ఎంపీపీ గుత్తా మంజుల సూచించారు. కేతేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంతో పాటు గ్రామాల్లోనూ వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నిధులు ప్రజలకు ఉపయోగపడేలా ఖర్చు చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో బి.కరుణ, డీటీ బి.కవిత, మండల వైద్యాధికారులు లక్ష్మీకాంత్, విజయకుమార్, కేతేపల్లి2 ఎంపీటీసీ మట్టి సునీత, వైద్య సిబ్బంది సుందర్‌నాయక్, జగదీష్‌రెడ్డిలుపాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి * నాగార్జునసాగర్
jyothimiryalguda
@gmail.com
4
నల్లగొండ ● గురువారం 31 ఆగస్టు 2017
తిరుమలగిరి | హాలియా | నిడమనూరు | త్రిపురారం | పెద్దవూర | గుర్రంపోడు | నాగార్జునసాగర్

ఎస్టీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

నిడమనూరు: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వార్షిక ప్రణాళిక కింద మండలంలో నిరు పేదలైన ఎస్టీలు సబ్సిడీ రుణాలు కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని ఇన్‌చార్జి ఎంపీడీవో తుంగతుర్తి వెంకటాచారి బుధవారం ఓ ప్రకటనలో తెలి పారు. 21 నుంచి 50 ఏళ్ల వయసు కలిగి ఉండి, గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు కలిగి ఉన్న వారు, మీసేవా కేంద్రాల ద్వారా జారీ చేసిన కుల ధ్రువీకరణ పత్రాలు ఉన్న వారు రుణాలు పొందేందుకు అర్హులన్నారు. వచ్చే నెల 15 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

నిధులు మురికి నీళ్ల పాలు


మ్యాన్‌హోల్‌నుంచి వచ్చిన నీటితో బురద మయంగా మారిన దారి

● ఆరు నెలలకే అధ్వానంగా డ్రైనేజీలు
● వీధుల్లో పారుతున్న మురుగునీరు

నాగార్జునసాగర్: పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న నాగార్జునసాగ ర్‌లో సమస్యలు తిష్టవేసుకున్నాయి. ఓ వైపు ఆరు నెలల క్రితం రూ.5కోట్లతో వేసిన సీసీ రోడ్లు కంకర తేలి జోంకలను తలపి స్తుంటే.. మరో వైపు రూ. 10కోట్లతో పది నెలల క్రితం నిర్మించిన డ్రైనేజీలు పొంగి మురుగునీరు వీధుల్లో పారుతూ దుర్గంధాన్ని వెదజల్లుతు న్నాయి. కాలనీల్లో ఏ వీధిలో చూసిన ఇదే పరిస్థితి. అధ్వానంగా మారిన డ్రైజీలను చూసి కూడా సంబం ధిత అధికారులు సమస్యను పరిష్కరించటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హిల్‌కాలనీ బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి వెంట రంగనాథ ఆడిటోరియం ఎదుట మ్యాన్ హోల్ గత వారం రోజులుగా పొంగిపొర్లుతూ దిగువన లోతట్టులో ఉన్న ఇళ్లలోకి మురుగు నీరు వస్తోందని, దీంతో ఇళ్లల్లో దోమలు బెడద అధిక మైందని మహిళలు వాపోతున్నారు. దీంతో పిల్లలకు విషజ్వ రాలు వస్తున్నాయని, ఈ విషయంపై అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోవడం లేదని ఆరో పిస్తున్నారు. రెండు రోజుల్లో డ్రైనేజీల మ్యాన్ హోల్స్‌కు మరమ్మ తులు నిర్వహించకపోతే ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నారు.


మ్యాన్‌హోల్ నుంచి బయటకు పారుతున్న మురుగునీరు

దుర్గంధాన్ని భరించలేక పోతున్నాం



గత వారం రోజులుగా మ్యాన్ హోల్స్ నుంచి మురుగు నీరు మా ఇళ్లల్లోకి వస్తోంది. ఇంటి నిండా దుర్గంధంతో ము క్కులు మూసుకోవల్సి వస్తుంది. మురుగు నీటితో దోమలు ప్రబలి ఇంట్లో పిల్లలకు విషజ్వరాలు వస్తున్నాయి.

-ఫీరమ్మ, స్థానికురాలు

ఇంటర్వ్యూ



ఎంఆర్ టీకాల పంపిణీ 90శాతం పూర్తి

హరికృష్ణ, ఆరోగ్యశాఖ అధికారి

ఆంధ్రజ్యోతి: సాగర్‌లో ఎంఆర్ టీకాల పంపిణీ ఎంత మేరకు పూర్తయింది?

ఆరోగ్యశాఖ అధికారి: ఇప్పటి వరకు 90శాతం టీకాల పంపిణీ పూర్తయింది.

ఆంధ్రజ్యోతి: సాగర్‌లో మొత్తం ఎంత మంది విద్యార్థులు ఉన్నారు?

ఆరోగ్యశాఖ అధికారి: ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేం ద్రాల్లో 5 వేల మంది విద్యార్థులున్నారు.

ఆంధ్రజ్యోతి: ఇప్పటి వరకు ఎంత మంది విద్యార్థులకు టీకాలు వేశారు?

ఆరోగ్యశాఖ అధికారి: ఇప్పటి వరకు 4500మంది విద్యార్థులకు టీకాలు వేశాం.

ఆంధ్రజ్యోతి: టీకాలు వేయించుకోని వారి కోరకు ఎప్పటిలోగా మాపఅప్ డే నిర్వహిస్తారు?

ఆరోగ్యశాఖ అధికారి: టీకాలు వేయిం చుకొని వారికోరకు సెప్టెంబర్ 25 లోగా మాపఅప్ డే నిర్వహించి టీకాలు వేస్తాం.

● నాగార్జునసాగర్

నీటిసంపులో పడి బాలుడి మృతి

మాడ్గులపల్లి : నీటి సంపులో పడి నా లుగేళ్ల బాలుడు మృతి చెందాడు. ఈ సంఘ టన బుధవారం హైదరాబాద్‌లోని మియా పూర్‌లో జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపి న వివరాల ప్రకారం.. మాడ్గులపల్లి మండల పరిధిలోని కల్వలపాలెం గ్రామానికి చెందిన చిట్యాల మధు-రూపలు కూలీ పనుల నిమి త్తం మియాపూర్ సమీపంలో మేస్త్రీ పని చే స్తూ జీవనం సాగిస్తున్నారు. తల్లిదండ్రులు పనిలో నిమగ్నమై ఉండగా వారి పెద్ద కు మారుడు ప్రమాదవశాత్తు దీపక్(4) నీటి సంప్‌లో పడి మృతి చెందాడు.

గ్యాస్ సమాచారం

టమాట: 40, వంకాయ: 30, పచ్చి మిర్చి 60, బెండకాయ 25, దొండకాయ, 30, దోసకాయ 15, గోకర 35 ఆలుగడ్డ 25, చామగడ్డ 30 ఉల్లిగడ్డ 25, కీరా 40, క్యారెట్ 60, బీట్‌రూట్ 50.

-హాలియా

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999

ఆగస్టు 17 వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: లై

సాగర్‌లో నిలిచిన నెట్ బీఎస్ఎన్ఎల్ సేవలు

పనిచేయని బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు

నాగార్జునసాగర్: సాగర్‌లో బుధవారం బీఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్ సేవలు ఉదయం నుంచి పూర్తిగా నిలిచి పోయాయి. నెట్ లేకపోవ డంతో బ్యాంకుల్లో లావాదేవీలు నిలిచాయి. రుణాల కోరకు వచ్చిన రైతులు, ఇతర లావాదేవీలకు కోసం వచ్చిన వ్యాపారులు. సామాన్యులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఇదే పరిస్థితి ఉండటంతో రోజువారీ కార్యక్రమాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పర్యాటక కేంద్రం అయిన సాగర్‌కు వివిధ దేశాల నుంచి వచ్చిన పర్యా టకులు ఏటీఎంలల్లో డబ్బులు డ్రా కాకపోవటంతో ఇబ్బందులు పడ్డారు. ఈ విషయంపై బీఎస్ఎన్ఎల్ అధికారులను వివరణ కోరగా మా చేతులో ఏమి లేదు బెంగుళూరులోనే లైన్‌లు చెడిపోయాయి, జిల్లాలోనే కాదు రాష్ట్ర రాజధానిలో కూడా బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచాయని సమాధానం ఇచ్చారు.

త్రిపురారం తహసీల్దార్‌గా గణేష్ బాధ్యతల స్వీకరణ



త్రిపురారం: మండల తహసీల్దార్‌గా ధనావత్ గణేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా ఇదే మండలంలో మూడేళ్ల పాటు పని చేశారు. పదోన్నతపై చందం పేట, దేవరకొండ, కేతేపల్లి మండలాల్లో తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం కేతేపల్లి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు.

ఊటుకూరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న దృశ్యం

నిడమనూరు: మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో రూ.7.40 లక్షలతో పాఠశాలలో అదనపు తరగతి గదులు, రూ.6 లక్షల 14వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న సీసీ డ్రైనేజీ నిర్మాణం పనులకు బుధవారం ఎంపీపీ దాసరి నర్సింహ, జడ్పీటీసీ అంకతి రుక్మిణీసత్యం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమం లో ఎంఈవో లావూరి బాలునాయక్, సర్పంచ్ నర్సింగ సత్తెమ్మకృష్ణయ్య , విద్యా కమిటీ చైర్మన్ బొడ్డ కృష్ణయ్య, చినవీరయ్య, ఏఈ స్వామినా యక్, హెచ్ఎం నర్సింహ, ఉపసర్పంచ్ మర్రి బుచ్చమ్మ పాల్గొన్నారు.

బాలికలకు నాణ్యమైన భోజనం అందించాలి

కేజీబీవీ సెక్టోరియల్ అధికారి అరుణశ్రీ


భోజనం పరిశీలిస్తున్న అరుణశ్రీ

నిడమనూరు: కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో బాలిక లకు నాణ్యమైన భోజనం అందించాలని కేజీబీవీ జిల్లా సెక్టోరియల్ అధికారి అరుణశ్రీ అన్నారు. బుధవారం మం డల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలో స్టాక్ రికార్డులు, భోజనాన్ని పరిశీ లించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలల్లో కచ్చితంగా మెనూ పాటించాలన్నారు. విద్యా ర్థులకు వారంలో ఐదు రోజులు గుడ్లు అందించాలన్నారు. ఆదివారం మాంసాహారంతో భోజనం అందిస్తున్నట్లు తెలి పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో ప్రతి విష యాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని, స్టాక్ వివ రాలు కూడా ఆన్‌లైన్‌లో ఉంటుందన్నారు. జిల్లాలోని పాఠ శాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. తెలంగాణలో ఎక్కువ కేజీబీవీ పాఠశాలలు నల్ల గొండ జిల్లాలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలో 22 కేజీబీవీ పాఠశాలలు ఉండగా, కొత్తగా ఏర్పడిన కొండమల్లేపల్లి, నేరేడుగొమ్ము, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి, తిరుమలగిరి మండల కేంద్రాల్లో ఇంగ్లీష మీడియం పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొండమల్లేపల్లి మినహా మిగతా పాఠశాలల్లో 94 ఖాళీలు ఉన్నాయని, విద్యార్థులు నేరుగా పాఠశాలల్లో ప్రవేశం పొందవచ్చని సూచించారు. ఆమె వెంట ఎస్‌వో ఇందిర, సిబ్బంది ఉన్నారు.

జిల్లా స్థాయి క్రీడలకు డీఏవీ విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులతో పాఠశాల ప్రిన్సిపాల్

నాగార్జునసాగర్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వ ర్యంలో ఈ నెల 27, 28 తేదీలల్లో మిర్యాలగూడ డివిజ న్‌లో జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపికలో సాగర్ హైలాన్ కాలనీకి చెందిన డీఏవీ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.వీ. శ్రీనివాస్ బుధవారం ఓ ప్రక టనలో తెలిపారు. అండర్ -17 వాలీబాల్ విభాగంలో ఎం. జయంత్, అండర్-14 విభాగంలో ఎం.విక్రాంత్, ఖో-ఖో అండర్-17 విభాగంలో సీహెచ్. సాయివెంకటకృష్ణ గౌడ్ ద్వితీయ స్థానం సాధించినట్లు ఆయన తెలిపారు. ఎంపి కైన విద్యార్థులను జన్‌కో ఎస్ఈ రాజనర్సయ్య, ఈఈ సత్యనారాయణ, పీఈటీ సాయికృష్ణ, ఉపాధ్యాయులు అభి నందించారు.

'హెచ్‌ఎంను శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలి'

హాలియా: విద్యార్థినిలపై అసభ్యకంగా ప్రవర్తించిన హాలియా జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తిని శాశ్వతంగా విధుల నుంచి తొలగించాలని గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రమావత్ దినేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జిల్లా అధ్య క్షులు రమావత్ సర్దార్‌నాయక్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధి కార ప్రతినిధి ముదికొండ వెంకటేశ్వర్లు, సమాచార హక్కు సాధన కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రం పాపిరెడ్డి, భగవాన్‌నాయక్, నగేష్‌నాయక్, బంగారునాయక్, దత్తునా యక్, బాబురావు, శివ, బాలాజీ, దస్రు, గిరిబాబు, దేవీశ్రీ తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఎంఈవోకు సన్మానం



ఎంఈవోను సన్మానిస్తున్న ప్రధానోపాధ్యాయులు

డిండి: జిల్లా ఉత్తమ ఎంఈవో అవార్డు గ్రహీత నెరవెట్ల చెన్నా రెడ్డిని మండల పరిధిలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్థానిక ఎమ్మార్సీలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు చెన్నారెడ్డి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఫొటో గ్రాఫర్లు

కొండమల్లేపల్లి: మండల తహసీల్దార్ కార్యాలయంలో పట్టణ ఫొటోగ్రాఫర్లు బుధవారం తహసీల్దార్ కిరణ్మయితో కలిసి వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఫొటో ట్రేడ్‌ఎక్స్‌పో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాష, సిరంబాబు, రెడ్డిమళ్ల శ్రీను, రామకృష్ణ, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి



ఎమ్మెల్యే రవీంద్రకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

దేవరకొండ: పట్టణంలోని మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం పట్టణంలోని 15వ వార్డును సందర్శించి కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం చేయాలని కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట నగరపంచాయతీ వైస్ చైర్మన్ జాన్‌యాదవ్, సిరందాసు కృష్ణయ్య, సుభాష్ ఉన్నారు.

స్వయం ఉపాధి పథకాల మంజూరుకు

దరఖాస్తుల స్వీకరణ

డిండి: గిరిజన సంక్షేమ శాఖ ద్వారా అమలయ్యే స్వయం ఉపాధి పథకాల మంజూరుకు అర్హులైన షెడ్యూల్ తెగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సెప్టెంబర్ 15వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అభ్యర్థులు 21 నుంచి 55 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, వ్యవసాయ సంబంధమైన పథకాలకు 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారు అర్హులని తెలిపారు. కుల, ఆదాయ, ఆహార భద్రత కార్డులు జతపరచాల్సి ఉంటుందన్నారు.

ఘనంగా గణేష్ నిమజ్జనం

దేవరకొండ: పట్టణంలోని 18వ వార్డు గణేష్‌నగర్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడిని బుధవారం నిర్వాహకులు ఊరేగింపు నిర్వహించి భీమనపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో శంకర్‌జీ, ఈశ్వర్‌జీ, లక్ష్మణ్, కార్తీక్, పురు షోత్తం, వికాస్, అంజి, రాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లా మరమ్మతులకు మోక్షం ఎప్పుడో?

- రూ. కోటి మంజూరైనప్పటికీ పనులు ప్రారంభంకాని వైనం



దేవరకొండ ఖిల్లా

దేవరకొండ: చారిత్రక ప్రాధాన్యత కలిగిన దేవరకొండ ఖిల్లా శిథిలావస్థకు చేరుకుంది. విలువైన కట్టడాలు, గోపురాలను దుండగులు గుప్తనిధుల కోసం తవ్వి ధ్వంసం చేస్తున్నారు. దీంతో ఖిల్లాకు రక్షణ కరువైంది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం దేవరకొండ ఖిల్లా అభివృద్ధికి రూ. కోటి మంజూరు చేసింది. ఖిల్లాకు రోడ్డు సౌకర్యం, కంపచెట్ల తొలగింపు, ఇతర మరమ్మతు పనుల కగాను ప్రభుత్వం నిధులు కేటాయించింది. ప్రభుత్వం నిధులు కేటాయించి నెలలు గడుస్తున్నప్పటికీ నేటికి ఖిల్లా అభివృద్ధి పనులు ప్రారంభానికి నోచుకోలేదు. కొంతకాలంగా ఖిల్లాలోని విలువైన సంపదను గుప్త నిధుల కోసం దుండగులు ధ్వంసానికి పాల్పడుతున్నారు. ఖిల్లాపైన అడుగడుగునా తవ్వకాలు నిర్వహించారు. ప్రధాన తోరణాన్ని బ్లాస్టింగ్‌లతో పేల్చివేశారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన దేవరకొండ ఖిల్లాను రక్షణ కల్పించాలని స్థానికులు పలుపర్యాయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార చిహ్నమైన పూర్ణకుంభం దేవరకొండ కోటలోనిదే. కోటి రూపాయలతో పాటు మరికొన్ని నిధులు కేటాయించి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని దేవరకొండ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలి



దేవరకొండ ఖిల్లాకు సుదీర్ఘ చరిత్ర ఉంది. పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేసి ఖిల్లాను అభివృద్ధిపరచాలి. నిఘా లేకపోవ డంతో విలువైన సంపదను ధ్వంసం చేస్తున్నారు.

- రమావత్ శంకర్‌నాయక్, దేవరకొండ

త్వరలో పనులు ప్రారంభిస్తాం



దేవరకొండ ఖిల్లాకు కోటి రూపాయలు మంజూరు అయ్యాయి. టెండర్ ప్రక్రియ కూడా దాదాపు పూర్తికావస్తోంది. త్వరలో మరమ్మతు పనులు ప్రారంభిస్తాం.

- భాజన్‌గౌడ్, ఆర్అండ్‌బీ డీఈ దేవరకొండ

'మహిళ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం'



స్త్రీశక్తి భవనాన్ని ప్రారంభిస్తున్న జడ్పీచైర్మన్ బాలునాయక్, ఎమ్మెల్యే రవీంద్ర

చింతపల్లి: మహిళ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని జడ్పీచైర్మన్ నేనావత్ బాలునాయక్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన స్త్రీశక్తి భవన్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు, మహిళా సంక్షేమానికి అత్యధిక నిధులు కేటాయిస్తుందన్నారు. సమభావన సంఘ బంధాల మహిళలు ఇబ్బందులు పడకుండా ప్రతి మండల కేంద్రంలో స్త్రీశక్తి భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వి.రవినాయక్, జడ్పీటీసీ జె.హరినాయక్, ఎంపీడీవో ఆర్.మమతాబాయి, తహసీల్దార్ ఎం.దేవదాస్, పంచాయతీరాజ్ డీఈ కె.రామలింగారెడ్డి, పీఆర్ఏఈ కె.జీవన్ సింగ్, డీఆర్‌డీపీ సెర్ప్ ఏపీఎం విజయలక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ నాయకులు, సంఘబంధాల మహిళలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఉద్యోగుల ధర్నా రేపు

డిండి: కంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుపతల పెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, కె.లక్ష్మయ్య బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రకటన విడుదల చేసినవారిలో టీఎస్‌యూటీఎఫ్ అసోసియేట్ అధ్యక్షుడు జయరాజు, పెంటావతి, యాదయ్య, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

చందంపేట: సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానం పునరుద్ధరించాలని సెప్టెంబర్1న కలెక్టరేట్ ఎదురుగా చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పల్లా మధుసుదన్‌రెడ్డి, లింగంపల్లి మధులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం

డిండి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం బుధవారం ఎంపీపీ వీరకారి నాగమ్మ అధ్యక్షతన జరిగింది. ఆసుపత్రికి కావలసిన మౌలిక వసతులపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. తాగునీరు, విద్యుత్, అంబులెన్స్, ఆక్సిజన్ సిలిండర్ సౌకర్యం కల్పించాలని కోరుతూ తీర్మానించి జిల్లా వైద్యశాఖ అధికారికి నివేదించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు గుర్రం లక్ష్మమ్మ, శాంతి, రాంకిరణ్, శైలేజ్‌లు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు

చింతపల్లి: ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న ఎస్సీ నిరుద్యోగ యువతకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని పీకేమల్లేపల్లి, ఎం.మల్లేపల్లి, కుర్మపల్లి, గొల్లపల్లి, కుర్మేడు గ్రామపంచాయతీలలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ వి.నర్సింహ, వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు స్వాతి కుమారి, లక్ష్మణ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి | 5 | నల్లగొండ ***
నల్లగొండ ● గురువారం 31 ఆగస్టు 2017
నల్లగొండ | కనగల్ | తిప్పర్తి

సమాచారం

తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

నల్లగొండ విద్య: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ తరహాలోనే బంగారు తెలంగాణ పునర్నిర్మాణంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ జిల్లా శంకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని విద్యాన్ జూనియర్ కళాశాలలో సంఘం కమిటీని ఎన్నుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి టీఆర్ఎస్వీ సభ్యత్వాలు తీసుకోవడం సంతోషకరమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకుసాగి విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించే విదంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కట్టా శ్రీను, యుగంధర్, అరుణ్, నరేష్, నవీన్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు రూ 1.62 కోట్లు

కనగల్: మండలంలోని దోరెపల్లి గ్రామ శివారు నుంచి దేపవారిగూడెం గ్రామం వరకు 3.5 కిమీ పొడవున బీటీ రోడ్డు ఏర్పాటుకు రూ 1.62 కోట్లు మంజూరయ్యాయని పగిడిమర్రి గ్రామ సర్పంచ్ గోలి జగాల్‌రెడ్డి తెలిపారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

డ్రైనేజీ పనులకు సర్వే

తిప్పర్తి: మండలకేంద్రంలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు బుధవారం పంచాయతీరాజ్ అధికారులు డ్రైనేజీ పనుల అంచనా కోసం సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధులు, రోడ్ల వెంట పరికరాలతో అధికారులు సర్వే చేశారు. ఈ సర్వే రిపోర్టును జిల్లా అధికారులకు నివేదిస్తామని పంచాయతీరాజ్ ఏఈ మోహన్ తెలిపారు. సర్వేలో సర్పంచ్ జాకటి మోష, నాయకులు తండు నరసింహగౌడ్, నలపరాజు శ్రీనివాస్, జె.రవి, నాగరాజు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ టెన్త్‌కు దరఖాస్తుల ఆహ్వానం

కనగల్: ఓపెన్ టెన్త్‌లో చేరేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కనగల్ హైస్కూల్ హెచ్ఎం, ఓపెన్ టెన్త్ మండల కోఆర్డినేటర్ నిర్మలకుమారి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. చదువు మానేసి 14 ఏళ్లు నిండిన అభ్యర్థులు ఓపెన్‌టెన్త్‌లో చేరేందుకు అర్హులని అన్నారు. దరఖాస్తులకు చివరి తేది సెప్టెంబర్ 4, అపరాధ రుసుంతో 14వ తేదీ వరకు గడువు ఉందని అన్నారు.

నిరుద్యోగుల పాదయాత్రను జయప్రదం చేయాలి

నల్లగొండ విద్య: ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విద్యార్థుల, నిరుద్యోగుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా చైర్మన్ పాల్వాయి రవి, జిల్లా అధ్యక్షుడు నీలకంఠం రవి పిలుపునిచ్చారు. బుధవారం సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌తో పాటు సిలబస్‌ను విడుదల చేయాలని, కోర్టు వివాదాల్లో చిక్కని రాజ్యాంగబద్ధ డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాఠశాలల మూసివేత నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఖాళీగా ఉన్న వీఆర్ఏ, వీఆర్‌వో, సెక్రటరీ, పీసీ, ఎస్ఐలతో పాటు వివిధ పోస్టులకు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రవి

జనరల్ నోటిఫికేషన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో

మంత్రి దిష్టిబొమ్మ దహనం

నల్లగొండ విద్య: రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా ప్రైవేటు కళాశాలలకు అప్లియేషన్స్ ఇచ్చి ఆ కళాశాలలో కుమ్మక్కైన విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ జిల్లా కన్వీనర్ పొట్టెపాక నాగరాజు అన్నారు. మంత్రి చర్యలను నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గడియారం సెంటర్‌లో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థను రాష్ట్రం నుంచి తరలికొడతామని వాగ్దానాలు చేసి టీఆర్ఎస్ నాయకులు అధికారంలోకి వచ్చాక వాటి ఊసే ఎత్తకపోవడం సరైందికాదన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మణిపాల్, సాయికుమార్, ఆనంద్, నర్సింహ, శశికుమార్, నాగరాజు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ సమస్యలు మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తా

తిప్పర్తి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యలను త్వరలో జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిలో నూతన భవన ప్రారంభానికి రానున్న మంత్రి కె.తారకరామారావు దృష్టికి తీసుకెళ్తానని ఎంపీపీ పాశం రాంరెడ్డి అన్నారు. బుధవారం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పీహెచ్‌సీలో అదనపు గదుల నిర్మాణం, బెడ్ల సంఖ్య పెంచటానికి, ఇతర అవసరమైన వైద్య పరికరాల మంజూరుకు మండల ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రికి నివేదిక ఇస్తామన్నారు. ప్రభుత్వం నుంచి పీహెచ్‌సీ అభివృద్ధికి మంజూరైన నిధులు రూ.1.90 లక్షలు అత్యవసర అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరమూర్తి, ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, డాక్టర్లు స్వర్ణలత, ఇక్బాల్, సర్పంచ్ జాకటి మోష, నాయకులు తండు నరసింహ గౌడ్, జె.రవి, సిబ్బంది నరసింహారావు, మారయ్య పాల్గొన్నారు.

మండలకేంద్రంలోని బీసీ కాలనీల్లో వినాయకుడి విగ్రహాల వద్ద బుధవారం ఎంపీపీ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ పంచాయతీ కార్మికురాలు కిన్నెర సూరమ్మ కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జాకటి మోష, నాయకులు తండు నరసింహగౌడ్, నలపరాజు శ్రీనివాస్, పి.సంజీవరెడ్డి, కె.రమేష్‌రెడ్డి, బి.నరసింహ, ఎన్.నాగరాజు, జి.రామచంద్రు, రాధాకృష్ణ, రఘు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగలేదనటం హాస్యాస్పదం

- ● కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ వెంకటేశ్వర్లు

నల్లగొండ టౌన్: కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై గెలిచిన ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి పార్టీ మారగానే నల్లగొండ నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదనడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా చైర్మన్ పెరిక వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నేతృత్వంలో ప్రతి గ్రామానికి తారు, బీటీ రోడ్లు వేయించినట్లు తెలిపారు. అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లవుతున్నా



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా అధికార ప్రతినిధి చింతపల్లి బాలకృష్ణ, పట్టణాధ్యక్షుడు చిరుమర్తి శ్రీను, జిల్లా శివాజీ, పుల్లెంల సందీప్, రాజు పాల్గొన్నారు.

ఉపాధ్యక్షుడి ఎన్నిక

నల్లగొండ కల్చరల్: టీఆర్ఎస్ నల్లగొండ పట్టణ శాఖ ఉపాధ్యక్షుడిగా రెండో వార్డుకు చెందిన మందడి మధుసూదన్‌రెడ్డి ఎన్నికయ్యారు. దుబ్బాక నరసింహారెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు అబ్బగోని రమేష్ బుధవారం ఆయనకు నియామక ఉత్తర్వులను పార్టీ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నవీన్‌గౌడ్, దొడ్డి రమేష్, ప్రదీప్ నాయక్ పాల్గొన్నారు.

అబ్బగోని రమేష్, ప్రకాష్‌పై ఎస్పీకి ఫిర్యాదు

- ● టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు

నల్లగొండ క్రైం: పట్టణానికి చెందిన అబ్బగోని రమేష్ అతని సోదరుడు అబ్బగోని ప్రకాష్ గౌడ్‌పై పట్టణానికి చెందిన మెరుగు కౌసల్య బుధవారం ఎస్పీ ప్రకాష్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఫేస్‌బుక్‌లలో తప్పుడు ప్రచారం చేస్తూ తమ కుటుంబం పరువు ప్రతిష్టను బజారుకీడుస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై నల్లగొండ టూటౌన్ ఎస్ఐ వీడీఆర్ఎల్ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మెరుగు కౌసల్య ఫిర్యాదు మేరకు అబ్బగోని రమేష్, ప్రకాష్‌గౌడ్‌లపై 506, 509, ఐపీసీ 67-ఐటీఏ-200-2008 ప్రకారం కేసు నమోదు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో చెర్వుగట్టులో జరిగిన సంఘటనను గడియారం సెంటర్‌లో సీడీ రూపంలో ప్రదర్శించేందుకు సిద్ధంగా ఉన్నామని రమేష్ మాట్లాడారని, ఈ విషయంపై తన కుమారుడు గోపినాథ్ విలేకరుల సమావేశం నిర్వహించి ఆధారాలు చూపించమని డిమాండ్ చేశారని తెలిపారు. అవి సరైతే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తామని ప్రకటించాడని ఎస్పీకి తెలిపారు. చెర్వుగట్టులో గతంలో శ్రీనివాసరావు మీడియాకు చిక్కిన వీడియో క్లిప్పింగ్‌లను పోస్ట్ చేశారని, ఆ విషయంలో తమ కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని, తప్పుడు వదంతులు సృష్టించి మానసికంగా వేధిస్తూ కుటుంబగౌరవానికి భంగం కలిగిస్తున్నారని ఆమె ఎస్పీతో వేడుకున్నారు. ఈ విషయంపై వెంటనే న్యాయ విచారణ జరిపి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక

వేములపల్లి: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరానికి గానూ రుణాలందించడానికి గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రేపు ఉదయం 10 గంటలకు శెట్టిపాలెం, భీమనపల్లి, కామేపల్లి మధ్యాహ్నం 2గంటలకు బొమ్మకల్లు గ్రామంలో సెప్టెంబర్ 4న వేములపల్లి, ఆగమోత్కూర్, తోపుచర్ల, మొల్కపట్నం, సల్కునూరు, రావులపెంట, అన్నపురెడ్డిగూడెం, చెడుమర్తి, కుక్కడం గ్రామాల్లో, సెప్టెంబర్ 5న తిమ్మారెడ్డిగూడెం, కల్వలపాలెం, ఆమనగల్లు, గుర్వప్పగూడెం, పాములపాడు గ్రామాల్లో ఆయా గ్రామాల పరిధిలోని బ్యాంకుల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు.

అంగన్‌వాడీల్లో కొరవడిన పౌష్టికాహారం

● మెనూ ఉన్నా సన్న బియ్యం సున్నా ● చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు దొడ్డుబియ్యంతో భోజనం ● నీరు గారుతున్న ప్రభుత్వ లక్ష్యం



అంగన్‌వాడీ కేంద్రాల్లో వండిన దోడ్డు బియ్యం

వేములపల్లి: అంగన్‌వాడీలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్ఠికాహారాన్ని అందించేందుకు ప్రవేశపెట్టిన్న సంపూర్ణ భోజన పథకం నీరు గారి పోతుంది. అంగన్‌వాడీ కేంద్రాల్లో దొడ్డుబియ్య అన్నం పెడుతుండడంతో ఎవరూ తినడానికి సుముఖత చూపించడంలేదు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరక పోగా నిధుల వృథా జరుగుతోంది. ఉమ్మడి మండలంలో వేములపల్లి, రావులపెంట సెక్టార్ పరిధిలో 47అంగన్‌వాడీ కేంద్రాలు, 3మిని అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో 688మంది చిన్నారులకు రోజుకు 75గ్రాముల బియ్యం, 5గ్రాముల నూనె, 15గ్రాముల పప్పుతో మోను ప్రకారం భోజనం అందిస్తున్నారు. 444మంది గర్భిణులు, బాలింతలకు రోజూ 150గ్రాముల బియ్యం, 16గ్రాముల నూనె, 30గ్రాముల పప్పుతో మోను ప్రకారం భోజనం అందిస్తున్నా బియ్యం నాసిరకంగా ఉండటంతో తినేందుకు మొఖం చాటేస్తున్నారు. పౌష్టికాహారం లోపంతో గర్భిణులు, బాలింతల్లో రక్తహీనతతో పాటు పలు అనారోగ్య సమస్యలతో నీరసించి పోతున్నారు. 5నెలల క్రితం ప్రభుత్వ సన్నబియ్యంతో అన్నం అందిస్తామని ప్రకటించింది. కానీ అది అమలకు నోచుకోలేదు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సన్నబియ్యంతో భోజనం అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సన్నబియ్యంతో భోజనం పెట్టాలి



అంగన్‌వాడీ కేంద్రాల్లో సన్నబియ్యంతో భోజనం పెట్టాలి. దొడ్డు బియ్యంతో వండిన అన్నం తింటే జీర్ణం కాక కడుపు నొప్పితో బాధపడుతున్నాం. చిన్నాపిల్లలైతే ముద్దముట్టడంలేదు.

- పగడాల స్వప్న, గర్భిణీ

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాలేదు



ప్రస్తుతం కేంద్రాల్లో దొడ్డుబియ్యంతో భోజనం అందిస్తున్నాం. దీంతో బాలింతలు, గర్భిణులు కేంద్రాలకు వచ్చి భోజనం చేయడంలేదు. ప్రభుత్వం మార్చి నుంచి సన్నబియ్యంతో భోజనం అందిస్తామని ప్రకటించింది. ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందిన వెంటనే సన్నబియ్యంతో భోజనం అందిస్తాం.

- సూపర్‌వైజర్ రాజరాజేశ్వరీ

ఇంటర్వ్యూ



అక్షరాస్యత పెంచేందుకు కృషి

పాల్వాయి రాజు, సాక్షర భారత్ కోఆర్డినేటర్

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని సాక్షర భారత్ కేంద్రాలను నిర్వహిస్తున్నారు. వాటిలో ఎంతమంది అభ్యాసకులు ఉన్నారు?

మండల కో ఆర్డినేటర్: మండలంలో మొత్తం 38కేంద్రాల్లో 380మంది అభ్యాసకులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి : మండలంలో ఎంతమంది నిరక్షరాస్యులు ఉన్నారు. ఇప్పటి వరకు ఎంత మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు?

మండల కో ఆర్డినేటర్: మండలంలో మొత్తం 11,654మంది నిరక్షరాస్యులు ఉండగా 3922మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాం.

ఆంధ్రజ్యోతి : మండలంలో ఎంతమంది గ్రామ కోఆర్డినేటర్లు పని చేస్తున్నారు. ఏమైనా ఖాళీలు ఉన్నాయా? సకాలంలో వేతనాలు అందుతున్నాయా?

మండల కో ఆర్డినేటర్: మండలంలో మొత్తం 38కేంద్రాల్లో 38మంది కోఆర్డినేటర్ ఉన్నారు. ఖాళీలు ఏమి లేవు. మార్చి వరకు విలేజ్ కోఆర్డినేటర్‌ల వేతనాలు, మండల కోఆర్డినేటర్‌ల వేతనాలు అందాయి.

● వేములపల్లి

కూరగాయల ధరలు

కిలోకు : టమాట రూ.70, వంకాయ 30, పచ్చిమిర్చి 70, బెండ 40, దొండ 20, దోసకాయ20, బీర 40, చిక్కుడు40, గోకర 30,ఆలుగడ్డ20, చామగడ్డ 40, ఉల్లిగడ్డ14, కీర40, క్యారెట్80, బీట్‌రూట్ 60.

మాంసం ధరలు (కిలోకు)

మటన్ కేజీ ధర - రూ.460
చికెన్ కేజీ ధర - రూ.140

గ్యాస్ సమాచారం

ఇండేన్: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9848824365

హెచ్‌పీ: ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకున్న వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు.
ఫోన్ నెం : 9666023456

సినిమాలు

రాఘవ	జయ జానకి నాయక
శ్రీనివాస	ఫిదా
వెంకటేశ్వర	నేనే రాజు నేనేమంత్రి

● మిర్యాలగూడ టౌన్

మెకానిక్ షెడ్లను ఆటోనగర్‌కు మార్చాలి



ఆర్డీవోకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మిర్యాలగూడ: పట్టణంలోని మెకానిక్ షెడ్లను ఆటోనగర్‌కు మార్చాలని కోరుతూ సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు బుధవారం ఆర్డీవోకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పది సంవత్సరాల క్రితం పట్టణంలోని సాగర్‌రోడ్డు, నల్లగొండరోడ్డు, ఖమ్మంరోడ్డులో ఉన్న మెకానిక్ షాపులను ఆటోనగర్‌కు తరలించాలనే ప్రతిపాదనతో ప్రభుత్వం ఆటోనగర్ కాలనీ ఏర్పాటు చేసిందన్నారు. కొన్నేళ్లుగా మెకానిక్ షెడ్ల తరలింపు చర్యలు చేపట్టకపోడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడి ప్రజలు తీవ్రఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో మిడతపల్లి సైదులు, గోగుల యాదగిరి, పద్మ, సులోచన, ఎస్ఎస్ పాల్, జలీల్ బాబా, ఎస్‌డి సైదా పాల్గొన్నారు.

విద్యుత్ కార్మిక ఎన్నికల భారీ ర్యాలీ

మిర్యాలగూడ అర్బన్: విద్యుత్ కార్మిక సంఘాల ఎన్నికల సందర్భంగా పట్టణంలో ఐఎన్‌టీయూసీ అనుబంధ విద్యుత్ కార్మిక సంఘం 327యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షుడు జి. ముత్తయ్య మాట్లాడుతూ వచ్చేనెల 8న జరిగే ఎన్నికలకు కార్మికులందరూ హాజరు కావాలని కోరారు. రాలీలో కార్యదర్శి రాజేశ్వరరావు, అమర్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పి. వెంకటేశ్వర్లు, శంకర్‌నాయక్, స్కైలాబ్‌నాయక్, ఎంఏ. కరీమ్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్ కార్మికులు

జూనియర్ బ్యాడ్మింటన్ పోటీల్లో పట్టణ విద్యార్థుల ప్రతిభ



బాడ్మింటన్ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పుస్కరించుకొని నల్లగొండ జిల్లా కేంద్రంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన అండర్-14, 17 జిల్లాస్థాయి జూనియర్ బ్యాడ్మింటన్‌లో పట్టణ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. అండర్-14 బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను శశాంక్‌రెడ్డి, సాయిశ్రీ హనీష్‌కుమార్, యశ్వంత్‌లు, బాలికల విభాగంలో జయశ్రీ, రాధశ్రీలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. అదేవిధంగా అండర్-17 బాలుర విభాగంలో ఎస్. వినయ్ ప్రథమస్థానంలో నిలిచినట్లు మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు డాక్టర్ అశోక్‌రెడ్డి, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణలు బుధవారం తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

మాడ్గులపల్లి : ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, సమాజంలో విద్య కీలకమని పీఆర్‌టీయూ అసోసియేషన్ అధ్యక్షుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని తోపుచర్ల ప్రాథమిక పాఠశాలకు చెందిన జిన్నె వెంకట్‌రెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవోలు వీరయ్య, నర్సింహానాయక్, ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నాయిని సతీష్‌రావు, ఆనంద్ భాస్కర్, సైదులు, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వీస్‌రోడ్డును పూర్తిచేయాలని వినతి

దామరచర్ల : మండలంలోని కొండ్రపోలు గ్రామంలో అసంపూర్తిగా ఉన్న నార్కెట్‌పల్లి-అద్దంకి రహదారి సర్వీస్ రోడ్డును త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని బుధవారం గ్రామస్థులు తహసీల్దార్ గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్ఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు పరంగి సురేష్, ఇద్దయ్య, అశోక్, నాగరాజు, పరమేష్, హుస్సేన్, నాగరాజు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

● ఉద్యోగ జేఏసీ
జిల్లా చైర్మన్ వెంకటేశ్వరమూర్తి



నల్లగొండ టౌన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పందిరి వెంకటేశ్వరమూర్తి డిమాండ్ చేశారు. ఉద్యోగ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో బుధవారం ఉద్యోగులు కలెక్టరేట్ నుంచి క్లాక్‌టవర్ సెంటర్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరమూర్తి మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల్లో అభద్రతా భావం నెలకొందన్నారు. పింఛన్ ఉద్యోగి ప్రాథమిక హక్కు అని అన్నారు. అలాంటి హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని అన్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది సీపీఎస్ ఉద్యోగులు చనిపోయినా నేటికీ వారికి ఎలాంటి పింఛన్ అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ విధానంపై సుప్రీం కోర్టు సూచనలను తు.చ. తప్పకుండా అమలుచేయాలన్నారు. జేఏసీ కోచైర్మన్లు గోన మోహన్‌రావు, ఏడుదొడ్ల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పింఛన్ హక్కులను కాలరాస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు యాపాల సత్యనారాయణరెడ్డి, శ్రవణ్‌కుమార్, నరసింహాచారి, డీవీ రాజు, రాజమల్లయ్య, కమలాద్రి, జావిద్ తదితరులు పాల్గొన్నారు.


సామూహిక సెలవులు

నల్లగొండ విద్య: ప్రభుత్వ ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న సామూహిక సెలవులు ప్రకటిస్తున్నట్లు మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు తెలిపారు. సంబంధిత పోస్టర్‌ను బుధవారం కళాశాలలో వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు పల్లవి, పద్మజ, రాజారాం, కవిత, విజయలక్ష్మి, విజయరాఘవి పాల్గొన్నారు.

మినీ లోకం



మంచి మాట



కష్టాలు
గూఢచారుల్లాగా
ఒంటరిగా రావు!
సైన్యంలా విరుచుకు
పడతాయి...!!

● షేక్‌స్పియర్

చెర్వుగట్టు హుండీ ఆదాయం
రూ.25,06లక్షలు

నార్కట్‌పల్లి: మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. భక్తులు కానుకల రూపంలో సమర్పించుకున్న నగదు రూ.25,63,722 లభించాయి. గుట్టపైన స్వామివారి హుండీల నుంచి రూ. 22,69,296, గుట్ట కింద పార్వతి అమ్మవారి గుడి వద్ద ఉన్న హుండీ నుంచి రూ. 2,94,426 లభించాయి. కార్యక్రమంలో దేవస్థాన ఈవో సైకం అంజనారెడ్డి, పరిశీలకురాలు సుమతి, కొండల్, దేవస్థాన పర్యవేక్షకుడు తిరుపతిరెడ్డి సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులా..?

● దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై వివక్షత
● సీపీఎం రాష్ట్ర నాయకుడు జూలకంటి రంగారెడ్డి



మాట్లాడుతున్న రంగారెడ్డి

నల్లగొండ రూరల్: ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెడతారా.... టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై న్యాయమైన పోరాటం చేసే ప్రజానాయకులు, రైతులపై కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారె డ్డి అన్నారు. బుధవారం దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులపై లేకపోవడం వల్లే సాగర్‌లోకి నీటిని తెప్పించడం లేదని ఆరోపించారు. కర్ణాటక రాష్ట్రాలతో సీఎం కేసీఆర్ సంప్రదించి చేసి నీటి విడుదలపై తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయంతో రైతు కమిటీలు ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసి రైతు కమిటీలను ఏర్పాటు చేయాలని లేనిచో కమిటీలను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు పేదల దరి చేరకుండా దళారుల పాలవుతున్నాయని ఆరోపించారు. గోదావరి జలాల ప్రాజెక్టులపై ఉన్న శ్రద్ధ కృష్ణాజలాల ప్రాజెక్టులపై సీఎంకు లేదని ఆరోపించారు. సాగర్‌లో నీటి విడుదలపై చేసిన ధర్నాలో రైతులు, నాయకులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. కేసులు పెట్టినా పోరాటాలు ఆగవని అన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండా శ్రీశైలం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమాచారం

టీవీయూవీ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్



శ్రీనివాస్

నల్లగొండ విద్య: తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక జిల్లా అధ్యక్షుడిగా కిన్నెర శ్రీనివాస్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిజ్జన రమేష్ బుధవారం ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యల పరిష్కారంతో పాటు సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, రాష్ట్ర కార్యదర్శి చుక్కా సైదులు, కోఆర్డినేటర్ బాబు మహజన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి

కలెక్టరేట్: ప్రభుత్వం మహాత్మ జ్యోతిరావుపూలే ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా అర్హులైన బీసీ విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తుందని సూర్యాపేట జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికి బీసీ విద్యార్థులు ఈ-పాస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కలెక్టరేట్ ఎదుట వంటావార్పు

15వ రోజుకు చేరిన సెర్ప్ ఉద్యోగుల నిరసన



వంట చేస్తూ నిరసన తెలుపుతున్న సెర్ప్ ఉద్యోగులు

నల్లగొండ టౌన్: సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ సెర్ప్ మండల అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్ల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతూనే ఉన్నాయి. బుధవారం 15వ రోజుకు చేరుకోగా దీక్షల్లో భాగంగా ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట వంటావార్పు నిర్వహించి తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు ఎల్.సత్యవతి మాట్లాడుతూ 12 ఏళ్లుగా మండల సమాఖ్యలనే నమ్ముకుని పని చేస్తున్నామని అన్నారు. తమ సేవలను గుర్తించి 2013లో అప్పటి ప్రభుత్వం హెచ్‌ఆర్‌ను వర్తింపజేయాలని సూచించిందని అన్నారు. దానికనుగుణంగా సర్క్యులర్ జారీ చేసినా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. ఈ విషయమై మూడేళ్లుగా ప్రభుత్వాన్ని కలిసినా ఏ మాత్రం ఫలితం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ హెచ్‌ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. కనీస వేతనం రూ.18,500లుగా నిర్ణయించి నెలనెలా సక్రమంగా అందించాలన్నారు. ప్రతి ఉద్యోగికి ఆహార భద్రత, ఆరోగ్య బీమా కల్పించి హెల్త్‌కార్డులను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి.శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఇ.పద్మ, కోశాధికారి కె.ఇంద్రమ్మ, అంజలి, రాణి, దుర్గ, భగవాన్, అనూరాధ, రాజు, శాంతి, షణ్ముఖాచారి, ధనలక్ష్మి, లలిత, హైమావతి, పద్మ, మణెమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

● స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో సభ్యులు



సమావేశంలో పాల్గొన్న సభ్యులు

నల్లగొండ: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడం కోసం అధికారులు కృషిచేయాలని స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో సభ్యులు కోరారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం, సీఈవో ఛాంబర్‌లో స్టాండింగ్ కమిటీ సమావేశాలు జరిగాయి. ఆరోస్థాయి సంఘం చైర్‌పర్సన్ చుక్కా ప్రేమలత అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాంఘిక సంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను పటిష్ఠంగా అమలు చేయాలని సభ్యులు కోరారు. వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. భూమి కొనుగోలు పథకాన్ని వేగవంతం చేసి లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. అదేవిధంగా 5వ స్థాయి సంఘం సమావేశం చైర్‌పర్సన్ చింతల వరలక్ష్మి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో మహిళా శిశుసంక్షేమశాఖపై సమీక్షించారు. ఆరోగ్యలక్ష్మికి ఉత్తమ అవార్డు రావడంపై సంబంధిత శాఖాధికారులను అభినందించారు. మహిళలు, శిశువుల సంక్షేమం కోసం పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. సమావేశంలో జడ్పీ సీఈవో హనుమానాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సబ్సిడీని రైతులకు వర్తింపజేయాలి



తలసానికి వినతిపత్రం అందజేస్తున్న జితేందర్‌రెడ్డి

నల్లగొండ: లీటరుకు రూ.4లను ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని సహకార రంగంలో ఉన్న మా యూనియన్‌కు కూడా వర్తింపజేయాలని, ఉమ్మడి జిల్లాలో విజయ డెయిరీతో పోటీ లేకుండా చూడాలని నార్మాక్స్ చైర్మన్ జితేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం హైదరాబాద్‌లో మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను ఉమ్మడి జిల్లాల పరిధిలో నార్మాక్స్ యూనిట్లకు వర్తింపజేయాలని కోరారు. నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పరిధిలో సుమారు 50వేల మంది రైతులు, 600మంది ఉద్యోగుల సమష్టి కృషితో జిల్లా స్థాయి సహకార సంఘంగా (మదర్ డెయిరీ) ఏర్పడిందన్నారు. విజయ డెయిరీకిచ్చే సబ్సిడీని మదర్‌డెయిరీకి కూడా వర్తింపజేయాలని కోరారు.



బీ ఎస్.ఎన్.ఎల్ సేవలు

● వేధిస్తున్న నెట్‌వర్క్ టవర్ల సమస్య
● తగ్గుతున్న వినియోగదారులు, ఇతర కంపెనీల వైపు మొగ్గు
● పలు కార్యాలయాల్లో స్థంభిస్తున్న సేవలు
● హోం మంత్రి స్వగ్రామంలో ప్రారంభానికి నోచని టవర్

నల్లగొండ అర్బన్: ఒకప్పుడు సమాచార రంగంలో ఓవెలుగు వెలిగిన బీఎస్ఎన్ఎల్ సేవలు ప్రస్తుత సమాచార వ్యవస్థలో చోటు చేసుకుంటున్న పోటీని తట్టుకోలేక పోతున్నాయి. వినియోగదారులకు ఆకర్షణీయమైన ఆఫర్లు ప్రవేశపెడుతూ ప్రైవేట్ కంపెనీల ధాటికి తట్టుకోలేకపోతుంది. టెలికామ్ వ్యవస్థలో వినియోగదారులను ఆకర్షించటంతోపాటు విస్తృతమైన నెట్‌వర్క్ కలిగి ఉండటం ప్రధానాంశాలుగా చెప్పవచ్చు. బీఎస్ఎన్ఎల్ సంస్థ ఈ రెండు అంశాల్లో రోజు రోజుకూ వెనుకబడి పోతోంది. ప్రైవేట్ కంపెనీల ధాటికి తట్టుకోలేక పోతోంది. వినియోగదారులను ఆకర్షించేందుకు ఇతర నెట్‌వర్క్‌ల కంపెనీలు అనేక రకాల ఆఫర్లు ప్రవేశ పెట్టడంతోపాటు తమ నెట్‌వర్క్‌ల సేవలను కూడా అంతటా లభించేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. బీఎస్ఎన్ఎల్ సంస్థ ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతుండటంతో నిబంధనల మేరకే పనిచేయాల్సి ఉంటుంది. కాబట్టి ప్రైవేట్ కంపెనీల పోటీని తట్టుకోలేక పోతుందని కమ్యూనికేషన్ రంగ నిపుణులు చెబుతున్నారు. జిల్లాలో బీఎస్ఎన్ఎల్ సేవలు రోజు రోజుకూ తగ్గిపోతున్నాయి. అందుకు ప్రధాన కారణాలు నెట్‌వర్క్ సమస్య, సెల్ టవర్ల సమస్య వేధిస్తుండటంతో వినియోగదారులు తగ్గిపోతున్నారు. జిల్లాలో ప్రధాన పట్టణాల్లో తప్ప మిగతా ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి.

వేధిస్తోన్న టవర్ల కొరత

టెలీ కమ్యూనికేషన్ల వ్యవస్థకు వెన్నెముకగా ఉండేసెల్ టవర్ల కొరత బీఎస్ఎన్ఎల్‌ను వేధిస్తోంది. ఇతర ప్రైవేట్ కంపెనీలతో పోల్చుకుంటే టవర్ల సంఖ్య చాలా తక్కువగా ఉంది. సెల్‌టవర్ల కొరతతో వినియోగదారులకు సరైన నెట్‌వర్క్ అందించలేకపోతున్నారు. నెట్‌వర్క్ ఉన్న చోట వినియోగదారులు అధికంగా ఉండటంతో ఒక్కోసారి సర్వర్ సేవలు మందగించటంతోపాటు నిలిచిపోతున్నాయి. దీంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటుండటమేగాకుండా ఇతర కంపెనీల నెట్‌వర్క్‌ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఉమ్మడి జిల్లా విస్తీర్ణం ప్రకారం 500వరకు టవర్లు ఉండాల్సి ఉంది. ఇన్ని టవర్లు ఉంటేనే నలుమూలలా నెట్‌వర్క్ అందుబాటులో ఉంటుంది. కానీ ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ టవర్ల సంఖ్య అందులో సగం కూడా లేదంటే అతిశయోక్తికాదు. ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం 233 టవర్లు మాత్రమే ఉన్నాయి. అందులో కొన్ని మరమ్మతులకు గురై నిరుపయోగంగా ఉన్నాయి. మరో 81 టవర్లు కొత్తవి రానున్నాయి. ఒక్కో టవర్ నెట్‌వర్క్ పరిధి ఒక్కో విధంగా ఉంటుంది. ల్యాండ్‌లైన్ టవర్ పరిధి ఎటూ 4కి.మీ. పరిధి వరకు అందుతుంది. సెల్‌ఫోన్ టవర్ అయితే 8కి.మీ. దూరం పరిధి వరకు నెట్‌వర్క్ అందుతుంది. బీఎస్ఎన్ఎల్ టవర్ల ఏర్పాటులో కూడా అంతరాయాలు, అభ్యంతరాలు ఎదురవుతుండటంతో కొన్నిచోట్ల సేవలు అందించలేకపోతున్నారు. మరికొన్ని చోట్ల టవర్లు మరమ్మతులకు గురైనా పట్టించుకున్న నాథుడే లేడు. కొన్ని టవర్ల వద్ద నిర్వహణా వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా తయారైంది. సెక్యూరిటీ లేకపోవటంతో బ్యాటరీలు తస్కరణకు గురవుతున్నాయి. సంస్థలో సిబ్బంది కొరత కూడా వేధిస్తుంది. రేడియేషన్‌ను దృష్టిలో పెట్టుకుని గ్రామాలకు రెండు మూడు కి.మీ.ల దూరంలో టవర్లు వేయటంతో కొన్ని చోట్ల నెట్‌వర్క్ అందటంలేదు. మరికొన్ని చోట్ల రోడ్డు వెడల్పు, మిషన్‌భగీరథ పనులవల్ల కేబుళ్లను తొలగిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

తగ్గుతున్న వినియోగదారులు

బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు రోజు రోజుకూ తగ్గుతున్నారు. అందుకు ప్రధాన కారణం నెట్‌వర్క్ సమస్య ఒకటైతే వినియోగదారులకిచ్చే ఆఫర్లు మరో సమస్య. మూడు జిల్లాల పరిధిలో ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సంఖ్య ఈ విధంగా ఉంది. ల్యాండ్‌లైన్ కనెక్షన్లు 16,388, మొబైల్ కనెక్షన్లు 2,14,230, బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్లు 6,920 ఉన్నాయి. జిల్లాలో బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య నెట్‌వర్క్. గ్రామాల్లో మారుమూల ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ సేవలు అందుబాటులో లేవు. కేవలం ప్రధాన పట్టణాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

స్థంభిస్తున్న పలు ప్రభుత్వ సేవలు

బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ కలిగి ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాల్లో సర్వర్ అంతరాయంవల్ల, నెట్‌వర్క్ సరిగా అందకపోవటం వల్ల సేవలు స్థంభించి పోతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా ప్రభుత్వరంగ సంస్థల్లో చాలా మేరకు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌నే కలిగి ఉన్నాయి. బ్యాంకులతోపాటు ప్రభుత్వం ప్రజారోగ్యం కోసం మందులను పారదర్శకంగా సరఫరా చేసేందుకు ఈ-ఔషధిని ప్రవేశపెట్టింది. అన్ని ప్రాథమిక ఈ-ఔషధి నిర్వహణకు బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్‌నే ఉపయోగిస్తున్నారు. గత వారం రోజులనుంచి నెట్ వర్క్ ప్రాబ్లమ్‌వల్ల ఈ-ఔషధి నెట్‌వర్క్ కాస్తా కుంటుపడింది. దీంతో ఆస్పత్రులకు మందుల సరఫరాలో అంతరాయం ఏర్పడింది. అంతేగాకుండా గర్భిణుల నమోదుకు కూడా 'ఆన్‌లైన్' విధానాన్నే అనుసరిస్తున్నారు. చాలా చోట్ల బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ అందుబాటులో లేకపోవటంతో నమోదు చేయటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మీ-సేవా కేంద్రాల్లో కూడా నెట్‌వర్క్ అంతరాయాలు ఏర్పడటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

హోంమంత్రి సొంతూరులో..

బీఎస్ఎన్ఎల్ సేవలు ఎంతో నిర్లక్ష్యంగా ఉన్నాయనటానికి నిదర్శనం హోం మంత్రి నాయిని నరసింహా రెడ్డి సొంతూరు నేరేడుగొమ్ము మండలమేనని చెప్పవచ్చు. నూతనంగా ఏర్పడిన ఈ మండల కేంద్రంలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ నిర్మించి దాదాపు రెండు సంవత్సరాలు గడిచింది. కానీ నేటివరకు టవర్ ఉపయోగంలోకి రాలేదు. అదే విధంగా సాగర్‌లోనూ బీఎస్ఎన్ఎల్ సేవలు నిలిచిపోవడంతో ప్రభుత్వ కార్యక్రమాలకు ఆటంకం కలిగింది.

టవర్ల సమస్యే ప్రధాన కారణం

ఉమ్మడి జిల్లా పరిధిలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ టవర్ల సమస్యే ప్రధాన కారణం. తెలంగాణాలో అతి తక్కువ టవర్లున్నది ఉమ్మడి నల్లగొండ జిల్లా మాత్రమే. నూతనంగా మరో 81 టవర్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఏర్పాటు చేస్తే కొంతమేర నెట్‌వర్క్ సమస్యను అధిగమిస్తాం. కొన్నిచోట్ల రోడ్డు వెడల్పు పనులు చేపడుతుండటంతో కేబుల్ వ్యవస్థ దెబ్బతిని సంబంధాలు తెగిపోయి వినియోగదారులు ఇబ్బందులెదుర్కొంటున్న మాట వాస్తవమే.

శ్రీనివాసమూర్తి డీజీఎం

జనవరి నుంచి ప్రతిఇంటికీ నీరు

● కలెక్టర్ల సమావేశంలో
విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీష్‌రెడ్డి

కలెక్టరేట్, సూర్యాపేట: వచ్చే ఏడాది జనవరి ఒకటో తేదీనుంచి మూడుజిల్లాల పరిధిలో ప్రతిఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా నల్లాల ద్వారా మంచి నీటిని సరఫరా చేయనున్నట్లు విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి- భువనగిరి జిల్లాల కలెక్టర్లు కడవేరు సురేంద్రమోహన్, గౌరవ్‌ఉప్పల్, అనితారామచంద్రన్‌తోపాటు ఆయా జిల్లాల జేసీలు, మిషన్‌భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మిషన్‌భగీరథ పనుల ప్రగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లా, మండలకేంద్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నందున భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంక్‌లను కొత్తగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిర్దేశించిన సమయంలోపు పనులను పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి ఉద్యోగులు కృషి చేయాలన్నారు. పనుల పురోగతిపై ప్రతిరోజు అధికారులు మానిటరింగ్ చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. జిల్లాలో సీజ్‌చేసిన ఇసుకను మిషన్‌భగీరథ, ఇంట్రావిలేజ్ పైపులైన్ నిర్మాణ పనులకు కేటాయించాలన్నారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలకు మిషన్ భగీరథ నీరు అందే విధంగా పనులు చేయాలన్నారు. 10 ఇళ్లు ఉన్న ఆవాసాలకు కూడా నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. అందుకోసం సమీపంలో ఉన్న గ్రామాల ట్యాంక్‌లనుంచి పైపులైన్లను పొడిగించాలన్నారు. ఒకవేళ ఆవాసాలు దూరంగా ఉన్నట్లయితే ప్రత్యామ్నాయంగా చిన్న ట్యాంక్‌లను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. 2040 నాటికి పెరిగే పట్టణ కాలనీలను పరిగణనలోనికి తీసుకొని ఓహెచ్‌ఎస్‌ఆర్ ట్యాంక్‌లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పులిచింతల ముంపు పునరావాస కాలనీలకు కూడా మిషన్ భగీరథ నీటిని అందించాలన్నారు.

అరక పట్టిన రైతులకే రైతు సమాఖ్యలో ప్రాతినిధ్యం

కలెక్టరేట్: ప్రతి గ్రామంలో పట్టా భూమి కలిగి ఉండి సొంతంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు మాత్రమే గ్రామరైతు సమన్వయ కమిటీల్లో ప్రాతినిధ్యం కల్పించనున్నట్లు విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి స్పష్టంచేశారు. బుధవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలను ఖచ్చితంగా అమలు చేయాలని వ్యవసాయాధికారులకు సూచించారు. గ్రామాలవారీగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గ్రామ, మండల, జిల్లాస్థాయిలో ఏర్పాటు చేసే రైతు సమాఖ్యల్లో సామాజిక సమతుల్యాన్ని పాటించాలన్నారు. రెవెన్యూ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని 15మంది రైతులతో గ్రామ రైతు సమన్వయ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ రైతు సమన్వయ కమిటీలో సభ్యులుగా ఉన్న రైతులను మాత్రమే మండల, జిల్లాస్థాయిలో 24మంది చొప్పున రాష్ట్రస్థాయిలో 42మందితో నియమించే రైతు సమాఖ్యల్లో అవకాశముంటుందన్నారు. స్వయంగా రైతు అయిన సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వ్యవసాయంలో ఉన్న సాధక బాధకాలపై పూర్తిగా అవగాహన ఉన్న రైతులను మాత్రమే రైతు సమాఖ్యలో ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.00 (అడుగులు)
(115.31 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 686 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 907 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 907 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 786.00 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 640.5 అడుగులు
ఇన్‌ఫ్లో : 1560 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 250 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 5.38 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 3341 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.

సూపర్ మచ్చీ



- చేప పిల్లల పంపిణీకి సన్నాహాలు
- జిల్లాలో రూ.1.25 కోట్ల వ్యయం..
- 1.96 కోట్ల చేప పిల్లల పంపిణీ
- యాదాద్రి జిల్లాలో 1093 చెరువులకు.. మొదటి విడతగా 204 ఎంపిక
- సూర్యాపేట జిల్లాలో 1278 చెరువుల్లో పంపిణీ
- ఈ సారైనా నాణ్యమైన చేపల సీడ్ వచ్చేనా...?

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి, సూర్యాపేట)

చేపల వేట వృత్తిగా జీవనం సాగించే మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చెరువుల్లో చేప పిల్లలను వదిలే పథకం అమలు చేయడానికి అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తోంది. నూరు శాతం రాయితీపై మత్స్యకారుల ఉపాధిని కల్పించే ఈ పథకాన్ని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం ప్రారంభించనుండగా యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో రెండు, మూడు రోజుల్లో శ్రీకారం చుట్టడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో మంత్రి జగదీష్‌రెడ్డితో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే చేప పిల్లల కొనుగోలుకు జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కొనుగోలు కమిటీ ఏజెన్సీ నియామకం, చేపపిల్లల రవాణా ఏర్పాట్లను ఇప్పటికే ఖరారు చేశారు. గత సంవత్సరం చెరువుల్లో చేపల పిల్లలను అత్యధిక సంఖ్యలో వదిలి రాష్ట్రంలోనే ప్రథమ స్థానం పొందిన జిల్లాలో ఈసారి వర్షాభావ పరిస్థితులు ఆటంకం కలిగించే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రభుత్వ మార్గదర్శకాలు, నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేపపిల్లల పెరుగుదలకు అనుకూలంగా ఉన్న ఎంపిక చేసిన దాదాపు 204 చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేయడానికి జిల్లా మత్స్య అభివృద్ధి శాఖ అధికారులు ముమ్మర సన్నాహాలు చేస్తున్నారు.

మొదటి విడతగా 204 చెరువుల ఎంపిక

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కనీసం చెరువు పూర్తి నీటి మట్టంలో మూడోవంతు నీటి నిల్వగల చెరువుల్లోనే రాయితీపై ప్రభుత్వం సరఫరా చేస్తున్న చేపపిల్లలను వదలాలని సూచనలు జారీ చేసింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలో 1093 చెరువులు ఉండగా.. కేవలం 204 చెరువులు మాత్రమే చేప పిల్లలను వదలడానికి అనుకూలంగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. జిల్లాలో పూర్తిస్థాయిలో వర్షాలు లేకపోవడంతో జిల్లాలో ఇప్పటి వరకు కేవలం 8 చెరువులు మాత్రమే పూర్తి స్థాయి నీటిమట్టం కలిగి ఉన్నాయి. ఇక మూసీ పరివాహక మండలాల్లో 76 చెరువుల్లో 75శాతానికి కంటే ఎక్కువ నీరు చేరగా.. మరో 76 చెరువుల్లో సగాని కంటే ఎక్కువ నీరు చేరింది. అదే విధంగా 25 శాతం నుంచి 40శాతం వరకు నీరు చేరిన చెరువులు 108 ఉన్నాయి. ఇక మిగిలిన 825 చెరువుల్లో 0-25శాతాని కంటే తక్కువ నీటి నిల్వలున్నాయని జిల్లా నీటిపారుదల శాఖ నివేదికలు చెబుతున్నాయి. అయితే ప్రభు త్వ నిబంధనల ప్రకారం చేప పిల్లలను వదలడానికి కనీసం 33శాతం నీటి నిల్వ గల 204 చెరువులను గుర్తించారు. వీటిలో మూసీ పరివాహక ప్రాంతంలోని వలిగొండ, రామన్నపేట, భువనగిరి, పోచంపల్లి, బీబీనగర్, ఆత్మకూర్, మండలాలతో పాటు ఆలేరు, అడ్డగూడూరు, మోత్కూరు, మోటకొండూరు, తుర్కపల్లి మండలాల్లోని చెరువులను ఎంపిక చేశారు.



యాదాద్రి భువనగిరి జిల్లాలో రూ.1.25 కోట్లతో 1.96 కోట్ల చేప పిల్లల పంపిణీ

మత్స్యకారుల జీవనోపాధి మెరుగుపడటానికి నూరుశాతం రాయితీతో చెరువుల్లో చేపపిల్లలను వదలడానికి చేపట్టిన పథకంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈ ఏడాది రూ 1.25 కోట్ల వ్యయంతో 1 కోటి 96 లక్షల చేపపిల్లలను కొనుగోలు చేయడం లక్ష్యం. ఇందుకోసం చేపపిల్ల సైజు ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల మేరకు చేపపిల్లలను(సీడ్)ను కొనుగోలు ఒప్పందాలు పూర్తిచేశారు. ఇందుకోసం జాయింట్ కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా మత్స్య అభివృద్ధి అధికారి కన్వీనర్‌గా, నీటిపారుదల ఈఈ, పశుసంవర్ధక శాఖ, జిల్లా పంచాయతీ, జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా ట్రెజరీ అధికారి సభ్యులుగా కొనుగోలు కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ జిల్లాకు అవసరమైన చేపపిల్లల సీడ్‌ను కైకలూరు నుంచి సరఫరా చేసే విధంగా సంబంధిత ఏజెన్సీ నుంచి ఒప్పందాలు పూర్తిచేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల్లో చేపపిల్లలను వదిలే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శ్రీకారం చుట్టడంతో జిల్లాలో కూడ ప్రజాప్రతినిధులు, మత్స్యకార్మిక సహకార సంఘాలతో కలిసి జిల్లాలోని మూడోవంతు నీరు నిల్వగల చెరువుల్లో చేప పిల్లలను వదలడానికి ప్రయత్నాలు ప్రారంభించారు.

యాదాద్రి జిల్లాలో మొదటి విడత చేప పిల్లలను వదిలే చెరువులు మండలాల వారీగా..

మండలం	మొత్తం చెరువులు	33 శాతానికి ఎక్కువ నీటి నిల్వ చెరువులు
వలిగొండ	123	54
భువనగిరి	78	18
పోచంపల్లి	39	39
బీబీనగర్	39	06
ఆలేరు	57	05
ఆత్మకూర్	68	41
అడ్డగూడూరు	52	02
మోత్కూరు	125	04
రాజాపేట	54	00
మోటకొండూరు	62	12
యాదగిరిగుట్ట	75	00
తుర్కపల్లి	57	13
బి.రామారం	63	00
చౌటుప్పల్	41	00
నారాయణపూర్	71	00
రామన్నపేట	89	10
మొత్తం	**1093**	**204**

సూర్యాపేట జిల్లాలో 1278 చెరువుల్లో...

సూర్యాపేట జిల్లాలో 1278 చెరువుల్లో 4కోట్ల88లక్షల82వేల చేప పిల్లలను పంపిణీ చేయాలని అధికారులు ప్రతిపాదించారు. సూర్యాపేట నియోజకవర్గంలో సీజనల్ చెరువులు 41 ఉండగా వీటిలో 66లక్షల63వేల చేపలను, గ్రామపంచాయతీ కుంటలు 268 ఉండగా వీటిలో 23లక్షల22వేల చేపపిల్లలు, తుంగతుర్తి నియోజకవర్గంలో సీజనల్ చెరువులు 66 ఉండగా వీటిలో 1కోటి9లక్షల17వేల చేపపిల్లలను వదలనున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గ్రామపంచాయతీ కుంటలు 468ఉండగా 41లక్షల73వేల సీడ్‌ను వదలనున్నారు. కోదాడ నియోజకవర్గంలో సీజనల్ చెరువులు 32ఉండగా 79లక్షల20వేల చేపపిల్లలను వాటిలో పెంచనున్నారు. గ్రామపంచాయతీ కుంటలు 130 ఉండగా వీటిలో 16లక్షల97వేల చేపపిల్లలను వదలనున్నారు. కోదాడ నియోజకవర్గంలో పెరోనియల్(సంవత్సరం మొత్తం నీరు ఉండే చెరువులు) చెరువులు 13ఉన్నాయి. వీటిలో 33లక్షల 3వేల చేప పిల్లలను వదులుతారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సీజనల్ చెరువులు నాలుగు ఉండగా వీటిలో 8లక్షల58వేల సీడ్‌ను పంపిణీ చేయనున్నారు. గ్రామపంచాయతీ కుంటలు 232 ఉండగా వీటిలో 11లక్షల63వేల చేపలను వదలనున్నారు. పెరోనియల్ చెరువులు 25 ఉండగా 45లక్షల42వేల చేపలను పెంచనున్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 2 రిజర్వాయర్‌లైన పులిచింతల, వేములూరి ప్రాజెక్టుల్లో 53లక్షల25వేల చేపపిల్లలను వదిలిపెట్టనున్నారు. జిల్లాలో మొత్తం 13 మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలుండగా వీటిలో 16,600 మంది సభ్యులున్నారు. ఇవికాక 3 మహిళా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాలున్నాయి. వీటిలో 250 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. సీజనల్ చెరువులు, గ్రామపంచాయతీ కుంటలకు రోగు, కట్ల కామన్ కార్ప్(బంగారు తీగ, గడ్డి చేప)రకం 30నుంచి40మి.మీ.ల వరకు ఉన్న చేపపిల్లలను వదిలిపెట్టనున్నారు. పెరోనియల్, రిజర్వాయర్‌లలో రోగు, కట్ల, మ్రిగాల చేపపిల్లలను 80 నుంచి 100మి.మీల వరకు ఉండే వాటిని వదిలిపెడతారు. ఈ సారైనా నాణ్యమైన సీడ్‌ను ప్రభుత్వం పంపిణీ చేయాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు. అయితే గత సంవత్సరం అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో వదలడం వలన చేపపిల్లలు మంచి సైజులో ఎదగలేదు.



సూర్యాపేటలోని సద్దల చెరువు

మంత్రి జగదీష్‌రెడ్డితో చేపపిల్లల పంపిణీ



విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో త్వరలో చేప పిల్లలను సూర్యాపేట జిల్లాలోని చెరువుల్లోకి వదులుతాం. గత సంవత్సరం ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలతో పాటు మత్స్యకారులు అంతకుముందే చేపలను పెంచడంతో ఒత్తిడికి గురై చేపల సైజులు పెరగలేదు.

- సౌజన్య, జిల్లా మత్స్యశాఖాధికారి, సూర్యాపేట

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 4



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మీ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇన్‌స్సోమ్నియ - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన ఎ/సి - తార్నాక 6.00,9.00

11.15,2.30,6.15,9.30
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM
ASIAN - అత్తాపూర్ 10.30,7.40
ASIAN ఎ/సి - కాప్రా 7.35PM
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM
ASIAN ఎ/సి - చింతల్ 2.30 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15
PVR - మాదాపూర్ 11.00,7.45
PVR - బంజారాహిల్స్ 1.00,11.00
PVR - పంజాగుట్ట 12.00,7.45PM
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM
ఎ/సి - అమీర్‌పేట్ 11.00,7.30
ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
Cinepolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
Cinepolis అత్తాపూర్ 11.00,5.05PM
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
కొంపల్లి 10.30,7.30,10.40
ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
కాటేదాన్ 11.00,2.00,6.00,9.00
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
ఎ/సి - మియాపూర్ 2.30,6.00
ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
ASIAN హన్మకొండ 10.25,7.40PM
GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్
ప్రతిమ - కరీంనగర్
దుర్గ ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
విశ్వరూప - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
సాగర్ డీలక్స్ - మెదక్
సంతోష్ - రామాయంపేట
అశోక ఎ/సి - కల్వకుర్తి
అలంకార్ - సూర్యాపేట
వెంకట్రామ - వరంగల్
శాంభవి ఎ/సి - కాజీపేట్
GLOBAL CINEMAS



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM
ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40
ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55
Cinepolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM
Cinepolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM
Cinepolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45
సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,7.30
మహాలక్ష్మీ - కొత్తపేట 11.15,2.15
సప్న - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
ఆరాధన - తార్నాక 11.00,2.00,6.00,9.00
స్వప్న - కాటేదాన్ 11.15,6.00
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
శారదా - కాప్రా 11.00,2.00
మెట్రో - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్
కిన్నెరసాని - ఖమ్మం
సాయికృష్ణ ఎ/సి - కోదాడ
శాంతి ఎ/సి - కామారెడ్డి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శాంతి ఎ/సి - మర్రిపెడ
సాయికృష్ణ ఎ/సి - పరిగి
వెంకటేశ్వర - తిరుమలగిరి
రఘు పిక్చర్ ప్యాలెస్ - చర్ల
వెంకటేశ్వర - తొర్రూర్
సినీమ్యాక్స్ - జహీరాబాద్
శ్రీనివాస ఎ/సి - తాండూర్
అశోకా - నిజామాబాద్
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
రాజశ్రీ ఎ/సి - రాయకల్
పద్మనాభ - రాయచూర్
శివే 70 ఎ/సి - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
లక్ష్మి - మహబూబాబాద్
కృష్ణ టాకీస్ - సత్తుపల్లి

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

రేపే బ్రహ్మాండమైన విడుదల



అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 2.00,6.00,9.00

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinepolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి
Cinepolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ - మియాపూర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
షా షహెన్‌షా - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ - కరీంనగర్
ఎస్2 ఎ/సి - వరంగల్

కిన్నెరసాని ఎ/సి - ఖమ్మం
మహేశ్వరి - మహబూబ్‌నగర్
పవన్ ఎ/సి - నిజామాబాద్
మహేశ్వరి - నారాయణ్‌పేట్
మయూరి - మంచిర్యాల
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
రంగా 70 ఎ/సి - వనపర్తి
శ్రీమాదవ్ ఎ/సి - ఐజా
రామకృష్ణ - నాగర్‌కర్నూల్
రాఘవేంద్ర ఎ/సి - మక్తల్

శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్
నర్తకి ఎ/సి - ఖమ్మం
కళాంజలి - ఇల్లందు
మమత - కరీంనగర్
బాలాజీ - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - కోదాడ
svc దేవి - జనగాం
జయశ్రీ - నర్సంపేట్
సుజన ఎ/సి - చిట్యాల
శ్రీనివాస - పెద్దపల్లి
అంజిరెడ్డి - చౌటుప్పల్
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అచ్చిరెడ్డి - హాలియా
వెంకటేశ్వర- జోగిపేట్
సాయిరాం - రామయంపేట్
శ్రీనివాస - హుజూర్‌నగర్
వెంకట్రామ - నేరేడుచర్ల
శ్రీనివాస - కడ్తాల్
కమల ఎ/సి - భైంసా
బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 5.00PM
PVR - మాదాపూర్ 5.10PM
PVR - పంజాగుట్ట 10.40PM
PVR - కూకట్‌పల్లి 12.45,10.30
Cinepolis - కూకట్‌పల్లి 2.00PM
Cinepolis - మల్కాజ్‌గిరి 2.05PM
Cinepolis - అత్తాపూర్ 4.00PM
- కోంపల్లి 4.00PM
ASIAN ఎ/సి - ఉప్పల్ 1.40
ఇసిఐఎల్ - 9.15PM
INOX - బంజారహిల్స్ 1.50PM
ASIAN - కూకట్‌పల్లి 1.10PM
ASIAN - అత్తాపూర్ 10.30
ASIAN - కాప్రా 1.10
- ఎల్‌బినగర్ 1.30
- మియాపూర్ 2.45PM
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN గీతా - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

లక్ష్మీకళా - మూసాపేట్ 2.30
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్
రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
భారతీయ - వర్ధన్నపేట్

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్

శ్రీనివాస ఎ/సి - వనపర్తి
బాబా - నారాయణ్‌పేట్
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
VRDRతిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్

సీతారామ ఎ/సి- సిద్దిపేట

రంగారెడ్డి

లక్ష్మి ఎ/సి - తాండూర్

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హారర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



ASIAN CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఫోరం - కూకట్‌పల్లి
PVR సెంట్రల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్ - మాదాపూర్
AMEERPET ఎ/సి - అమీర్‌పేట్
INOX జి.వి.కె. - బంజారాహిల్స్

రామకృష్ణ ఎ/సి - వరంగల్
శ్రీకృష్ణ 70 ఎ/సి - సత్తుపల్లి
రంగా 70 ఎ/సి - వనపర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా
మహేశ్వరి - మహబూబ్‌నగర్
లక్ష్మి 70 ఎ/సి - అచ్చంపేట్
తిరుమల ఎ/సి - ఉట్నూరు
రాఘవేంద్ర ఎ/సి - మక్తాల్
బాబా ఎ/సి - నారాయణ్‌పేట్
పవన్ ఎ/సి - నిజామాబాద్
మహేశ్వరి 70 ఎంఎం ఎ/సి - నారాయణ్‌ఖేడ్

SWARNA PRODUCTION - 7075702660, 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.45PM
PVR - మాదాపూర్ 8.10PM
PVR - బంజారాహిల్స్ 7.35PM
PVR - పంజాగుట్ట 1.30PM
PVR - కూకట్‌పల్లి 1.45,8.00
INOX - బంజారాహిల్స్ 2.30PM
INOX ఐనాక్స్ ఎ/సి - కాచిగూడ
AMEERPET - అమీర్‌పేట్ 8.00PM
SHAMEERPET - శామీర్‌పేట్ 7.00PM
Cinepolis - కూకట్‌పల్లి 5.50PM
Cinepolis - మల్కాజ్‌గిరి 2.50PM
Cinepolis - అత్తాపూర్ 5.15PM
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 12.00PM
Cine Planet - కోంపల్లి 4.50PM
- దిల్‌సుఖ్‌నగర్ 10.40PM
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN - ఉప్పల్ 1.20PM
CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN - అత్తాపూర్ 11.00AM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
- వరంగల్ 1.00,4.10

ఖాకీల్లో కలవరం

- ఒత్తిడి, మానసిక వేదనతో ఇబ్బందులు
- ఆర్థిక భారంతో ఆత్మహత్యలు
- మెడిటేషన్, యోగా, మెడిటేషన్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అవసరం : నిపుణులు
- చిన్న చిన్న కారణాతోనే ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం





(నల్లగొండ క్రైం)

నిన్న మొన్నటి వరకూ సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల ఆత్మహత్యలు రాష్ట్రాన్ని కుదిపేశాయి. చిన్న చిన్న కారణాలు, వివిధ రకాల ఒత్తిడులతో వాటిని అధిగమించలేక ఎంతో మంది పోలీసులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జిల్లాలో కూడా గతంలో పజ్జూరి రమేష్ అనే కానిస్టేబుల్ నేడు టి.శ్రీనివాసాచారి అనే కానిస్టేబుల్ వివిధ కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. వీరి ఆత్మహత్యలు ఖాకీల్లో కలవరం రేపుతున్నాయి. విధి ఒత్తిడితోపాటు మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మ హత్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. నిత్యం విధులతో సతమతమయ్యే పోలీస్ సిబ్బంది జీవిత పోరాటంలో చిన్న సంఘటనలు ఎదురైనా వాటిని అధిగమించడంలో ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. వీటన్నింటినీ అధిగమించాలంటే తప్పకుండా సిబ్బందికి మెడిటేషన్, యోగా అవసరమని పలువురు పేర్కొంటున్నారు.

ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులతోనే..

పోలీస్‌శాఖలో పనిచేస్తున్న సిబ్బందికి ఎంతో ధైర్యం, పట్టుదల ఉంటుంది. ఆ దిశగానే సిబ్బందికి శిక్షణ సమయంలో కూడా అధికారులు అదే తరహాలో తర్ఫీదు ఇస్తారు. ఏడాది పాటు శారీరక శిక్షణతోపాటు మానసికంగా కూడా ధృడంగా ఉండేందుకు నిపుణులైన వారి చేత తరగతులు ఏర్పాటు చేస్తారు. అయితే ప్రస్తుతం పోలీస్ సిబ్బంది వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. గ్రామీణ స్థాయి నుంచి కష్టపడి ఎంతో మంది పేద కుటుంబాలకు చెందిన వారు ఉద్యోగాలు సాధించి.. పోలీస్ శాఖలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే వీరితో పాటు ఉన్నత కుటుంబాలకు చెందిన వారు వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటనలున్నాయి. ఎక్కువగా విధి నిర్వహణలో ఒత్తిడితోపాటు మానసికంగా కుంగిపోయి ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.



సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అవసరం

ప్రస్తుత సమాజంలో పోలీస్ సిబ్బందికి ఒత్తిడిని అధిగమించేందుకు ప్రత్యేక శిక్షణ అవసరమని పలువురు పేర్కొంటున్నారు. పోలీస్‌శాఖలో విధులు నిర్వహించే ఉద్యోగులు సమయం అనేది లేకుండా ఎప్పుడు అవసరముంటే అప్పుడు విధుల్లోకి వెళ్లాల్సిన పరిస్థితి. ఈ విషయంలో ఉద్యోగులు కుటుంబం, పిల్లలతో గడిపే సమయం కూడా తక్కువగా ఉంటుంది. వీటికి తోడు నెల మొదటి తారీఖు రాగానే చీటిపాటలు, పిల్లల చదువులు, వివిధ ఆర్థిక కారణాలు కూడా తోడవుతున్నాయి. దీంతో ఎంతో మంది పోలీస్ సిబ్బంది ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భాలు అనేకం. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వీరికి మెడిటేషన్, యోగా తోపాటు ధైర్యంగా ఉండేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

విధుల ఒత్తిడిని అధిగమించాలి



పోలీస్ సిబ్బందికి విధుల ఒత్తిడి అధికంగా ఉంటుంది. ఈ సిబ్బంది విధి ఒత్తిడిని అధిగమించేందుకు కృషి చేయాలి. వీటికి తోడు ఆర్థి కంగా, శారీరకంగా ఇబ్బందులు ఎదురైనప్పుడు తట్టుకునే ధైర్యం పెంపొందించుకోవాలి. చిన్న విషయాలకు ఎక్కువగా టెన్షన్ పడకుండా శాంతియుతంగా ఉండేందుకు కృషి చేయాలి. ఒత్తిడి సమయాల్లో అవసరమైతే కౌన్సిలింగ్ సెంటర్లకు వెళ్లి వైద్యుల చేత కౌన్సిలింగ్ తీసుకోవాలి.

- డాక్టర్ సుబ్బారావు, మానసిక వైద్య నిపుణుడు

త్యాగానికి ప్రతీక బక్రీద్

సౌదీ అరేబియాలోని మహమ్మద్ హజ్రత్ ఇబ్రహీం అలేసలాంకు ముగ్గురు భార్యలు. బీబీ సారా, బీబీ హాజిరా, బీబీ ఖతర్‌లు. బీబీ హాజిరాకు కుమారుడు జన్మించాడు. అతడికి హజ్రత్ ఇస్మాయిల్ అలే సలాం అని నామకరణం చేశారు. వయస్సు మళ్లిన ఇబ్రహీం అలే సలాం మత ప్రచారం చేస్తుండేవాడు. అల్లా అంటే ఎనలేని భక్తి నమ్మకం. అల్లా కోసం ఎంతటి త్యాగం చేయడానికి వెనుకాడని భక్తి అతడిలో నరనరాన నిండుకుని ఉంటుంది.

రాజు కోసానికి...

ఇబ్రహీం అలేసలాం నిర్వహిస్తున్న మత ప్రచారంపై అప్పటి రాజు సమ్రుద్ హుస్సేన్ కోపోద్రిక్తుడయ్యాడు. వెంటనే మత ప్రచారాన్ని నిలిపివేయాలన్న రాజు ఆదేశాలను ఇబ్రహీం పాటించకుండా తన పని తాను చేసుకుంటూ వెళ్తున్నాడు. దీంతో ఆగ్రహించిన రాజు చర్యలకు ఉపక్ర మించాడు. ఇబ్రహీంను అంతం చేయాలని సైన్యాన్ని పంపించాడు. ఇబ్రహీం అలే సలాంను బంధించిన సైన్యం ఒకపెద్ద పర్వత ప్రాంతం నుంచి అగ్ని గుండంలో పడవేసింది. అల్లాకు అత్యంత ప్రీతి పాత్రుడైన ఇబ్రహీం పడగానే అగ్నిగుండం చల్లారిపోయింది. అంతేకాదు అగ్ని గుండం ప్రాంతమంతా పచ్చదనంతో నిండిపోయింది. అగ్ని గుండంలో మాడి మసిగా మారి పోయాడని భావించిన రాజుకు ఇబ్రహీం బ్రతికి ఉన్నాడని తెలుసుకుని దిగ్భ్రాంతి చెందాడు. తాను చేసినవి పొరపాట్లుగా భావించి పశ్చాత్తాపంతో ఇబ్రహీంను కరుణించమని వేడుకున్నాడు. అప్పటి నుంచి ఇబ్రహీంకు రాజు భక్తుడిగా మారి మత ప్రచారంలో పాలుపంచుకున్నాడు.



అల్లా పేరు చెబితే చాలు

అల్లా కోసం ఏదైనా చేయగల భక్తిపారవశ్యుడు ఇబ్రహీం. అల్లా పేరు చెబితే చాలు తన వద్ద ఏది ఉంటే అతిదానం చేసే గుణం ఇబ్రహీం అలేసలాం సొంతం. ఒకరోజు ఒక వ్యక్తి ఇబ్రహీం వద్దకు వచ్చి ఖురాన్ పఠనం చేస్తాడు. అల్లా మహాత్యాలు, భక్తులకు ఒసంగే దయాగుణాలను ఆ అజ్ఞాత వ్యక్తి వివరిస్తాడు. దీంతో భక్తి పారవశ్యుడైన ఇబ్రహీం తన వద్ద నున్న గొర్రెలు, మేకలను అతడికి దానం చేస్తాడు.

కుమారుడి కారడవిలో..

ఇబ్రహీం రెండో భార్య బీబీహాజీరా కుమారుడు హజ్రత్ ఇస్మాయిల్‌ను కారడవిలో విడిచిపెట్టాలని ఇబ్రహీంకు కలలో అల్లా కోరాడు. వెంటనే ఇబ్రహీం కారడవిలో చిన్నారి ఇస్మాయిల్ అలే సలాంను వదిలేసి ఇంటికి చేరుకుంటాడు. నెలల వయస్సులో ఉన్న ఇస్మాయిల్ కారడవిలో ఏడుస్తుండగా, మంచినీటి కోసం తల్లి హాజిరా చుట్టుపక్కల ఎంత వెతికిన లభించదు. ఇంకా ముందుకు వెళ్లి సఫా, మర్వా పర్వత ప్రాం తాల మధ్య పరుగెత్తుతుంది. అలా ఏడుసార్లు పరుగెత్తి అలసిపోయి ఖాళీ చేతులతో కుమారుడి వద్దకు చేరుకుంటుంది. దాహంతో ఇస్మాయిల్ తన కాళ్లను నేలకు కొడుతుండడంతో భూమిలో నుంచి ఒక్క ఉదటున నీరుపైకి వస్తుంది. ఆ నీటితో ఇస్మాయిల్ తన దాహన్ని తీర్చుకుంటాడు. నీరు రావడంతో ప్రజల నివాసానికి ఈ ప్రాంతం అనువుగా ఉంటుందని, ఇక్కడ నిర్మాణాలను చేయాలని అల్లా ఆదేశించారు. అల్లా ఆదేశాల మేరకు ఇబ్రహీం, తన కుమారుడు ఇస్మాయిల్, భార్య హాజిరాలతో కలిసి కాబాను నిర్మిస్తారు. కాగా, ఈ నెలలో హాజ్‌యాత్రకు వెళ్లే ముస్లింలకు సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మస్జిద్- ఉల్- హరామ్‌లో ఉన్న కాబా చుట్టు 7ప్రదక్షణలు చేసి మసీద్‌లో ప్రార్థనలు చేస్తారు. ఈ మశీద్ కాబా గృహం చుట్టూ ఉంది. ప్రపంచంలోని ముస్లి లందరూ కాబా వైపు తిరిగి నమాజు చేస్తారు. దీనినే ఖిబ్లా అని కూడా పిలుస్తారు.

ఏడుసార్లు పరుగెత్తుతారు

సఫా, మర్వా పర్వత ప్రాంతాల్లో హాజ్‌కు వెళ్లిన వారు నేటికీ ఏడు సార్లు పరు గెత్తుతారు. ఇస్మాయిల్ తల్లి బీబీ హాజిరా మంచి నీటి కోసం పరుగెత్తిన ప్రాంతానికి విశేషమైన ప్రాముఖ్యత, ప్రాధా న్యం ఉంది. అదే విధంగా ఇస్మాయిల్ దాహం తీర్చుటకు పుట్టిన నీరు నేటికీ ప్రవహి స్తూనే ఉంది. అందుకే హాజ్‌యాత్రకు వెళ్లే వివిధ దేశాల ముస్లింలు ఆ నీటిని తెచ్చి స్నేహితులు, బంధువులకు అందజేస్తారు. పవిత్రంగా భావించే ఆ నీటిని ఇళ్లలో చల్లు కుంటారు. దేవుడి గదుల్లో పెట్టుకుంటారు.



కుమారుడిని బలివ్వాలని..

ఇబ్రహీంకు అల్లా కలలో కనిపించి తన కుమారుడు ఇస్మాయిల్‌ను బలి ఇవ్వాలని కోరతాడు. అల్లా కోరికను తీర్చేందుకు ఇబ్రహీం నిర్ణ యించుకుంటాడు. ఈ విష యాన్ని ఇస్మాయిల్‌కు తండ్రి ఇబ్రహీం చెబుతాడు. అల్లా కోరిక, తండ్రి ఆదేశాలను పాటిస్తానని, ఇంతకంటే గొప్ప పుణ్యం మరొకటి లేదని ఇస్మాయిల్ చిరునవ్వుతో చెబు తాడు. ఇస్మాయిల్‌ను బలి ఇచ్చేందుకు మీనా మైదానం వైపు తీసు కెళ్తుండగా, ఒక దెయ్యం అల్లా కోరికను విఘాతం కల్పించేందుకు ప్రయత్నిస్తుంది. అలా మూడుసార్లు చేయగా, మూడుసార్లు ఆ దెయ్యాన్ని మూడు సార్లు రాళ్లతో కొట్టి తరిమేస్తాడు. అటు పిమ్మట మీనా మైదానానికి ఇస్మా యిల్‌ను తీసుకువెళ్లి మెడపై మూడు సార్లు కత్తితో కోసి బలిస్తాడు. వెంటనే ఆకాశం నుంచి ఉరు ములు, మెరుపులు వస్తాయి. ఇబ్రహీం... నీ కుమారుడు చనిపోలేదు. కుమారుడిని బలిచ్చే సమయంలో స్వర్గం నుంచి ఒక పొట్టేలును పంపించాను. ఆ పొట్టేలు మాత్రమే బలి జరిగింది. నీయొక్క భక్తికి మెచ్చాను. అని అల్లా అంటాడు. నేటి నుంచి ప్రతి సంవత్సరం జిల్ హజా మాసంలో 10వ తేదీన ముస్లిం లు జంతువులను బలివ్వాలని అల్లా ఆదేశించాడు. ఆ రోజు నుంచే బక్రీద్ పండుగ ప్రాంభమైంది. ఇబ్రహీం మూడుసార్లు దెయ్యాలను కొట్టిన విధంగా నేటికీ హాజ్ యాత్రికులు దెయ్యాలను మూడుసార్లు రాళ్లతో కొడుతుంటారు.

త్యాగానికి ప్రతికగా ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారు. సెప్టెంబర్ 2న బక్రీద్ వేడుకకు ముస్లింలు అన్ని ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రంజాన్ తరువాత అంతే పవిత్రంగా బావించే బక్రీద్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంది. అల్లాపై తండ్రికు ఉన్న భక్తి, అల్లా కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన కొడుకు. అంటే తండ్రీకొడుకుల భక్తి, త్యాగాల ఫలితమే 'ఈదుల్ జూహ(బక్రీద్). బక్రీదు పండుగపై 'ఆంధ్రజ్యోతి' కథనం...

● చౌటుప్పల్ టౌన్



అల్లాకు ప్రీతిపాత్రుడు

అల్లాకు ప్రీతిపాత్రుడైన హజ్రత్ ఇబ్రహీం అలే సలాం అన్ని పరీక్షల్లో నెగ్గాడు. దీంతో ఇబ్రహీంకు ఖలీలుల్లా అన్న బిరుదును అల్లా ఇచ్చాడు. ఖలీలుల్లా అనగా మంచి స్నేహి తుడు అని అర్థం. దీంతో ఆగకుండా ఇబ్రహీంకు పవిత్ర ఖురాన్‌లో స్థానం కల్పించాడు. ఖురాన్‌లో 114 సురహ (అధ్యాయాలు)లు ఉండగా, అందులో 25సురాహాల్లో 69సార్లు ఇబ్రహీం అలె సలాం పేరును ప్రస్తావించారు.

నెమరు వేసే జంతువుల బలి

బక్రీద్ రోజున ఈద్గాలో సామూహిక ధార్మిక ప్రార్థనలు చేసిన అనంతరం నెమరు వేసే జంతువులను బలి(ఖుర్బానీ)ఇస్తారు. బలి ఇచ్చిన మాంసాన్ని మూడు భాగాలు చేస్తారు. అందులో ఒక భాగం పేదలకు, రెండవ భాగం బంధువులకు, మూడో భాగం తమ కోసం వాడుకుంటారు.

మత్తులో చిత్తు

దేశానికి వెన్నుముకగా ఉండాల్సిన యువతరం గాడి తప్పుతోందన్న విషయాన్ని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. డ్రంకెన్ డ్రైవ్‌ను నియంత్రించేందుకు పోలీస్‌శాఖ చేపడుతున్న తనిఖీల్లో ఎక్కువగా యువకులే పట్టుబడుతుండడం ఇందుకు నిదర్శనం. తల్లిదండ్రుల అలవాట్లు, అభిరుచులు బాల్యం దశలో ప్రభావితమై ఎదిగే సమయంలో గాడితప్పి మత్తులో చిత్తవుతున్నారు. ఏటా సుమారు 12శాతం మంది యువత మద్యం సేవిస్తున్నట్లు తెలుస్తోంది. స్నేహితులతో సరదాగా మొదలైన అలవాటు వ్యాపకంగా మారి క్రమేపీ బానిసలవుతున్నారు. విందులు, వినోదాలు, స్నేహితుల కలయిక, సరదా సమయం యువతను తెలియకుండానే మత్తులోకి దింపుతోంది. ప్రస్తుతం మార్కెట్లో 4నుంచి 8శాతం వరకు అల్కాహాల్ కలిగిన పానీయాలు మార్కెట్లో లభిస్తుండగా, వీటినే యువత ఎక్కువగా ఇష్టపడుతోంది.

(మిర్యాలగూడ అర్బన్)



తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలి



డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో యువత పట్టుబడుతున్న మాట వాస్తవమే. టీనేజీ వయసులో ఆకర్షణ ఎక్కువ. మంచి, చెడు ఏదైనా త్వరగా అందిపుచ్చుకుంటారు. ఈ వయస్సులోకి వచ్చిన పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలి. యువత నడవడికపై ప్రత్యేక దృష్టిసారించి చెడు వ్యసనాలకు అలవాటైన స్నేహితులకు దూరంగా ఉంచాలి. డ్రంక్ అండ్ డ్రైవ్ నియంత్రణకు పోలీస్‌శాఖ తనిఖీలను ముమ్మరం చేశాం. డివిజన్ వ్యాప్తంగా గతనెలాఖరు వరకు 2,316 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, 810మంది యువకులే.

- సురభి రాంగోపాల్‌రావు, డీఎస్పీ, మిర్యాలగూడ

మద్యానికి దగ్గరవుతున్న యువత

కూల్‌డ్రింగ్‌తో మొదలై.. మద్యం బాటిల్ పట్టుకునే స్థాయికి యువత ఎదిగింది. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణ మవుతన్నారు. గత మూడేళ్లుగా పరిశీలిస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మద్యం అలవాటుకు దగ్గరై తనిఖీల్లో పట్టుబడుతున్న యువత శాతం గణనీయంగా పెరిగింది. వీరిలో 17నుంచి 30ఏళ్ల లోపు వయసు కలిగిన యువత అధికం. ఈ విషయం కుటుంబ వ్యవస్థను ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలోని అన్ని మద్యం విక్రయ కేంద్రాల్లో 17నుంచి 21ఏళ్ల లోపు వారికి మద్యం విక్రయాలు జరపబోమంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. దీనిపై వ్యవస్థీకృతమైన పట్టింపులేకపోవడంతో కొన్నిచోట్ల మద్యం విక్రయాలు సాఫీగా జరుగుతూనే ఉన్నాయి. మరోవైపు పల్లె, పట్టణం అనే తేడా లేకుండా పుట్టగొడుగుల్లా విస్తరించిన బెల్ట్‌షాపులు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. జిల్లాలో జరుగుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 21ఏళ్లలోపు చిన్నారులు పట్టుబడ్డ సంఘటనలు సైతం అనేకం. ఇలాంటి సమయాల్లో పోలీసులు కేసు నమోదు చేయకుండా తల్లిదండ్రులను స్టేషన్‌కు రప్పించి.. కౌన్సిలింగ్ ఇచ్చి పంపిస్తున్నారు. ఈ ఏడాది జూలై మాసాంతం వరకు నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల పరిధిలో చేపట్టిన తనిఖీల్లో 21,805కేసులు నమోదుకాగా, అందులో 7,631మంది యువకులే ఉండడం గమనార్హం. మద్యం సేవించే యువత సంఖ్య నానాటికీ పెరుగుతున్న కేసులు సమాజాన్ని ఆలోచనలో పడవేస్తున్నాయి. దీనికి మితిమీరిన స్నేహాలు, తల్లిదండ్రుల్లో సన్నగిల్లుతున్న పర్యవేక్షణ ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. మత్తుకు బానిసైన యువత ఈజీ మనీకోసం వెంపర్లాడుతూ అడ్డదారులు తొక్కుతోంది.

పట్టేస్తున్న బ్రీత్ ఎనలైజర్లు

రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న డ్రంక్‌అండ్‌డ్రైవ్‌ను నియంత్రణకు చర్యలను కఠినతరం చేశారు. బ్రీత్ ఎనలైజర్ల సహాయంతో బ్లడ్ అల్కాహాల్ కన్సల్‌టేషన్ (బీఏసీ)ను పరీక్షిస్తున్నారు. అల్కాహాల్ సాధారణ స్థితి 30శాతం మేరకే ఉండాలి. మద్యం సేవించిన సమయాల్లో బీఏసీ తేడాను బ్రీత్ ఎనలైజర్లు గుర్తించి మద్యం మత్తులో వాహనాలు నడుపే వారిని పట్టేస్తున్నాయి. నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని 89 పోలీస్‌స్టేషన్ల పరిధిలో బ్రీత్ ఎనలైజర్లను విరివిగా ఉపయోగిస్తూ.. కేసులు పెట్టి మత్తు వదిలిస్తున్నారు. 2016లో ప్రధాన నగరాలు, పట్టణాల్లో జరిగిన పలు రోడ్డు ప్రమాదాలకు డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రధాన కారణమని పలు నివేదికలు తేల్చాయి. దీంతో మేల్కొన్న పోలీస్‌శాఖ 2015 కంటే భిన్నంగా వ్యవహరిస్తూ.. బ్రీత్ ఎనలైజర్లకు పనిచెప్పింది. ప్రతి పోలీస్‌స్టేషనకు నెల వారీ టార్గెట్ విధించి.. తనిఖీలను విస్తృతపరిచి అనునిత్యం కొనసాగిస్తున్నారు.



శిక్షలు కఠినతరం

డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్మూలనకు న్యాయస్థానాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయి. పోలీస్ తనిఖీల్లో పట్టుబడ్డ వారిపై మోటర్‌వాహన చట్టం లోని సెక్షన్ 185 కింద కేసులు నమోదు చేస్తున్నారు. మొదటిసారిగా పట్టుబడ్డ వారికి రూ.500నుంచి రూ.2వేల వరకు జరిమానా విధిస్తుండగా, అల్కాహాల్ పర్సంటేజీ ఆధారంగా 3రోజుల నుంచి నెల రోజుల వరకు న్యాయస్థానం జైలుశిక్ష విధిస్తోంది. ఎక్కువ పర్యాయాలు పట్టుబడితే రూ.3వేల జరిమానతోపాటు గరిష్టంగా రెండేళ్ల జైలుశిక్ష పడే అవకాశం ఉంటుందని న్యాయవాదుల చెబుతున్నారు.



- మద్యానికి బానిసలవుతున్న యువత
- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో వారే అధికం
- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న కేసులు

‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత ఎవరు?

1. ‘ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) మాడ్రిడ్(స్పెయిన్)
బి) కౌలాలంపూర్(మలేషియా)
సి) గ్లాస్గో(బ్రిటన్) డి) రోమ్(ఇటలీ)

2. చైనా ఆటగాడు లిన్‌డాన్‌ను ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) చెన్‌లాంగ్(చైనా) బి) లీ చోంగ్ వి(మలేషియా)
సి) కిదాంబి శ్రీకాంత్(ఇండియా)
డి) విక్టర్ అక్సెల్‌సన్(డెన్మార్క్)

3. పి.వి.సింధుని ఓడించి ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్-2017 మహిళల సింగిల్స్ విజేతగా నిలిచింది?
ఎ) సైనా నెహ్వాల్(ఇండియా)
బి) నోజోమి ఒకుహర(జపాన్)
సి) ఇంతియాన్ రచనోక్(థాయ్‌లాండ్)
డి) కరోలినా మారిన్(స్పెయిన్)

4. ప్రపంచ బాక్సింగ్ చరిత్రలోనే 50 మ్యాచ్‌లను అజేయంగా గెలిచిన ఏకైక ఆటగాడు?
ఎ) ఫ్లాయిడ్ మెవెదర్(అమెరికా)
బి) ఏకియోవ్(ఫిలిప్పీన్స్)
సి) కానర్ మెక్‌గ్రెగర్(ఐర్లాండ్)
డి) రాకీ మార్సియానో(అమెరికా)

5. ఇటీవల అమెరికాలోని టెక్సాస్, హ్యూస్టన్ నగరాల్లో వరదలకి కారణమైన హరికేన్?
ఎ) హార్వే బి) చార్లీ సి) కోర్సస్ డి) కార్లా

6. భారత సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయ మూర్తిగా ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) జస్టిస్ అబ్దుల్ నజీర్ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ ఉదయ్ లలిత్ డి) జస్టిస్ నారిమన్

7. ఈశాన్య రాష్ట్రాల చరిత్రలోనే తొలిసారి 100 శాతం కంప్యూటర్ అక్షరాస్యత సాధించిన ‘నంగ్‌తాంగ్ తంపక్’ గ్రామం ఏ రాష్ట్రంలోనిది?
ఎ) మేఘాలయ బి) అరుణాచల్‌ప్రదేశ్
సి) అసోం డి) మణిపూర్

8. తొలి ఎకో పార్కును జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ఏ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది?
ఎ) కుప్వారా బి) కథువా సి) కార్గిల్ డి) రాజౌరి

9. అండర్-17 దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ (SAFF) చాంపియన్‌షిప్-2017 విజేత?
ఎ) ఇండియా బి) నేపాల్
సి) ఆఫ్ఘనిస్థాన్ డి) బంగ్లాదేశ్



10. రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ రఘురాం రాజన్ ఇటీవల రచించిన పుస్తకం?
ఎ) మై మెమొరీస్
బి) ఐ డూ వాట్ ఐ డూ
సి) హాఫ్ లయన్ డి) ఎమర్జింగ్ ఇండియా

11. జాతీయ క్రీడా దినోత్సవం?
ఎ) ఆగస్టు 28 బి) ఆగస్టు 29
సి) సెప్టెంబరు 1 డి) ఆగస్టు 30

12. ఇటీవల మరణించిన టోని డెబ్రమ్‌కి సంబంధించి సరైనది?
ఎ) మార్షల్ ఐలాండ్స్‌కి చెందిన వ్యక్తి
బి) 2015లో రైట్ లైవ్లీ హుడ్ అవార్డు గ్రహీత
సి) పారిస్ పర్యావరణ ఒప్పందానికి మూలపురుషుడు
డి) పైవన్నీ

13. 101 ఏళ్ల వయసులో ఇటీవల మరణించిన రామనంద సేన్ గుప్తా ఎవరు?
ఎ) సాహితీవేత్త బి) సినిమాటోగ్రాఫర్
సి) మాజీ హాకీ క్రీడాకారుడు డి) టీవీ వ్యాఖ్యాత

14. ఇటీవల భారత్‌లో పర్యటించిన నేపాల్ ప్రధాని?
ఎ) ఖడ్గప్రసాద్ శర్మ ఓలి బి) పుష్పకుమార్ దహల్
సి) షేర్ బహదూర్ దేవ్‌బా డి) రాంభరణ్ యాదవ్

15. ఫోర్బ్స్ పత్రిక-2017కి గాను ప్రకటించిన ఆసియాలో అత్యంత ధనవంతుల జాబితాలో తొలిస్థానం పొందింది?
ఎ) ముకేశ్ అంబానీ బి) జాక్ మా
సి) తదాషి యనాయ్
డి) అల్ వలీద్ బిన్ తూల్



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. దేశ చరిత్రలోనే తొలిసారి నేషనల్ స్పోర్ట్స్ మ్యూజియాన్ని ఇటీవల ఏ నగరంలో స్థాపించారు?
ఎ) ముంబై బి) న్యూఢిల్లీ
సి) బెంగళూరు డి) చెన్నై

17. ఇన్ఫోసిస్ నూతన చైర్మన్?
ఎ) విశాల్ సిక్కా బి) సంజయ్ భంగర్
సి) నందన్ నీలేకని డి) ఇంద్రానూయి

18. ‘గోప్యత పరిమితులతో కూడిన ప్రాథమిక హక్కు’గా తొమ్మిది మంది న్యాయమూర్తులున్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పునిచ్చింది. ఈ ధర్మాసనంలో లేనివారు?
ఎ) జగదీష్‌సింగ్ ఖేహర్, ఎస్.ఎ.బాబ్డే, ఆర్.కె.అగర్వాల్
బి) నారిమన్, ఎ.ఎం.సప్రే, డి.వై.చంద్రచూడ్
సి) మదన్.బి.లోకూర్, ఎన్.వి.రమణ, రణ్‌బీర్‌సింగ్
డి) ఎస్.కె.కౌల్, అబ్దుల్ నజీర్, చలమేశ్వర్

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

19. ఇటీవల ఏ ఇండియన్ కోస్ట్‌గార్డ్ నౌకను విధుల నుంచి తొలగించారు?
ఎ) ఐసిజిఎస్ వరుణ బి) ఐసిజిఎస్ రాజధాని
సి) ఐసిజిఎస్ సామ్రాట్ డి) ఐసిజిఎస్ జిజాబాయి

20. దేశంలో అంతర్గత రవాణా కోసం భారతీయ ఎయిర్‌లైనర్ ‘విస్తారా’తో అవగాహన ఒప్పందం కుదుర్చుకొన్న అంతర్జాతీయ ఎయిర్‌లైన్స్?
ఎ) ఖతార్ ఎయిర్‌లైన్స్(ఖతార్)
బి) కొరెండన్ డచ్ ఎయిర్‌లైన్స్(నెదర్లాండ్)
సి) బ్లూబర్డ్ ఎయిర్‌వేస్(గ్రీస్)
డి) ఎయిర్ కోర్సికా(ఫ్రాన్స్)

21. రైల్వే బోర్డు నూతన చైర్మన్?
ఎ) సుధా మిశ్రా బి) అతులేష్ జిందాల్
సి) స్మృతి నారాయణ్ కాకరే డి) అశ్వని లోహని

22. ఒడిశా ప్రభుత్వం అందించే ‘బిజూపట్నాయక్ అవార్డు ఫర్ సైంటిఫిక్ ఎక్సలెన్స్’ని 2016కి గాను పొందింది?
ఎ) ప్రొఫెసర్ సి.ఎన్.ఆర్.రావు
బి) ప్రొఫెసర్ దిగంబర్ బెహెరా
సి) ప్రొఫెసర్ మన్నెల్లి లక్ష్మీకాంతం
డి) డాక్టర్ ఎ.మోహన్‌రావు

23. తమిళనాడు నూతన ఉపముఖ్యమంత్రి?
ఎ) టి.వి.దినకరన్ బి) ఒ.పన్నీర్ సెల్వం
సి) జయరామన్ డి) ముత్తుస్వామి

24. కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విద్యార్థుల కోసం ఉద్దేశించిన ‘స్వస్థ్ బచ్చే స్వస్థ్ భారత్’ని కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఎక్కడ ప్రారంభించాడు?
ఎ) కొచ్చి(కేరళ) బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) పట్నా(బీహార్) డి) మజోలి(అసోం)

25. ధర్మేంద్ర కుమార్ ఏ సంస్థకు డైరెక్టర్ జనరల్‌గా ఎంపికయ్యారు?
ఎ) బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్(బిఎస్‌ఎఫ్)
బి) రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్(ఆర్‌పిఎఫ్)
సి) సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్‌ఎఫ్)
డి) ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్(ఐటిబిపి)

26. ఇటీవల సైన్యంలో చేరిన LR-SAM క్షిపణి ప్రత్యేకతలు?
ఎ) భారత్ - ఇజ్రాయెల్ సంయుక్త క్షిపణి
బి) ఉపరితలం నుంచి గగనతలం ప్రయోగిస్తారు
సి) 2017 ఆగస్టులో నేవీలో ప్రవేశపెట్టారు
డి) పైవన్నీ

27. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను(e-waste) పాఠశాలల నుంచి తొలగించడానికి ప్రత్యేక కార్యాచరణను ప్రకటించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) కేరళ సి) మధ్యప్రదేశ్ డి) గుజరాత్

28. జన్యు పరివర్తన పంటలపై ఇటీవల సూచనలు చేసిన పార్లమెంటరీ కమిటీకి నేతృత్వం వహించింది?
ఎ) రేణుకా చౌదరి బి) శంతను కుమార్
సి) ముకుల్ ముద్గల్
డి) టి.వి.ఎస్.ఎన్ ప్రసాద్

29. లింగ సమానత్వం కోసం ‘జండర్’ ప్రస్తావన లేకుండా పాస్‌పోర్టులు జారీ చేయాలని నిర్ణయించిన దేశం?
ఎ) మెక్సికో బి) నెదర్లాండ్స్
సి) పోర్చుగల్ డి) కెనడా

30. భారత విదేశీ వ్యవహారాల మంత్రి సుష్మాస్వరాజ్ తొలి ‘విదేశీభవన్’ను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ముంబై బి) అహ్మదాబాద్
సి) చెన్నై డి) బెంగళూరు

31. ఆర్మీ నియామకాల్లో స్వలింగ సంపర్కులకు నిషేధం విధిస్తూ ఆగస్టు 25న ఉత్తర్వులు జారీ చేసిన దేశం?
ఎ) ఐర్లాండ్ బి) నైజీరియా సి) ఫ్రాన్స్ డి) అమెరికా



32. స్వలింగ సంపర్కుల కోసం తొలిసారిగా గురుగ్రాం (హర్యానా)లో నిర్వహించిన ‘మిస్ ట్రాన్స్‌క్వీన్-2017’ విజేత?
ఎ) నటాషా బి) తొలాయ్
సి) రవీణ డి) లటిసియ

33. ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ 2016 గణాంకాల ప్రకారం అతి తక్కువ పర్యాటకులు సందర్శించిన దేశం?
ఎ) ఫిజి బి) నేరు సి) ఆఫ్ఘనిస్థాన్ డి) తువాలు

34. 2017 ఆగస్టు 31న నిర్వహించనున్న హిందూ మహాసముద్ర దేశాల సమావేశానికి ఆతిథ్యం ఇస్తున్న నగరం?
ఎ) సింగపూర్ సిటీ బి) కొలంబో
సి) బ్యాంకాక్ డి) న్యూఢిల్లీ

35. నేపాల్ - భారత్ మధ్య ఏ నదిపై వంతెన నిర్మాణానికి భారత్ ఆమోదం తెలిపింది?
ఎ) మోచి నది బి) తమూర్ నది
సి) అరుణ్ నది డి) కనకయ్ నది

36. షాంఘై కేంద్రంగా బ్రిక్స్ దేశాలు ఏర్పాటు చేసిన న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ తన తొలి ప్రాంతీయ కార్యాలయాన్ని ఎక్కడ ఏర్పాటు చేసింది?
ఎ) ఫోర్టలెజా(బ్రెజిల్) బి) సోచి(రష్యా)
సి) హంగ్జౌ(చైనా)
డి) జొహన్నెస్‌బర్గ్(దక్షిణాఫ్రికా)

37. 2017 ఆగస్టు 26న కేంద్రం ఏ దేశం నుంచి బంగారం, వెండి దిగుమతులను పూర్తిగా నిషేధించింది?
ఎ) జపాన్ బి) దక్షిణాఫ్రికా
సి) దక్షిణ కొరియా డి) కజకిస్థాన్

38. బెల్జియం గ్రాండ్‌ప్రి-2017 ఫార్ములావన్ విజేత?
ఎ) సెబాస్టియన్ వెటెల్ బి) లూయిస్ హామిల్టన్
సి) డేనియల్ రికార్డో డి) నికో రోజ్‌బర్గ్

39. ‘జాఠ్’లను ఒబిసి జాబితాలో చేర్చి ఇటీవల ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. 2017 అక్టోబరులో భారత్-అమెరికా సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) సూర్యకిరణ్ బి) యుద్ధ అభ్యాస్
సి) ఏకువీరన్ డి) వజ్ర

సమాధానాలు

1) సి	7) డి	13) బి	20) ఎ	27) బి	34) బి
2) డి	8) డి	14) సి	21) డి	28) ఎ	35) ఎ
3) బి	9) ఎ	15) బి	22) బి	29) డి	36) డి
4) ఎ	10) బి	16) బి	23) బి	30) ఎ	37) సి
5) ఎ	11) బి	17) సి	24) ఎ	31) డి	38) బి
6) బి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) డి
		19) ఎ	26) డి	33) డి	40) బి

JOBS ఉద్యోగాలు

ఎఎస్‌ఆర్‌బి

అగ్రికల్చరల్ సైంటిస్ట్స్ రిక్రూట్‌మెంట్ బోర్డ్(ఎఎస్‌ఆర్‌బి)- ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ సహకారంతో **స్టెనోగ్రాఫర్ గ్రేడ్ 3, లోయర్ డివిజన్ క్లర్క్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టుల వారీ ఖాళీలు: స్టెనోగ్రాఫర్ 95, క్లర్క్ 78
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణత + స్టెనోగ్రఫీ పరిజ్ఞానం + టైపింగ్ నాలెడ్జ్ ఉండాలి.
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్టెనో అభ్యర్థులకు ప్రొఫెషనల్ ఎఫిషియెన్సీ టెస్ట్ కింద నిమిషానికి 80 పదాల వేగంతో 10 నిమిషాల డిక్టేషన్ టెస్ట్ ఉంటుంది. అభ్యర్థులు ఇంగ్లీష్ మేటర్‌ను 50 నిమిషాల్లో, హిందీ మేటర్‌ను 65 నిమిషాల్లో కంప్యూటర్‌మీద ట్రాన్‌స్క్రైబ్ చేయాలి. క్లర్క్ పోస్టుకు కంప్యూటర్ మీద నిముషానికి 35 ఇంగ్లీష్ పదాలు/ 30 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
అడ్మిషన్ సర్టిఫికెట్ డౌన్‌లోడింగ్: అక్టోబరు 14
సిబిటి నిర్వహించే తేదీ: అక్టోబరు 29
దరఖాస్తు ఫీజు: రూ.200(ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఎక్స్ సర్వీస్‌మన్/ మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.asrb.org.in, www.icar.org.in

ఐఐఐటి

చిత్తూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటి)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
ఆఫీసర్ - ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + 10 నుంచి 12 ఏళ్ల అనుభవం ఉండాలి. ఎక్స్ సర్వీస్‌మన్‌కు ప్రాధాన్యం ఉంటుంది.
గర్ల్స్ & బోయ్స్ హాస్టల్ - కేర్ టేకర్స్ & సూపర్‌వైజర్స్
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణత + తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం + కనీసం రెండు నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి
ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ ఫర్ గర్ల్స్
అర్హత: ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ + బాలికలకు స్పోర్ట్స్ & ఫిజికల్ యాక్టివిటీస్ నిర్వహించడంలో కనీసం 5 నుంచి 7 ఏళ్ల అనుభవం ఉండాలి.
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి
ఇమెయిల్: recruitment@iiits.in
వెబ్‌సైట్: www.iiits.ac.in

ఎన్‌టిపిసి

ఎన్టిపిసి లిమిటెడ్ ఆధ్వర్యంలోని రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్- **మెడికల్ కన్సల్టెంట్స్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 5
పోస్టులు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ 2, స్పెషలిస్ట్స్ (సర్జరీ 1, ఇఎన్‌టి 1, ఆరోపెడిక్స్ 1)
కాంట్రాక్ట్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత - వేతనం: సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసినవారికి నెలకు రూ.75,000; ఎంబిబిఎస్ + సంబంధిత విభాగంలో పీజీ డిప్లొమా పూర్తి చేసినవారికి నెలకు రూ.63,000; ఎంబిబిఎస్ (జిడిఎంఒ) ఉత్తీర్ణులైనవారికి నెలకు రూ.53,000 చెల్లిస్తారు.
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 13న
వేదిక: Dhanwantari Hospital, NTPC Ltd, Jyothinagar(PO), Railway Station: Ramagundam, Bus Station: Godavarikhani, Dt. Peddapalli
ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తును ఇమెయిల్‌కు పంపుకోవాలి.
ఇ-మెయిల్: adhocrstps@ntpc.co.in

నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?

ద్రవ పదార్థాలు

1. ద్రవ ప్రియ కొల్లాయిడ్‌కు ఉదాహరణ?
ఎ) పాలు బి) బంక సి) పొగమంచు డి) రక్తం
2. జెల్ తయారీలో ఉపయోగించే సూత్రం?
ఎ) సస్పెన్షన్ బి) సినారసిస్
సి) స్టెనోసిస్ డి) అస్మోసిస్
3. కొల్లాయిడ్ సోల్ అంటే?
ఎ) నిజ ద్రావణం బి) అవలంభన ద్రావణం
సి) విజాతి సోల్ డి) సజాతి సోల్
4. పొగమంచు కొల్లాయిడ్ విధానం?
ఎ) గాలిలో విస్తరించిన ద్రావణం
బి) గాలిలో విస్తరించిన గాలి
సి) గాలిలో విస్తరించిన ఘనం
డి) ద్రావణంలో విస్తరించిన ఘనం
5. ఫొటో కెమికల్ స్మాగ్ దేని ఉత్పత్తి?
ఎ) పెరాక్సైడ్ నైట్రేట్ బి) కార్బన్ మోనాక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్ డి) ఓజోన్
6. నీలి మందును ఏ పరిశ్రమలో ఉపయోగిస్తారు?
ఎ) ఆహార తయారీ
బి) సుగంధలేపన సి) రంగు తయారీలో
డి) ఫార్మాస్యూటికల్
7. వర్షం నీటి కన్నా నదీ జలాలు కఠినంగా ఎందుకుంటాయి?
ఎ) నది ఎల్లప్పుడూ ప్రవహిస్తుంది
బి) నది సోడియం క్లోరైడ్‌ను కలిగి ఉంటుంది
సి) నది కాల్షియం, మెగ్నీషియం లవణాలను కలిగి ఉంటుంది డి) పైవన్నీ
8. పేపర్ మీద వేలిముద్రలను కనగొనడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) సిల్వర్ నైట్రేట్ బి) నిక్‌హైడ్రిన్
సి) యూనివర్సల్ గ్రేపొడర్ డి) ఏదీకాదు
9. ఇంజక్షన్‌ను స్టెరిలైజేషన్ చేయడానికి ఉపయోగించే పద్ధతి?
ఎ) ఆల్కహాల్‌లో కొద్దిసేపు నిల్వ ఉంచాలి
బి) నీటిలో వేడి చేయాలి
సి) ప్రెషర్ కుక్కర్‌లో వేడి చేయాలి డి) ఏదీకాదు
10. కింది వాటిలో నీటి శుద్ధ స్థితి ఏది?
ఎ) వర్షం నీరు బి) బావి నీరు
సి) కుళాయి నీరు డి) స్వేదన జలం
11. నీటిలోని ఆక్సిజన్ ఎన్ని Mg/liter కన్నా తక్కువ ఉండరాదు?
ఎ) 4 బి) 2 సి) 5 డి) 2
12. నూనె కలిపిన కాస్టిక్ సోడా ద్రావణాన్ని వేడి చేయగా వచ్చే పదార్థాన్ని దేని తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) ఇంధనం బి) ఎరువులు
సి) సబ్బులు డి) ప్లాస్టిక్
13. ప్రభుత్వం సరఫరా చేసే నీటిని సాధారణంగా శుద్ధి చేసే పద్ధతి?
ఎ) క్లోరినేషన్ బి) అంశిక స్వేదనం
సి) వడపోత డి) డికాంటేషన్
14. చక్కెర కిణ్వన ప్రక్రియలో ఏర్పడే ప్రధాన ద్రవం?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథేన్ డి) బ్యూటేన్
15. రాకెట్ ఇంధనాన్ని మండించడానికి ఉపయోగించే ద్రవం?
ఎ) లెడ్ ఫెరాక్సైడ్ బి) మెగ్నీషియం ఆక్సైడ్
సి) అమ్మోనియం పర్‌క్లోరేట్
డి) పొటాషియం క్లోరేట్
16. మంచు ముక్కలు గాలిలో కన్నా నీటిలో త్వరగా కరగడానికి కారణం?
ఎ) నీరు గాలి కన్నా ఎక్కువ బరువైనది
బి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో తక్కువ
సి) నీరు, మంచు సంఘటనం సమానం
డి) ఉష్ణశక్తి గాలిలో కన్నా నీటిలో ఎక్కువ
17. ఆర్ద్రతను కొలిచే పరికరం?
ఎ) థర్మామీటర్ బి) హైడ్రోమీటర్
సి) హైగ్రోమీటర్ డి) బారోమీటర్
18. చల్లని నీటిలో పూర్తిగా రూపాంతరం చెందనిది?
ఎ) బెంజోయికామ్లం బి) చక్కెర
సి) వంటసోడా డి) కాస్టిక్‌సోడా
19. పెట్రోల్ వల్ల కలిగే మంటలను ఆర్పేందుకు నీటిని ఉపయోగించరు ఎందుకు?
ఎ) నీటి చల్లదనం కన్నా మంటలు అధికంగా ఉంటాయి
బి) నీరు, పెట్రోల్ రసాయనికంగా చర్య జరుగుతుంది
సి) నీరు, పెట్రోల్ ఒకదానితో ఒకటి కలిసిపోయి పై పొరలోని పెట్రోల్ మండుతుంది
డి) ఏదీకాదు
20. నీరు మరిగే స్థానం?
ఎ) ఎల్లప్పుడూ 100°C
బి) వాతావరణ పీడనంపై ఆధారపడి ఉంటుంది
సి) సాపేక్ష ఆర్ద్రతపై ఆధారపడుతుంది
డి) సాంద్రతపై ఆధారపడుతుంది
21. వాతావరణం కలిగి ఉండే నీటిఆవిరి పరిమాణం కింది వాటిలో దేనిపై ఆధారపడుతుంది?
ఎ) ఉష్ణోగ్రత పెరిగితే నీటి పరిమాణం పెరుగుతూ ఉంటుంది
బి) ఉష్ణోగ్రత తగ్గితే ఆవిరి పరిమాణం తగ్గుతుంది
సి) ఉష్ణోగ్రతపై ఆధారపడదు డి) ఏదీకాదు



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

(29 బి కొనసాగింపు) ... చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

22. శరీరంపై మరుగుతున్న నీరు పడినప్పుడు కంటే వేడి నీటి ఆవిరి వల్ల ఎక్కువ బొబ్బలు ఎందుకు వస్తాయి?
ఎ) నీటి ఆవిరి శరీరంలోకి తొందరగా చొచ్చుకొని పోతుంది
బి) నీటి ఆవిరి అధిక ఉష్ణోగ్రతలను కలిగి ఉంటుంది
సి) నీటి ఆవిరికి వేడి నీటి కంటే శక్తి అధికం
డి) నీటి ఆవిరి అధిక పీడనాన్ని కలిగి ఉంటుంది
23. అరచేతిలో 'ఈథర్' ద్రావణం పోసినప్పుడు చల్లగా ఉండటానికి కారణం?
ఎ) ఈథర్ చల్లని ద్రావణం కనుక
బి) భాష్పీభవనం చెందుతుంది
సి) స్వేద రంధ్రాలను చేరుతుంది
డి) అరచేతిలో కందెనగా మారడం వల్ల
24. ఒక వ్యక్తి సముద్రపు నీటిలోకి ప్రవేశించగానే చల్లదనం పొందిన భావనకు గురవుతాడు. ఎందుకు?
ఎ) ఉష్ణ సంవహన ప్రవాహాలు
బి) శరీరంలో ఉష్ణ లవణాలు పేరుకుపోవడం
సి) దేహంపై నీరు భాష్పీభవనం వల్ల
డి) భూమికి, సముద్ర నీటికి మధ్య ఉష్ణోగ్రతల భేదం
25. థర్మో ఫ్లాస్క్‌లో చల్లని లేదా వేడి ద్రవాలు చాలాసేపటి వరకు అలాగే ఉండటానికి కారణం?
ఎ) థర్మో ఫ్లాస్క్‌లో రెండుగోడల నిర్మాణాలు అధమ ఉష్ణ వాహకంగా పనిచేస్తాయి
బి) ఈ రెండు గోడల నిర్మాణాలకు లోపలి భాగం సిల్వర్ పూత ఉంటుంది
సి) రెండు గోడల నిర్మాణాల మధ్య శూన్య ప్రదేశం ఉంటుంది డి) బి, సి
26. ఒక నదిలో ప్రయాణిస్తున్న నౌక సముద్రానికి చేరిన వెంటనే...
ఎ) కొద్దిగా పైకి లేస్తుంది
బి) కొద్దిగా మునుగుతుంది
సి) అదేవిధంగా కొనసాగుతుంది డి) ఏదీకాదు
27. సముద్రపు సాంద్రత దేనిలో పెరుగుతుంది?
ఎ) సముద్రపు లోతు, లవణీయత తగ్గుతూ ఉంటే
బి) సముద్రపు లోతు, లవణీయత పెరుగుతూ ఉంటే
సి) సముద్రపు లోతు పెరిగి లవణీయత తగ్గుతూ ఉంటే
డి) లవణీయత, సముద్రపు లోతు పెరుగుతూ ఉంటే
28. కింది ద్రవాల్లో ఉత్తమ ఉష్ణవాహకం ఏది?
ఎ) నీరు బి) పాదరసం సి) ఈథర్ డి) ఆల్కహాల్
29. ఘనీభవించిన సరస్సులో చేపలు జీవించి ఉండటానికి కారణం?
ఎ) చేపల రక్తం వేడిగా ఉంటుంది
బి) మంచు కింద భాగంలోని నీరు ఘనీభవనం చెందదు
సి) మంచు ఒక మంచి ఉష్ణవాహకం
డి) ఏదీకాదు
30. రెండు పాదరస బిందువులను కలపగా ఒక పెద్ద బిందువుగా మారడానికి కారణం?
ఎ) కనిష్ఠ ఘనపరిమాణం
బి) గరిష్ఠ తలతన్యత
సి) కనిష్ఠ తలతన్యత వైశాల్యం
డి) గరిష్ఠ ఘనపరిమాణం
31. ఘనీభవించిన సరస్సు పైభాగంలో -15°C ఉష్ణోగ్రత ఉంటే కింది పొరల్లో ఉండే ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 0°C బి) 4°C సి) -15°C డి) -7.5°C
32. శీతల ప్రదేశాల్లో ఉపయోగించే థర్మామీటర్‌లో పాదరసం కన్నా ఆల్కహాల్ ద్రావణాన్ని తీసుకోవడానికి కారణం?
ఎ) ఆల్కహాల్ ఉత్తమ ఉష్ణవాహనం
బి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం తక్కువ
సి) ఆల్కహాల్ ఘనీభవన స్థానం ఎక్కువ
డి) ఏదీకాదు
33. 97% సముద్రపు నీరు, 3% శుద్ధమైన నీరు ఉండే లవణం?
ఎ) జలావరణం బి) స్ట్రాటో ఆవరణం
సి) శిలావరణం డి) వాతావరణం
34. నీరు అనేది ఒక?
ఎ) ఒక మూలకం బి) ఒక ద్రవం
సి) ఒక మిశ్రమం డి) ఒక సంయోగ పదార్థం
35. నీటిలో ఆక్సిజన్ ఎంత శాతం ఉంటుంది?
ఎ) 86% బి) 96% సి) 21% డి) 100%
36. చెమట ఎక్కువగా పట్టేస్థితి?
ఎ) వేడి అధికంగా ఉండి, గాలిలో తేమ ఉండటం
బి) వేడి అధికంగా ఉండి గాలి పొడిగా ఉండటం
సి) వేడి తక్కువగా ఉండి గాలిలో తేమ ఉండటం
డి) వేడి తక్కువగా ఉండి గాలి పొడిగా ఉండటం
37. వార్షిక గ్లోబల్ ఇన్నోవేషన్ బారోమీటర్‌లో ఇండియా స్థానం?
ఎ) 3 బి) 4 సి) 5 డి) 6
38. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం?
ఎ) ఏప్రిల్ 7 బి) మే 7
సి) ఆగస్టు 7 డి) సెప్టెంబరు 6
39. ఇండియాలో చమురు శుద్ధి కర్మాగారాల సంఖ్య?
ఎ) 19 బి) 18 సి) 17 డి) 16
40. వాటర్ గ్యాస్ అంటే?
ఎ) కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోజన్
బి) కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్
సి) అల్యూమినియం హైడ్రేట్ డి) ఏదీకాదు
41. అనిమోమీటర్ ద్వారా దేన్ని లెక్కించవచ్చు?
ఎ) సముద్ర స్థాయిపైన ఎత్తుని బి) గాలి తేమను
సి) సముద్రపు లోతు డి) గాలి వేగాన్ని
42. వెంచురీ మీటర్ ద్వారా దేన్ని లెక్కిస్తారు?
ఎ) ప్రవాహిరేటు బి) గాలివేగం
సి) సాంద్రత డి) ఆర్ద్రత
43. మేఘాలు ఏర్పడటానికి కింది వాటిలో ఏది అవసరం లేదు?
ఎ) వాతావరణంలోని దుమ్ము కణాలు
బి) నీరు ఆవిరి కావడం సి) నీరు గడ్డకట్టడం
డి) గాలి
44. ద్రవ నైట్రోజన్‌లో దీర్ఘ అపరిశుద్ధమైనది?
ఎ) ద్రవ హీలియం బి) ద్రవ ఆక్సిజన్
సి) ఘన కార్బన్ డై ఆక్సైడ్ డి) ద్రవ హైడ్రోజన్
45. వేసవి ద్రవంగా పిలిచే పదార్థం?
ఎ) పాదరసం బి) నీరు సి) గాలియం డి) రేడియం

సమాధానాలు

1) బి 2) బి 3) సి 4) ఎ 5) డి 6) సి 7) సి
8) బి 9) ఎ 10) ఎ 11) ఎ 12) సి 13) ఎ 14) బి
15) సి 16) డి 17) సి 18) ఎ 19) సి 20) బి 21) ఎ 22) సి
23) బి 24) సి 25) డి 26) ఎ 27) డి 28) బి 29) బి 30) సి
31) ఎ 32) సి 33) ఎ 34) డి 35) ఎ 36) ఎ 37) డి 38) ఎ
39) ఎ 40) ఎ 41) డి 42) ఎ 43) సి 44) డి 45) సి

స్కాలర్‌షిప్

నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి), హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్(హెచ్‌బిసిఎస్ఇ) ఉమ్మడిగా నిర్వహిస్తున్న నేషనల్ ఒలింపియాడ్ ప్రోగ్రామ్‌కు ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారు.

విభాగాలు: ఆస్ట్రానమీ, బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్
అర్హత: నవంబరు 30 నాటికి ఇంటర్ లోపు చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చు
వయసు: 1998 జూలై 1 నుంచి 2003 జూన్ 30 మధ్య జన్మించి ఉండాలి
విభాగం: జూనియర్ సైన్స్
అర్హత: నవంబరు 30 నాటికి పదోతరగతి లోపు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: 2003 జనవరి 1 నుంచి 2004 డిసెంబరు 31 లోపు జన్మించి ఉండాలి.

ఈ ప్రోగ్రామ్‌లో అయిదు స్టేజ్‌లు ఉంటాయి. మొదటి స్టేజ్‌ని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐఏపిటి) నిర్వహిస్తుంది. మిగిలినవాటిని హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ (హెచ్‌బిసిఎస్ఇ) నిర్వహిస్తుంది.

స్టేజ్ 1 - ఫస్ట్ స్టెప్ టు ఇంటర్నేషనల్ ఒలింపియాడ్స్ 2018 ఎగ్జామ్స్: నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ ఇన్ ఆస్ట్రానమీ (ఎన్ఎస్ఇఏ), బయాలజీ (ఎన్ఎస్ఇబి), కెమిస్ట్రీ(ఎన్ఎస్ఇసి), జూనియర్ సైన్స్ (ఎన్ఎస్ఇజెఎస్), ఫిజిక్స్(ఎన్ఎస్ఇపి)
పరీక్ష తేదీలు: ఎన్ఎస్ఇజెఎస్ ఎగ్జామ్ నవంబరు 19న, మిగతావన్నీ నవంబరు 26న
ఎన్‌రోల్‌మెంట్‌నకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ప్రతి సబ్జెక్టులో అర్హత పొందిన మొదటి 300 మందిని స్టేజ్ 2కు అనుమతిస్తారు.
స్టేజ్ 2 ఎగ్జామ్స్: ఇండియన్ నేషనల్ ఒలింపియాడ్స్ ఇన్ ఆస్ట్రోనమీ, బయాలజీ, కెమిస్ట్రీ, జూనియర్ సైన్స్, ఫిజిక్స్(ఐఎన్ఏఓ, ఐఎన్‌బిఓ, ఐఎన్‌సిహెచ్ఓ, ఐఎన్‌జెఎస్ఓ, ఐఎన్‌పిహెచ్ఓ)
స్టేజ్ 3: ప్రతి సబ్జెక్టులో ఓరియంటేషన్ కం సెలెక్షన్ క్యాంప్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత పొందినవారిని స్టేజ్ 4 కింద ప్రి డిపార్చ్యూర్ ట్రైనింగ్‌కు పంపుతారు. తదుపరి స్టేజ్ 5 ఉంటుంది.
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.iapt.org.in
olympiads.hbcse.tifr.res.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింద పేర్కొన్న కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- **పీజీ డిప్లొమా**

విభాగాలు: క్లవుడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ
కాలవ్యవధి: 24 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగం: ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్
కోర్సు వ్యవధి: 24 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి

జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులు

- **బిగ్ డేటా అనలిటిక్స్**

కోర్సు కాలవ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి

- **ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1, ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్**

కోర్సుల కాల వ్యవధి: 12 వారాలు
కోర్సులు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut



మీకు తెలుసా?

వేడి నీటికన్నా చల్లటి నీరు బరువుగా ఉంటుంది.



ఔనా!

మనుషుల్లో లాగానే..పిల్లులు, శునకాల్లోనూ ఎడమ చేతివాటం, కుడి చేతివాటం ఉంటాయి.

సూక్తి

అస్తమించిన సూర్యుడు తిరిగి ఉదయించినట్లే. పోరాడి ఓడినవాడు తిరిగి గెలుస్తాడు.

ప్రపంచం నిదురోయింది ఇలా..

తుంపరలు తుంపరలుగా వర్షం పడుతున్న వేళ.. మెత్తని పరుపుపై... నులివెచ్చని దుప్పటి కప్పుకుని పడుకుంటే... ఆ సుఖమే వేరు కదూ! చరిత్రలోకి తొంగి చూస్తే.. మంచాలు ఉండవు, పరుపులు కానరావు. 'గచ్చు' కూడా కనిపించదు. కటిక నేలపైనే కంటి నిండా నిద్రపోయేవారు. ఆనాటి ఆదిమ మానవుడి నుంచి.. ఈనాటి ఆధునిక మానవుడి వరకు ఎలా నిద్రించారో ఓ సారి చూద్దామా!

ప్రారంభం

క్రీ.పూ. 10000



ఈ కాలంలో ఎక్కువ శాతం గుహల్లో నివసించేవాళ్లు. నేలపైన జంతువుల చర్మం వేసుకుని నిద్రించేవారు

క్రీ.పూ. 3600



ఈజిప్షియన్లు కర్రతో చేసిన మంచాలపై పడుకునేవారు.

క్రీ.పూ. 3400



పర్షియన్లు 'వాటర్ బెడ్స్'ను ఉపయోగించేవారు. వీటిని గొర్రె చర్మంతో తయారు చేసేవారు.

క్రీ.పూ. 27



ఈ కాలంలో ఉన్ని లేదా పక్షుల ఈకలతో రూపొందించిన విలాసవంతమైన బెడ్స్ వచ్చాయి. రోమన్లు వీటిపైనే నిద్రించేవారు.

క్రీ.శ. 1300

మొదటిసారిగా 'మాట్రస్' అనే పదం ఈ కాలంలోనే వాడారు. 'మాత్రహ్' అనే అరబిక్ పదం నుంచి 'మాట్రస్' వచ్చింది.

యూరోపియన్లు గడ్డితో తయారుచేసిన 'ఫ్యాబ్రిక్ పరుపు'లపై కునుకు తీసేవారు.

1500
(పునరుజ్జీవన కాలం)



18వ శతాబ్దం



ఇదే కాలంలో కాటన్ పరుపులు వచ్చాయి. ప్రజలు వాటిని ఉపయోగించడం అలవాటు చేసుకున్నారు. అమెరికాలో కాటన్ ఉత్పత్తి పెరిగింది ఈ సమయంలోనే.

1865



'కాయిల్ స్ప్రింగ్ మాట్రస్' ప్రజలకు అందుబాటులోకి వచ్చింది ఈ కాలంలోనే. 'సామ్యూల్ పీ కిటిల్' ఈమాట్రస్‌పై పేటెంట్ హక్కులు పొందాడు.

1879

థామస్ అల్వా ఎడిసన్ ప్రపంచానికి 'బల్బు'ను పరిచయం చేసిన సంవత్సరం. ఈ ఆవిష్కరణతో అమెరికా సగటు పౌరుని నిద్ర దాదాపు మూడు గంటలు తగ్గింది.

1950



విలాసవంతమైన పరుపులు వచ్చిన కాలం. కన్జ్యూమర్ మార్కెట్‌లోకి ఇవి విరివిగా రావడంతో అందరినీ ఆకట్టుకున్నాయి

1960



మోడ్రన్ వాటర్ బెడ్స్ వాడటం మొదలైంది.

1970

స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం తొలిసారిగా 'స్లీప్ రీసెర్చ్ సెంటర్'ను ప్రారంభించింది.

1990



నాసా 'విస్కో ఎలాస్టిక్ ఫోమ్' పరుపుల స్ఫూర్తితో, 'మెమొరీ ఫోమ్ మాట్రస్'లు రూపొందాయి.

ప్రస్తుతం

2012



ఎక్కువ లేయర్లతో సాఫ్ట్ కుషన్‌తో, ఎంతో సౌకర్యంగా ఉండే విలాసవంతమైన పరుపులు అందుబాటులోకి వచ్చాయి.

పదాలు కనుక్కోండి

L	E	A	F	Y	E	Y	P	N
Y	O	A	Y	E	K	L	E	C
C	R	U	E	K	A	D	N	R
E	A	T	L	R	R	L	W	I
I	N	U	L	U	T	O	O	S
P	G	M	O	T	F	C	R	P
C	E	N	W	R	E	D	B	W
E	L	P	P	A	P	M	A	J
B	C	H	A	N	G	E	Q	K


YELLOW PIE BROWN RAKE ORANGE	COLD CRISP AUTUMN RED	LEAF CHANGE APPLE TURKEY

చెప్పగలరా?

ఉడతలో ఉన్నా కానీ మిడతలో లేను
వాద్యంలో ఉన్నా కానీ వాదంలో లేను
మంచిలో ఉన్నా కానీ కంచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా?: ఉద్యమం
జంతర్‌మంతర్: 1. ఉమ్మడి 2. శ్రీకారం 3. సారూప్యం 4. మెరుపు



టంగ్ ట్విస్టర్స్

1. Excited executioner exercising his excising powers exces-sively.
2. Pail of ale aiding ailing Al's travails.
3. Double bubble gum, bubbles double.
4. Salty broccoli, salty broccoli, salty broccoli

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. మ్మఉడి ▸ ....
2. శ్రీరంకా ▸ ....
3. రూసాప్యం ▸ ....
4. రుపుమె ▸ ....

"పెళ్ళిచూపులు" ఫేమ్ "విజయ్ దేవరకొండ" నటించిన **YOUTHFUL ENTERTAINER**

SUPER HIT... నేడే చూడండి



శ్రీమయూరి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

తారకరామ - కాచిగూడ 10.45,2.15,5.45,9.15
సత్యం - అమీర్‌పేట్ 11.30,2.30,6.30,9.30
వైజయంతి - నాచారం 10.45,2.00,5.45,9.00
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
ALANKAR **అలంకార్** - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

గణేష్ ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00 Fully Renovated with 2K Projectionతో గొప్ప ప్రారంభ చిత్రం

PRASADS ఎ/సి - 9.15,10.30,12.45,4.00, 6.45,10.15 బిగ్‌స్క్రీన్: 7.30PM
PVR 10.00,10.55,1.25,4.45,7.05,11.00
PVR బంజారాహిల్స్ 10.15,4.00,7.10,11.10
PVR పంజాగుట్ట 10.00,1.10,4.40,7.55,11.00
PVR 10.00,11.00,12.45,3.45,4.15,6.45,7.15,10.20,11.00
INOX 10.25,12.50,3.55,6.10,7.15,10.00
INOX 10.05,1.45,3.35,6.10,9.50

AMEERPET అమీర్‌పేట్ 10.00,1.50,7.20,10.55
SHAMEERPET శామీర్‌పేట్ 10.05,1.40,4.25,10.50
Cinépolis 10.30,1.30,4.30,7.20,10.30
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
Cinépolis 10.10,12.20,1.35,4.10,7.00,10.10
TIVOLI 10.00,1.25,4.10,7.20,10.45
Cine Planet 9.50,1.25,4.05,7.15,10.35
దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.00,7.30,11.00

ఇ.సి.ఐ.ఎల్ రోడ్ 10.45,2.00,5.45,9.00
ASIAN 9.50,1.15,4.00,7.05,10.15,10.30
మూసాపేట్ - 11.30,2.30,6.30,9.30
ASIAN 9.50,1.15,4.05,7.15,10.45
ASIAN 10.00,1.25,4.10,7.00,10.30
ASIAN RADHIKA 9.50,1.25,4.00,7.00,10.35
ASIAN దిల్‌సుఖ్‌నగర్-10.45,2.15,5.45,9.15

Cinetown మియాపూర్ - 10.45,2.15,5.45,9.15
MULTIPLEX ఎల్.బి.నగర్ - 10.30,1.15,4.30,7.15,10.45
ASIAN SHAH చింతల్ - 10.45,5.45,9.30
ASIAN హన్మకొండ 9.50,1.00,4.10,7.00,10.30
GEETHA ASIAN నిజామాబాద్ 9.50,1.15,4.00,7.25,10.45
ప్రతీమ మల్టీప్లెక్స్ - కరీంనగర్
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.45,3.00,6.45,10.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.15,2.30,6.15,10.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి/శ్రీలత కాంప్లెక్స్ - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.15,2.30,5.45,9.00
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 10.45,2.15,5.45,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.45,6.00,9.45
విమల్ ఎ/సి - బాలానగర్ 10.45,2.15,5.45,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 10.45,2.00,5.45,9.00

గెలాక్సీ 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.006.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,9.00
INDIRA **రామకృష్ణ** 70 ఎ/సి - అబిడ్స్ 11.00,2.30
శ్రీసాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00

MUKTA A2 **రామకృష్ణ** 35 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 6.00,9.15
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.15,6.00,9.15
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి ఎ/సి - ఐడిఎబొల్లారం 11.00,2.00,6.00,9.00
రంగా ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
రేపటి నుండి: **ఆరాధన** - తార్నాక, **SVసినీస్క్వేర్** - పటాన్‌చెరు
శనివారం నుండి: **శారద** 70 ఎంఎం ఎ/సి - కాప్రా

దేవి 70 ఎ/సి - వరంగల్
నర్తకి 70 ఎ/సి - ఖమ్మం
నటరాజ్ - ఆదిలాబాద్
రాజా ఎ/సి - కరీంనగర్
గంగినేని ఎ/సి - మెదక్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - సిసిసి క్రాస్ రోడ్స్

శ్రీనివాస ఎ/సి - జగిత్యాల
రాజేష్ ఎ/సి - గోదావరిఖని
లక్ష్మి 70 ఎ/సి - సిరిసిల్లా
హరిహర ఎ/సి - జమ్మికుంట
సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్
మహేశ్వరి - కొత్తగూడెం

శాంతి ఎ/సి - పాల్వంచ
విజయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్
సత్యభాస్కర్ - మణుగూరు
వాసవి ఎ/సి - మధిర
సితార ఎ/సి - సంగారెడ్డి

శ్రీనివాస ఎ/సి - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట్
యాదగిరి ఎ/సి - గజ్వేల్
బృందావన్ ఎ/సి - వనపర్తి
సాయిబాబా - షాద్‌నగర్
సత్యలక్ష్మి ఎ/సి - అచ్చంపేట్
నవరంగ్ ఎ/సి - గద్వాల్
శ్రీరామ - నాగర్‌కర్నూల్

మనోహర్ - నారాయణ్‌పేట్
శ్రీదేవి ఎ/సి - కొత్తకోట
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర - కొల్లాపూర్
పార్థసారథి - కల్వకుర్తి
భువనేశ్వరి ఎ/సి - ఐజా
రఘునాథ - దేవరకద్ర
రాఘవేంద్ర - మక్తాల్

వెంకటేశ్వర - నారాయణ్‌ఖేడ్
ముకుంద్ ఎ/సి - మేడ్చల్
శ్రీనివాస ఎ/సి - కోదాడ
నవ్య ఎ/సి - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
శ్రీనివాస - చౌటుప్పల్
దేవి ఎ/సి - నిజామాబాద్

ప్రియా ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్
శైలజా ఎ/సి - వికారాబాద్
శాంతమహల్ - తాండూర్
లక్ష్మి ఎ/సి -శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ళ
స్వర్ణ కళామందిర్ - జనగాం
Fully Renovated with 2K Projection with Luxury seats
భవాని ఎ/సి - ఖాజీపేట్

రాంరాజ్ - నర్సంపేట్
ఆనంద్ - భూపాల్‌పల్లి
వెంకటరామ - మహబూబాబాద్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
లక్ష్మి 70 ఎ/సి - మర్రిపెడ
కాకతీయ - పరకాల
సందీప్ ఎ/సి - గంగావతి
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి

యాదగిరి ఎ/సి - గజ్వేల్
సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి
మహేశ్వరి ఎ/సి - ఆర్మూర్
శ్రీనివాస ఎ/సి - భీంగల్
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
శ్రీదేవి 70 ఎ/సి - చర్ల
వెంకటేశ్వర - తిరుమలగిరి

KFC

రేపే బ్రహ్మాండమైన విడుదల



వరంగల్

లక్ష్మణ్ 70 ఎ/సి - వరంగల్
అశోక 70 ఎ/సి - హన్మకొండ
భవాని 70 ఎ/సి - కాజీపేట
రామ్‌రాజ్ 70 ఎ/సి - నర్సంపేట్
శ్రీనివాస - మహబూబాబాద్
ఆనంద్ 70 ఎ/సి - భూపాలపల్లి
కాకతీయ 70 ఎ/సి - పరకాల
దేవి 70 ఎంఎం ఎ/సి - జనగాం
వెంకటేశ్వర 70 ఎ/సి - తొర్రూర్
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల 70 ఎ/సి - ములుగు
శ్రీలక్ష్మి 70 ఎ/సి - డొర్నకల్
మెహర్‌రంగ ఎ/సి - పసర
సూర్య కళామందిర్ ఎ/సి- నెక్కొండ
బాలాజీ 70 ఎ/సి - చేర్యాల
తిరుమల 70 ఎ/సి - పాలకుర్తి
నారాయణ 70 ఎ/సి - హసన్‌పర్తి
మోహన్ 70 ఎ/సి - కేసముద్రం
లక్ష్మీశ్రీనివాస - లింగాలఘన్‌పూర్
అన్నపూర్ణ 70 ఎ/సి - చేల్పూర్

ఖమ్మం

శ్రీనివాస 70 ఎ/సి - ఖమ్మం
ఆదిత్య 70 ఎ/సి - ఖమ్మం
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
పరమేశ్వరి ఎ/సి- కొత్తగూడెం
వేణుగోపాల్ ఎ/సి- పాల్వంచ
ఉదయ్‌భాస్కర్ ఎ/సి- భద్రాచలం
సాయిబాలాజీ ఎ/సి - సత్తుపల్లి
శ్రీనివాస 70 ఎ/సి - సత్తుపల్లి
సీతారామ ఎ/సి - ఇల్లందు
వెంకటదుర్గా ఎ/సి- అశ్వారావుపేట్
లక్ష్మి శ్రీనివాస ఎ/సి- మధిర
వాసవి 70 ఎ/సి - మధిర
సత్యభాస్కర్ ఎ/సి - మణుగూర్
వాసవి 70 ఎ/సి - వైరా
నరసింహా ఎ/సి - ఎన్కూర్
రఘు పిక్చర్ ప్యాలెస్ - చెర్ల
బాలాజీ 70 ఎ/సి - దమ్మపేట్
జగదాంబ ఎ/సి- వెంకటాపురం
శివం 70 ఎ/సి - సారపాక
దుర్గా 70 ఎ/సి - బోనకల్

కరీంనగర్

తిరుమల ఎ/సి - కరీంనగర్
మమత 70 ఎ/సి - కరీంనగర్
శ్రీరామ 70 ఎ/సి - జగిత్యాల
శ్రీనివాస ఎ/సి - గోదావరిఖని
నటరాజ్ 70 ఎ/సి - సిరిసిల్లా
అన్నపూర్ణ ఎ/సి - జమ్మికుంట
శ్రీనివాస 70 ఎ/సి - పెద్దపల్లి
శివరమకృష్ణ ఎ/సి - వేములవాడ
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
నటరాజ్ ఎ/సి - హుజురాబాద్
రాజశ్రీ 70 ఎ/సి - రాయకల్
వెంకటేశ్వర కళామందిర్ - హుస్నాబాద్
అన్నపూర్ణ 70 ఎ/సి - ముల్కనూర్
శ్రీనివాస ఎ/సి - చొప్పదండి
సారథి కళామందిర్ - కమలాపూర్
లక్ష్మీ 70 ఎ/సి - మెట్‌పల్లి

నిజామాబాద్

నటరాజ్ ఎ/సి - నిజామాబాద్
దర్శన్ డీలక్స్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర ఎ/సి - బోధన్
వెంకటేశ్వర ఎ/సి - ఆర్మూర్
మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ
సుదర్శన్ 70 ఎ/సి - భీంగల్
లక్ష్మి 70 ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర 70 ఎ/సి - పిట్లం
వెంకటేశ్వర 70 ఎ/సి - దర్పల్లి
కృష్ణ 70 ఎ/సి - నందిపేట్
పరమేశ్వరి ఎ/సి - బిచ్‌కుంద
రామ్‌ప్రతాప్ ఎ/సి - నాగిరెడ్డిపేట

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర ఎ/సి - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - మహబూబ్‌నగర్
సాయిరాజా ఎ/సి - షాద్‌నగర్
వెంకటేశ్వర 70 ఎ/సి - వనపర్తి
శ్రీనివాస 70 ఎ/సి - గద్వాల్
శ్రీరమణ 70 - నాగర్‌కర్నూల్
సాయిరామ్ ఎ/సి - అచ్చంపేట్
మనోహర్ ఎ/సి - నారాయణపేట్
శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట
వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల
వెంకటేశ్వర ఎ/సి - ఆమన్‌గల్
వెంకటరమణ ఎ/సి - మక్తల్
వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి 70 ఎ/సి - ఐజా
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కోస్గి
వెంకటేశ్వర 70 ఎ/సి - పెబ్బేరు
హైటెక్ 70 ఎ/సి - ఆత్మకూరు
సత్యనారాయణ ఎ/సి- మద్దూరు
రాఘవేంద్ర ఎ/సి- దేవరకద్ర
శ్రీనివాస 70 ఎ/సి - కడ్తాల్

నల్గొండ

పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ
వెంకటేశ్వర 70 ఎ/సి - మిర్యాలగూడ
సాయికృష్ణ 70 ఎ/సి - కోదాడ
ఓంకార్ ఎ/సి - భువనగిరి
కిషోర్ 70 ఎ/సి - సూర్యపేట
మనోజ్ 70 ఎ/సి - దేవరకొండ
శ్రీనివాస 70 ఎ/సి - హుజూర్‌నగర్
అంజిరెడ్డి 70 ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 ఎ/సి - హాలియా
సుజన విమ్యాక్స్ ఎ/సి - చిట్యాల
మల్లీశ్వరి ఎ/సి - తిరుమలగిరి
లక్ష్మి ఎ/సి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - మాల్
వెంకట్రామ ఎ/సి - నేరేడుచర్ల
వెంకటేశ్వర ఎ/సి - వలిగొండ
సత్యనారాయణ ఎ/సి - చండూరు
సాయిరామ్ ఎ/సి - పోచంపల్లి
తార 70 ఎ/సి - మోత్కూర్
ఆనంద్ రాయల్ ఎ/సి - దిండి
సాయిరామ్ - పోచంపల్లి

ఆదిలాబాద్

నటరాజ్ డీలక్స్ ఎ/సి - ఆదిలాబాద్
వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
మయూరి ఎ/సి - మంచిర్యాల
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
తిరుమల 70 ఎ/సి - నిర్మల్
కమల 70 ఎంఎం ఎ/సి - భైంసా
వెంకటరమణ - సిరిపూర్‌ఖాగజ్‌నగర్
లక్ష్మి 70 ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సి.సి.సి శ్రీరాంపూర్
వెంకటేశ్వర - కమాన్‌పూర్
తిరుమల ఎ/సి - ఉట్నూరు

మెదక్

సాగర్ డీలక్స్ ఎ/సి - మెదక్
మోహన్ ఎ/సి- జహీరాబాద్
వెంకటేశ్వర ఎ/సి - సిద్దిపేట
నటరాజ్/రుక్మిణి - సంగారెడ్డి
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర ఎ/సి - నారాయణఖేడ్
వెంకటేశ్వర ఎ/సి - జోగిపేట
సంతోష్ - రామాయంపేట్
శ్రీనివాస 70 ఎ/సి - దుబ్బాక
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
పావని ఎ/సి - వెల్‌దుర్తి
సంతోష్ ఎ/సి - గజ్వేల్
లక్ష్మీ 70 ఎ/సి - శంకరంపేట్

రంగారెడ్డి

లక్ష్మి 70 ఎ/సి - తాండూర్
సినీమ్యాక్స్ ఎ/సి - వికారాబాద్
సాయికృష్ణ 70 ఎ/సి - పరిగి
సాయిబాబా ఎ/సి - శంకర్‌పల్లి
మణికంఠ ఎ/సి - చేవెళ్ల

రాయచూర్

పూర్ణిమా ఎ/సి - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
అపర్ణ 70 ఎంఎం ఎ/సి - మాన్వి
లక్ష్మీ 70 ఎంఎం ఎ/సి - కర్టగి
సవితా 70 ఎ/సి - దేశాయిక్యాంప్
భారత్ 70 ఎ/సి - దేవదుర్గ్
విజయ 70 ఎ/సి - మస్కి

గణేష్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలి

● ఆర్డీవో లింగ్యానాయక్

దేవరకొండ: గణేష్ నిమజ్జన వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని దేవరకొండ ఆర్డీవో లింగ్యానాయక్ నిర్వహకులను కోరారు. బుధవారం దేవరకొండలో జరిగిన శాంతిసంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలీస్‌శాఖ సూచించిన నియమ నిబంధనలు పాటించి అమలు పరచాలన్నారు. దేవరకొండ డీఎస్పీ రవికుమార్ మాట్లాడుతూ గణేష్ నిర్వహకులు ముందుగా సూచించిన నియమాలు అమలుపరిచి సహకరించాలని కోరారు. సమావేశంలో దేవరకొండ నగరపంచాయతీ చైర్మన్‌మంజ్యానాయక్, కమిషనర్ పూర్ణచందర్‌రావు, పోలీస్ ఎక్సైజ్ సీఐలు రామకృష్ణ, వెంకటేశ్వర్లు, గణేష్ నిర్వాహక కమిటీ సభ్యులు, శాంతి సంఘం సభ్యులు పాల్గొని మాట్లాడారు.



శాంతి సంఘం సమావేశంలో ఆర్డీవో లింగ్యానాయక్

హోమం, అన్నదానం

చింతపల్లి: మండల కేంద్రంలోని ఐబీ వద్ద బంగ్లా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బుధవారం లక్ష్మీగణపతి హోమం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ నేనావత్ బాలునాయక్, ఎమ్మెల్యే రమావతు రవీంద్రకుమార్‌లు పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసుకున్నారు. వింజమూరు గ్రామ పరిధి దేవుళతండాలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దొంతం సంజీవరెడ్డి, వింజమూరు సర్పంచ్ ఆర్.బిచ్చానాయక్, టీఆర్ఎస్ జిల్లా నాయకులు నట్వ గిరిధర్, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, మాజీ ఎంపీపీ బోరిగం భూపాల్, సీహెచ్ శ్రీనివాసచారి, దండేద్కర్ ప్రసాద్, చందర్‌నాయక్, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహకులు పాల్గొన్నారు.

దేవరకొండ టౌన్: పట్టణంలోని 15వ వార్డులోని గణేష్ మండపం వద్ద బుధవారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడును నిమజ్జన ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నిర్వాహకులు సిరందాసు కృష్ణయ్య, జనార్ధన్‌రావు, పుల్లయ్య, జ్ఞానేశ్వర్‌రావులు ఉన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు: సీఐ

కొండమల్లేపల్లి: గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కొండమల్లేపల్లి సీఐ శివరాంరెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ రోడ్డులోగల ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన గణేష్ నిర్వహకుల సమావేశంలో తహసీల్దార్ కిరణ్మయితో కలిసి ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని పెండి పాకల ప్రాజెక్టులో వినాయకులను నిమజ్జనం చేయాలని నిర్వహకులకు సూచించారు. నిమజ్జనానికి తరలించే సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మద్యం సేవించి పాత కక్షలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది ఉపేందర్, పాష, యాదగిరి, వెంకటేష్, గణేష్, ఎంపీటీసీ సైదులు, నిర్వహకులు బావుండ్ల దుర్గయ్య, సత్తయ్య, అంజిగౌడ్, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

'అర్హులైన ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు అందించాలి'

చింతపల్లి: అర్హులైన ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు అందించేందుకు అధికారు లు కృషి చేయాలని ఎంపీడీవో ఆర్.మమత బాయి, తహసీల్దార్ ఎం.దేవదాస్‌లు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, వీఆర్‌వోలు, రేషన్ డీలర్లు, గ్రామసంఘం అధ్యక్షులతో బతుకమ్మ చీరల పంపిణీపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసేం దుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రేషన్ దుకాణాల ద్వారా ఈ చీరలను పంపిణీ చేయ డం జరుగుతుందన్నారు. బీపీఎల్ కుటుంబ సభ్యులకు రేషన్‌కార్డులు లేనప్పటికీ అర్హులైన ప్రతి మహిళను ఎంపిక చేయాలన్నారు. ఈనెల 18, 19, 20 తేదీల్లో బతుకమ్మ చీరలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరగిందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ సెర్ప్ ఏరియా కోఆర్డినేటర్ మోహన్‌రెడ్డి, ఏపీఎం విజయలక్ష్మీ, మండల పరిషత్ సూపరింటెండెంట్ ప్రసాద్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో ఆర్.మమతబాయి

'ఉనికి కోల్పోతామనే కాంగ్రెస్ కుట్రలు'



సమావేశంలో మాట్లాడుతున్న వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు

నాంపల్లి: ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలో ఉనికిని కోల్పోతామనే భయంతోనే కాంగ్రెస్ నేతలు కుట్రలు పన్నుతున్నారని టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వేనేపల్లి వెంకటేశ్వర్‌రావు అన్నారు. బుధవారంమండలపరిధిలోని వడ్డెపల్లిలో ఆంజనేయస్వామి దేవాలయ ధ్వజస్థంభానికి ఇత్తడి తొడుగును ప్రా రంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార టీఆర్ఎస్ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి భారీ గా వలసలు వస్తారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొనడం హాస్యాస్పదం అన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలతో పాటు, ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, యాదవులకు గొర్రెల యూనిట్లు, రైతులకు పెట్టుబడి సహాయం తదితర సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ నేతలకు నిద్ర పట్టడంలేదని ఎద్దేవా చేశారు. బంగారు తెలంగాణ లక్ష్యంగా సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమపథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ కావడం ఖాయమని జోస్యం చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ దండిగ నాగమణివెంకటయ్య, ఎంపీటీసీ పి.కళమ్మసత్యనారాయణ, సీహెచ్.గిరిబాబు. కేశవులు, హన్మంతాచారి పాల్గొన్నారు.

విద్యాశాఖ మంత్రి దిష్టిబొమ్మ దహనం



కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

దేవరకొండ టౌన్: ఏబీవీపీ ఆధ్వర్యంలో దేవరకొండ బస్టాండ్ ఎదుట బుధవారం విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి రజనీకాంత్ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబానికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు అజయ్, సైదులు, గోవిందు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణం ఇవ్వలేదని...

యువకుడి ఆత్మహత్యా యత్నం

మునుగోడు రూరల్ : ఎస్సీ కార్పొరేషన్ రుణం ఇవ్వలేదని ఓ యువకుడు ఆత్మమత్యాయత్నం చేశారు. ఈ సంఘటన మండలంలోని చల్మెడ గ్రామంలో జరిగింది. గత సంవత్సరం ఆ గ్రామానికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణంగా ఒక యూనిట్ మంజూరైంది. ఈ రుణం కోసం గ్రామానికి చెందిన గాదెపాక సైదులు అనే యువకుడు, అతడితో పాటు మరో యువకుడు దరఖాస్తు చేసుకున్నాడు. వీరిరువురిలో ఏ ఒక్కరికి కూడా రుణం గ్రౌండ్ చేయలేదు. ఇదిలా ఉంటే ఈ సంవత్సరం మరొక యూనిట్ రుణంగా గ్రామానికి మంజూరైందని తెలిసి మరో 9 మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో గ్రామంలో అధికారులు బుధవారం గ్రామ సభ నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేస్తుండగా గత సంవత్సరం మంజూరైన యూనిట్‌కు ఎవరినీ ఎంపిక చేయలేదని అంటూ ఈ సంవత్సరం మళ్లీ ఎందుకు వచ్చారంటూ గత సంవత్సరం మంజూరైన యూనిట్ ఇచ్చాకనే గ్రామసభ నిర్వహించాలంటూ సైదులు ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు. దీంతో గ్రామస్థులు అతడిని అడ్డుకుని నచ్చజెప్పబోయారు. అయినా సైదులు వినకపోవటంతో విషయం పోలీసులు తెలిపారు. పోలీసులు గ్రామానికి చేరుకుని సైదులును అదుపులోకి తీసుకుని అనంతరం మునుగోడు ఎంపీడీవో సీతాకుమారిని అతడితో మాట్లాడించారు. గ్రామానికి మంజూరైన రెండు యూనిట్లను గ్రౌండింగ్ చేయిస్తామని ఎంపీడీవో హామీ ఇవ్వటంతో సైదులు శాంతించి ఆత్మహత్యాయత్నం విరమించాడు.

ధ్యానంతో మానసిక సమస్యలు పరిష్కారం

దేవరకొండ: ధ్యానం చేయడం వలన మానసిక సమస్యలు పరిష్కారమవుతాయని జ్ఞాన శిక్షకులు సత్యాంధ్రప్రసాద్ అన్నారు. బుధ వారం దేవరకొండలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జ్ఞాన శిక్షను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పక్కా ప్రణాళికలతో రెవెన్యూ ప్రక్షాళన

● ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

మునుగోడు: పక్కా ప్రణాళికలతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ ప్రక్షాలన పేరుతో సమగ్ర భూసర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మునుగోడులో జరిగిన టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ ప్రక్షాళనతో ఆ శాఖలో ఇప్పటివరకు పాతుకుపోయిన దుస్థితి ఇక పోద్దని స్పష్టం చేశారు. రైతు సమగ్ర సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. అందులో భాగంగా రైతు సమన్వయ సమితీలను నియమిస్తున్నామని అన్నారు. ఈ సమితీల ఎన్నికలకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తమ వంతు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ది సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు ఉనికి కోసం స్వార్థ రాజకీయాలు చేస్తున్నాయని విమర్శిం చారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ప్రాజెక్టు లను అడ్డుకుంటు అభివృద్దికి ఆటంకం కలిగిస్తుందని విమర్శించారు. ఈ చర్యలు ప్రజలు గమనిస్తున్నారని తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. మండలపార్టీ అధ్యక్షుడు బొడ్డు నర్సింహా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీపీ మేడి నాగలక్ష్మీ, టీఆర్ఎస్ నాయకులు భవనం శ్రీనివాస్‌రెడ్డి, దాడి శ్రీనివాస్‌రెడ్డి, ఐతగోని లాల్‌బహదూర్, గుర్రం సత్యం, బొడ్డు నాగరాజు, సుంకరబోయిన రాము, మేడ యాదయ్య, పాల్యాయి చెన్నా రెడ్డి, చిలుముల సత్తయ్య, ఐతేగోని బిచ్చయ్య, రవీందర్‌రెడ్డి, బొడ్డు యాదగిరి, గ్రంథాలయ అభివృద్ది కమిటీ చైర్మన్ ప్రవీన్‌కుమార్, అమర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిన పురుషోత్తం రెడ్డి

ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ లక్ష్యంగా చేపట్టే సంక్షేమ, అభివృద్ధి పథకాలకు మెచ్చి ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు తమ పార్టీలో చేరుతున్నట్లు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మునుగోడులో బుధవారం జరిగిన సమావే శంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, పీఏసీఎస్ చైర్మన్ బాండ పురుషోత్తంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు కర్నాటి స్వామి, మేకల భిక్షం, వార్డు సభ్యులు మిర్యాల మధుకర్, బండారు మల్లేష్, సైదులు, కొండోజు వెంకటచారి, చిలువేరు సుదర్శన్, వట్టికోటి నర్సింహ, సైదులు, దుర్గయ్య, వనం సురేష్, రావిరాల వనజ కుమారస్వామిలతోపాటు వారి అనుచరులు సుమారు 200ల మంది కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.

నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదు

మర్రిగూడ: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిధులు దుర్వినియోగంపై డీఈవో ఆదేశాల మేరకు మర్రిగూడ ఎంఈవో సుధాకర్ బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ కృష్ణానాయక్ ప్రధానోపాధ్యాయులుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చీరలు వద్దు... మండలమే ముద్దు

చండూరు: మాకు చీరలు వద్దు మండలాన్ని ఇవ్వండంటు గట్టుప్పలలోని ధనలక్ష్మి కాలనీకి చెందిన మహిళలు బుధవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేయాలని నిర్ణయించారని.. కానీ మునుగోడు దాలో ప్రకటించిన మండలాన్ని మాకిస్తే అన్నింటి కన్నా ఎక్కువనే ఇచ్చినట్లని మహిళలు తెలిపారు. కార్యక్రమంలో మహిళలు వెంకటమ్మ, అమృతమ్మ, గిరిజ, ధనమ్మ, సుజాత, పద్మ, ధనమ్మతో పాటు గ్రామ సర్పంచ్ నామని జగన్నాథం, ఇడెం కైలాసంతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

●సీపీఎస్ రద్దు కోసం ధర్నా నేడు

నకిరేకల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాలకుర్తి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటో తేదీన నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. డివిజన్ అధ్యక్షుడు కోడి మల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి పన్నాల వెంకట్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, పి. జోజమ్మ, బి. లింగారెడ్డి, నర్సింహారెడ్డి, అంజయ్య, అంజిరెడ్డిలు పాల్గొన్నారు.

●మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీటీసీ

కట్టంగూరు: మండలంలోని ఈదులూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఎంపీటీసీ చింతా వెంకటనర్సయ్య బుధవారం పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉమ, చింత అయోధ్య, తదితరులు పాల్గొన్నారు.

●ప్రభుత్వ హైకోర్టు న్యాయవాదికి మాతృ వియోగం

కేతేపల్లి: మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన హైకోర్టు న్యాయవాది చలకాని వెంకన్నయాదవ్ తల్లి చలకాని లింగమ్మ(92) బుధవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈమెకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వెంకన్నయాదవ్ చిన్న కుమారుడు. లింగమ్మ మృతికి టీఆర్ఎస్ మండల అధ్యక్షకార్యదర్శులు బొజ్జ సుందర్, చిమట వెంకన్నలు ప్రగాఢ సంతాపం తెలిపారు.

●నిమజ్జన పనులను త్వరగా పూర్తిచేయాలి: ఎంపీపీ

కట్టంగూరు: కట్టంగూరులోని పెద్ద చెరువును ఎంపీపీ కొండా లింగస్వామి బుధవారం పరిశీలించారు. వినాయక నిమజ్జనానికి పనులను త్వరిత గతిన పూర్తి చేయించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీఓ గోన మోహన్‌రావు, ఆర్ఐ జానిషరీఫ్, వీఆర్ఓ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

●గ్రామ పంచాయతీ వద్ద వార్డు సభ్యుల ధర్నా



గ్రామపంచాయతీ వద్ద ధర్నా చేస్తున్న వార్డు సభ్యులు

చిట్యాల: మండలంలోని వెల్మినేడు గ్రామ పంచాయతీ పాలక వర్గం సమావేశం బుధవారం జరిగింది. విద్యుత్ పరికరాల కొనుగోలులో అవక తవకలు జరిగాయని, ఈ బిల్లులను తాము ఆమోదించేది లేదని వార్డు సభ్యులు ఈ సమావేశంలో స్పష్టం చేశారు. సమావేశం నుంచి అర్ధాంతరంగా నిష్క్రమించి ధర్నాకు దిగారు. ధర్నాలో ఉప సర్పంచ్ ఏనుగు మాధవి, వార్డు సభ్యులు బొంతల రామకృష్ణారెడ్డి, అంశాల సత్యనారాయణ, మంకాల మచ్చేందర్, అంతటి స్వప్న పాల్గొన్నారు.

●ఆప్ నాయకుల ఆగడాలు అరికట్టాలి: వెంకన్న

శాలిగౌరారం: శాలిగౌరారం మండలంలోని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు అధికారులు, ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకన్న ఆరోపించారు. శాలిగౌరారం టీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డబ్బు ఇవ్వని వారిని ఆప్ నాయకులు సమాచార హక్కు చట్టం పేరుతో పరోక్షంగా బెదిరిస్తున్నారనానరు. ఆప్ నాయకులను ఆ పార్టీ నాయకత్వం సస్పెండ్ చేసి వారి ఆగడాలను అరికట్టాలని కోరారు. సమావేశంలో నాయకులు వేముల పవన్, వీర్ల కిరణ్, శివాజీ, తాటిపాముల మోషా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

● నీటి శద్ధి కేంద్రం పనులకు భూమిపూజ

చిన్నతుమ్మలగూడం (నార్కట్‌పల్లి): మండలంలోని చిన్నతుమ్మలగూడెంలో నూతనంగా నిర్మించనున్న నీటి శుద్ధి కేంద్రం (వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్) నిర్మాణ పనులకు బుధవారం ఎంపీపీ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి భూమి పూజ చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోటా నిధుల కింద సుమారు రూ.3లక్షల అంచనా వ్యయంతో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ పుల్లెంల పద్మముత్తయ్య, సర్పంచ్, ఎంపీటీసీ, వార్డుసభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలి

● మునిసిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీశ్రీనివాస్



ప్రోత్సాహక బహుమతులు అందజేస్తున్న చైర్‌పర్సన్ లక్ష్మి

నల్లగొండ కల్చరల్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను గణేష్ మండప కమిటీ నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని మునిసిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీశ్రీనివాస్ అన్నారు. బుధవారం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో స్థానిక బండారు గార్డెన్స్‌లో జరిగిన నిర్వాహకుల అవగాహన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో మట్టి వినాయక ప్రతిమలను నెలకొల్పిన నిర్వాహకులకు ప్రోత్సాహకాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పట్టణంలో మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి మాట్లాడుతూ మండపాల నిర్వాహకులు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఉత్సవ సమితి అధ్యక్షుడు బండారు ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే వినాయక చవితి నాటికి పట్టణంలో అన్ని వార్డుల్లో మట్టి వినాయకులను నెలకొల్పితే అందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని హామీ ఇచ్చారు. వేదాంతం రామకృష్ణ మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాల ప్రకారంగా పూజలు నిర్వహించుకుని సనాతన ధర్మాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం మట్టి వినాయకులను ప్రతిష్టించిన 24మండపాలకు రూ.3,116, షీల్డులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. మొదట హనుమాన్ దేవాలయం, శివాజినగర్, సాయి సదన్, విద్యానగర్ పార్క్, మిగిలిన మండపాలకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చినవెంకట్‌రెడ్డి, శ్యాంసుందర్, కోటగిరి దైవాదీనం, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మొరిశెట్టి నాగేశ్వర్‌రావు, బొజ్జ నాగరాజు, కంకణాల నాగిరెడ్డి, మాతంగి అమర్, బొజ్జ శేఖర్, కొలనుపాక రవికుమార్, మంగ్యారెడ్డి, దేవేందర్, కోటగిరి రామకృష్ణ పాల్గొన్నారు.

గీత కార్మికులకు బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించాలి

● గీత పనివారల సంఘం జిల్లా కార్యదర్శి వీరస్వామి



ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

నల్లగొండ విద్య: గీత కార్మికులకు బడ్జెట్‌లో రూ. వెయ్యి కోట్లు కేటాయించి జిల్లాలో కల్లు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని గీత పనివారల సంఘం జిల్లా కా ర్యదర్శి పబ్బు వీరస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయం ఎదుట సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి నేటి వరకూ పెండింగ్‌లో ఉన్న గీత కార్మికుల ఎక్స్‌గ్రేషియోలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పర్మినెంట్ కేసులకు మెడికల్ బోర్డులో సర్టిఫికెట్ తేవాలని, గీత కార్మికులను ఇబ్బంది పెట్టకుండా పాత పద్ధతి ద్వారానే రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియోను ఇవ్వాలన్నారు. దరఖాస్తు చేస్తున్న పాత, కొత్త టీఎఫ్‌టీ లైసెన్స్‌లు వెంటనే విచారణ చేసి మంజూరు చేయాలని, తాత్కాలిక గీత కార్మికులకు రూ.10వేల నుంచి రూ.1లక్షకు పెంచాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాయికింది సైదులు, బొమ్మరబోయిన లాలయ్య, జయరాములు, మల్లేశం, కాటం వెంకటేశం, నక్క బిక్షం, బం టు బుచ్చయ్య, రమేష్, సురేందర్, యాదయ్య, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జన శోభాయాత్రలు



శ్రీకృష్ణ కాలనీ వినాయక శోభాయాత్రలో చిన్నారుల చిందులు

నల్లగొండ కల్చరల్: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయకులను భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా తీసుకువెళ్లి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. పలు ప్రాంతాల్లో వినాయకుడి విగ్రహాలను ప్రత్యేక వాహనాల్లో ఊరేగిస్తూ వాయిద్యాలు, నృత్యాలు వంటి ప్రదర్శనలతో కోలాహలంగా నిమజ్జనానికి తీసుకెళ్లారు. దారి పొడవునా వినాయకులకు భక్తులు నీరాజనాలు పలికారు. అందులో భాగంగా సాయికృష్ణా కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకుడికి నిమజ్జన శోభాయాత్ర నిర్వహించి వల్లభరావు చెరువులో నిమజ్జనం చేశారు. కాలనీవాసులు నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాటి వీరారెడ్డి, బద్దం రామారావు, సాంబిరెడ్డి, కొత్త మల్లయ్య, యాదయ్య, హరిహరనాథ్, సత్తిరెడ్డి, రవీందర్ రెడ్డి, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



హనుమాన్ నగర్‌లో....

రామగిరి: జిల్లా కేంద్రంలో పలుచోట్ల ఏర్పాటు చే సిన గణేష్ విగ్రహాలకు ఐదు రోజులుగా పూజలు చేసి న భక్తులు బుధవారం నిమజ్జనం చేశారు. అందులో భాగంగా పాతబస్తీలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆ కాలనీవాసులు ఘనంగా శోభాయాత్ర నిర్వహించి ని మజ్జనం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప్పల మా రుతిప్రకాష్, ప్రసాద్, గిరి, రాజేశ్వరి, సరిత, సంగీత, సర్వేశ్వరి, సావిత్రి, రమ్య పాల్గొన్నారు.

కనగల్: మండలంలోని బోయినపల్లి, దర్వేశిపురం, పొనుగోడు, కనగల్ తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జన శోభాయాత్రలను బుధవారం ఘనంగా నిర్వహించారు. 5 రోజుల పాటు పూజలందుకున్న వినాయక విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై ఊరేంగింపుగా తరలించి సమీప చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. యువకుల డ్యాన్సులు, కోలాటాలు, డప్పు చప్పుళ్ల మోతతో ఆయా గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. కనగల్‌లోని శ్రీ వెంకటేశ్వర విద్యామందిర్ పాఠశాలలో కొలువుదీరిన గణనాథుడి నిమజ్జన శోభాయాత్రను ఆ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణయ్య, ఎస్ఐ నర్సింహులు, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో భాస్కర్‌గౌడ్, విద్యామందిర్ ప్రిన్సిపల్ బల్గూరి వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ ఆలయ చైర్మన్ పాలకూరి గణేష్‌గౌడ్, సర్పంచ్ పావని వెంకన్న, జానయ్య పాల్గొన్నారు.



కనగల్ శోభాయాత్రలో విద్యార్థుల నృత్యాలు



వల్లభరావు చెరువు వద్ద నిమజ్జనం నిర్వహిస్తున్న భక్తులు

బెటాలియన్‌లో అన్నదానం

నల్లగొండ క్రైం: అన్నెపర్తిలోని 12వ బెటాలియన్‌లో వినాయక ఉత్సవాల సందర్భంగా బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బెటాలియన్ కమాండెంట్ శ్రీనివాస్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులను అన్నదానం చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాస్, ఆర్ఐ వెంకన్న, భాస్కర్, ఆర్ఎస్ఐ శ్రీరాముల నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

తిప్పర్తి: మండలకేంద్రంలోని రామాలయం వీధితో పాటు మండలంలోని జొన్నగడ్డలగూడెంలో వినాయకుడి మండపాల వద్ద నిర్వాహకులు బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు తలసాని శ్రీను, బొల్లేపల్లి సైదులు, రాజీవ్, శివ, పోలగోని రమేష్, సైదులు, యుగంధర్, నాగరాజు, నవీన్, సతీష్ పాల్గొన్నారు.



నల్లగొండ 1వ వార్డులో మహిళలు...

నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



దామరచర్లలో నిమజ్జనానికి తరలిన వినాయకుడు

దామరచర్ల: దామరచర్ల, అడవి దేవులపల్లి మండలాల నుంచి మండపాల్లో కొలువైన గణనాథులు బుధవారం నిమజ్జనానికి తరలివెళ్తున్నాయి. దామరచర్ల మండల కేంద్రంలో ఊరేగింపుతో యువత విగ్రహ నిమజ్జనాలు చేశారు. విగ్రహాలు అధిక సంఖ్యలో నిమజ్జనానికి తరలి వస్తుండడంతో వాడపల్లి వంతెన వద్ద పండుగ వాతావరణం నెలకొంది. వాడపల్లి పోలీసులు వినాయక నిమజ్జనాలకు ఎక్స్‌కవేటర్లను ఏర్పాటు చేశారు.

నిడమనూరు: వినాయక చవితి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు వినాయక విగ్రహాలను బుధవారం నిమజ్జనం చేశారు. ఐదురోజుల పాటు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసి గ్రామాల్లో వైభవంగా శోభాయాత్ర నిర్వహించారు. మండల కేంద్రంలో పట్టణ మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బాలికల కోలాటం ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీల నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): మండల పరిధిలోని తిరుమలగిరి, రంగుండ్ల, డొక్కల బావి, సపావట్ తండా, నాయకుని తండా, పిల్లిగుండ్ల తండా, చక్కోలంతండా, లక్ష్మీపురం, కొంపల్లి తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహాల వద్ద బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక పూజల నిర్వహించారు.

నిడమనూరు: వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని ఊటుకూరు గ్రామంలో మహాగణేశ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద బుధవారం ఉత్సవ కమిటీ నిర్వాహకులు భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ కేశబోయిన ఉమాజానయ్య, పాములూరి నర్సింహచారి, బత్తిని కోటయ్య, తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

మాడ్గులపల్లి : మండలంలోని తోపుచర్ల, కుక్కడం, గండ్రవానిగూడెం తదితర గ్రామాల్లో గణేష్ నిమజ్జన శోభయాత్రను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుట్ట పద్మ, నాగయ్య, శ్రీను, వెంకన్న, ప్రవీణ్, లింగస్వామి, శంకర్, యాదయ్య, మారయ్య తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి, నాయకుని తండాలో..

విద్యార్థులు క్రీడాప్రతిభను ప్రదర్శించాలి: డీఐఈవో



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఐఈవో

మిర్యాలగూడ అర్బన్ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తూ తమ ప్రతిభను పోటీల్లో ప్రదర్శించాలని డీఐఈవో హన్మంతరావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న డివిజన్‌స్థాయి అండర్-19 విభాగం క్రీడా పోటీలను ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించి ఉత్తమ ప్రతిభకలిగిన విద్యార్థులను డివిజన్, డివిజన్‌స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. క్రీడాపోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ధన్‌రాజ్, ఎన్జీకళాశాల ప్రిన్సిపాల్ మధుసూధన్‌రెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బీక్యానాయక్, జీజేఎల్‌ఏ అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న డివిజన్ స్థాయి పాఠశాల క్రీడలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో 63వ డివిజన్ లెవల్ స్కూల్‌గేమ్స్ రెండో రోజూ కొనసాగాయి. బుధవారం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. బాలుర విభాగంలో నిర్వహించిన కబడ్డీ పోటీలో మిర్యాలగూడ, హాలియా సంయుక్త విజేతలుగా నిలిచాయి. ఖోఖోలో నిడమనూరు మండలం ప్రథమ స్థానంలో నిలువగా, మిర్యాలగూడ, పెద్దవూర ద్వితీయ స్థానంలో సంయుక్త విజేతలుగా నిలిచారు. వాలీబాల్‌లో నిడమనూరు మండల జట్లు, అథ్లెటిక్స్‌లో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలు ఉత్తమ ప్రతిభకనబర్చాయి. విజేతలకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు రంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్ కవితావేణుగోపాల్‌రెడ్డి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ మనోహరి, పీడీలు సైదులు, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, యుగేందర్, సురేందర్, కరుణాకర్, రవీందర్, సత్యనారాయణ, వినోద్, వెంకటరత్నం పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని టీపీయూఎస్ పట్టణ అధ్యక్షుడు బంటు నాగేందర్ కోరారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దును డిమాండ్ చేస్తూ చేపట్టే నిరసన కార్యక్రమాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భిక్షపతి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, లింగయ్య, పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలో పనిచేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు సమూహికంగా సెలవు పెట్టి ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పీఆర్‌టీయూ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అమర వీరుల స్థూపం వద్ద ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఏపాల నరేందర్‌రెడ్డి, ఎండీ. హబీబ్, గణేష్, శ్రీనివాసరావు, అంజయ్య, మామిళ్ల శ్రీనివాసరెడ్డి, నాగేందర్, పరమేష్, సైదులు, భగవాన్‌నాయక్ పాల్గొన్నారు.

గుర్రంపోడు : సీపీఎస్ రద్దుచేసి పాత పింఛన్ విధానం అమలు చేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాసులు అన్నారు. బుధవారం గుర్రంపోడులో పీఆర్‌టీయూ మండలశాఖ ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు కోరుతూ తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో పీఆర్‌టీయూ రాష్ట్ర నాయకుడు వైద్య కేమల్, సదానందం, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు పాశం శ్రీనివాస్‌రెడ్డి, యుగేందర్, కృష్ణమూర్తి, శ్రవన్, చంద్రశేఖర్, గౌస్ పాల్గొన్నారు.

తిరుమలగిరి(సాగర్): సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించే మహా ధర్నా కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని టీసీపీఎస్‌ఈఏ జిల్లా ఉపాధ్యక్షుడు మొక్క పరుశురాంగౌడ్ అన్నారు. బుధవారం సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీరాములు, సైదిరెడ్డి, వెంకన్న, నోవా, రామానుజాచార్యులు పాల్గొన్నారు.



గుర్రపోడులో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



తిరుమలగిరిలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

జనచైతన్యయాత్రను విజయవంతం చేయాలి

గుర్రంపోడు : రాష్ట్ర బీసీ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 14న తలపెట్టిన బీసీ చైతన్యయాత్రను విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కట్టెకోలు దీపేందర్ అన్నారు. బుధవారం గుర్రంపోడులో యువజన బీసీ కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ ఉపాధ్యక్షుడిగా పన్నీరు నాగేశ్వర్, మండల అధ్యక్షుడిగా బోయపల్లి సైదులు, ఉపాధ్యక్షుడిగా కట్ట కార్తీక్‌లకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో మన్మయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి బ్రహ్మాచారి, కర్నాటి ప్రవీన్‌గౌడ్, రావుల కళ్యాణ్, బలుమూరి శ్రీదర్‌గౌడ్, వెలుగు రవి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులకు నెమలి అప్పగింత



ఎస్‌ఐకి నెమలిని అప్పగిస్తున్న రైతులు

వేములపల్లి : మాడ్గులపల్లి మండలంలోని తోపుచర్ల గ్రామ శివారులోని బత్తాయితోటలో కదలలేని స్థితిలో ఉన్న జాతీయ పక్షి నెమలిని తోట యజమాని వెంకట్‌రెడ్డి బుధవారం వేములపల్లి పోలీసులకు అప్పగించారు. అనంతరం ఎస్‌ఐ మాట్లాడుతూ నెమలిని ఫారెస్ట్ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు.

పీహెచ్‌సీని పరిశీలించిన అధికారులు



వైద్యశాల పరిశీలిస్తున్న అధికారులు

దామరచర్ల: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం తహసీల్దార్ గణేష్, ఎంపీపీ కూరాకుల మంగమ్మ, ఎంపీడీవో ఉమాదేవి, పరిశీలించారు. వైద్యశాలలో వసతులపై రోగులను అడిగి తెలుసుకున్నారు. పారిశుధ్య సమస్య తలెత్తకుండ చర్యలు చేపట్టాలని వైద్యులకు సూచించారు. వారివెంట వైద్యాధికారి శంకర్‌నాయక్, సీహెచ్‌వో వెంకటయ్య, ఏఎన్‌ఎమ్‌లు ఉన్నారు.

ఘనంగా పరిటాల జయంతి



పరిటాల చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

అడవిదేవులపల్లి(దామరచర్ల): పరిటాల రవింద్ర 60వ జయంతిని మండలకేంద్రంలో పరిటాల రవీంద్రా మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రవింద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బండ నాగేశ్వరరావు, సాయం సైదయ్య, ప్రసాద్, సైదయ్య, చెన్నకేశవులు, ఆది, గోవింద్, కొండలు, పటాన్ పాల్గొన్నారు.

నియోజకవర్గ కన్వీనర్‌గా రమేష్



నియామక పత్రాన్ని అందుకుంటున్న రమేష్

మిర్యాలగూడ టౌన్: తెలంగాణ మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్‌గా తాళ్లపల్లి రమేష్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. రమేష్ నియామకంపై ఎల్‌హెచ్‌పీఎస్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు ధనావత్ సిద్ధునాయక్, డి. శివనాయక్, బాలు, మధునాయక్, సాయి, సురేష్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



ADVANCE BOOKINGS NOW OPEN

INDRA CINEMAS **రామకృష్ణ** 70 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15

పద్మావతి సినీప్లెక్స్ - కాచిగూడ 11.30,2.30,6.00,9.15

PRASADS 11.45,1.30,2.30,5.15,8.00,10.00,10.45
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
TIVOLI సికింద్రాబాద్ 11.30,1.30,7.40,10.40
Cine Planet కొంపల్లి 10.40,4.30,10.20
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN ఉప్పల్ 10.50,4.40,10.40
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.00
ASIAN అత్తాపూర్ 10.40,1.50,7.40,10.40
ASIAN RADHIKA రాధిక - కాప్రా 10.30AM &10.40PM
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
మియాపూర్ 11.30AM &9.30PM
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్

షమా సినిమా ఎ/సి - జహనుమా 11.45,2.45,6.00,9.00
ప్రియా 70 ఎంఎం ఎ/సి - మల్లేపల్లి 12.00,3.00,6.30,9.30
శ్రీసాయిరాజా 70 - ముషీరాబాద్ 11.30,2.30,6.00,9.00
యాదగిరి 70 ఎంఎం - సంతోష్‌నగర్ 11.30,2.30,6.00,9.00
మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహుదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
యాకుత్ మహల్ డీలక్స్ - యాకుత్‌పుర 12.00,3.00,6.30,9.30

సెన్సేషన్ ఇన్‌సోమ్నియా - ఖైరతాబాద్ 12.00,3.00,7.00,10.00

S2 సినిమాస్ (వరంగల్) - శ్రీదేవి (నిజామాబాద్) - SVC ప్రతిమా మల్టీప్లెక్స్ (కరీంనగర్)
శ్రీగణేష్ (ఆదిలాబాద్) - శ్రీకృష్ణ (మహబూబ్‌నగర్) - శివ శక్తి (తాండూర్)
శెట్టి మల్టీప్లెక్స్ (గుల్బర్గ) - మిరాజ్ సినిమాస్ (గుల్బర్గ) - ముక్తా A2 (గుల్బర్గ)
మినీ దీపక్ (బీదర్) - SNT (రాయచూర్) - అమర్ (బాల్కి) - అమర్ (గంగావతి)
సాయి చిత్ర (హుమ్నాబాద్) - వెంకటేశ్వర (భసవకళ్యాణి)

INDRA FILMS RELEASE



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

- మూసాపేట్ 2.40,9.00
ASIAN - కూకట్‌పల్లి 1.40,10.25
ASIAN అత్తాపూర్ 1.15,10.20
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM
ASIAN - ఉప్పల్ 10.50,4.40,7.25
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15
PVR మాదాపూర్ - 10.40PM
PVR పంజాగుట్ట - 4.00PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM
INOX బంజారాహిల్స్ - 7.05PM
INOX కాచిగూడ - 2.05PM
AMEERPET అమీర్‌పేట్ - 1.40PM
Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
Cinépolis అత్తాపూర్ - 4.30PM
TIVOLI - 1.20,7.00,10.15
Cine Planet కొంపల్లి 1.10,7.25PM
దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
ASIAN హన్మకొండ 7.40, 10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
- వరంగల్ 12.10,3.35,6.45PM
SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM
SVC **సంగీత** - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR FROUM MALL - 2.00PM
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM
ASIAN - 4.40PM
ASIAN - 1.40,7.30
ASIAN RADHIKA - 7.40PM
ASIAN - 10.40, 1.40,7.25PM
Cine Planet - 1.20
MULTIPLEX - 10.15PM
GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM
11.15,6.15
ASIAN - 10.40, 4.30,10.25PM
SVC - 4.30,10.25
- 12.10, 3.15,6.25,9.40

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
ఆరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట
శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

సూపర్ హిట్ బొమ్మ... 2వ వారం



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS ఎ/సి - 1.15,4.15,10.45
PVR ఎ/సి - 1.35,7.20,10.20
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20
PVR 10.30,2.20,4.30,7.35,10.45
INOX ఎ/సి - 2.00,4.35,10.15
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10
AMEERPET అమీర్‌పేట్ - 1.40,7.40
SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 7.40
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00
Cinépolis ఎ/సి - 1.30,10.20
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50
ASIAN - అత్తాపూర్ 1.30,10.20
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30
MULTIPLEX ఎల్.బి.నగర్ - 11.00,4.30
ASIAN శ్రీదేవి - హన్మకొండ
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినీమాస్ ఎ/సి - వరంగల్

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
శివపార్వతి - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీకళా ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
గంగ - గడ్డిఅన్నారం 2.15,9.15 **షెహాన్ షా** - హెచ్‌ఎంటి చింతల్ 9.30
టివోలి మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
మంజు 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
వెంకటేశ్వర 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00

రేపటి నుండి:
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
ఇంద్ర 70 ఎ/సి - కర్మన్‌ఘాట్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి

జెమిని కాంప్లెక్స్- వరంగల్
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్
కృష్ణప్రియ ఎ/సి - కోదాడ
విశ్వరూప ఎ/సి - కొత్తగూడెం
అలంకార్ - సూర్యాపేట
వెంకటేశ్వర - నల్గొండ
రంగా 70 ఎ/సి - వనపర్తి
భవాని 70 ఎ/సి - పరిగి
కేజేఆర్ ఎ/సి భువనగిరి
విమల్ ఎ/సి - సిరిసిల్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట
దేవి 70 ఎ/సి - జడ్చర్ల
మహేశ్వరి - నారాయణ్‌పేట్
కళాంజలి ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటేశ్వర - దేవరకొండ

భానుమతి భానుమతి భానుమతి... నిన్ను చూసి పోయినాదే ఉన్నమతి

42వ రోజు



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి
AMEERPET - అమీర్‌పేట్
Cinépolis - కూకట్‌పల్లి
Cine Planet - కొంపల్లి
అలంకార్ - సూర్యాపేట
లక్ష్మి - శంకరంపేట్
తిరుమల - గజ్వేల్
శ్రీనివాస - ఆమన్‌గల్
విశ్వరూప - కొత్తగూడెం
ASIAN **శ్రీదేవి** - హన్మకొండ
GEETHA ASIAN **గీతా** - నిజామాబాద్
వెంకటేశ్వర - మర్రిపెడ
వెంకటేశ్వర - తిరుమలగిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల



ASIAN LAKSHMIKALA CINEPRIDE ఎ/సి -మూసాపేట్ - 11.00,11.30, 2.15,2.45,6.00,6.20,8.30,9.45

ASIAN CINE SQUARE ఉప్పల్ - 10.35,10.45,1.20, 1.30,4.15,4.25,7.20,7.30,10.15,10.25

ASIAN కూకట్‌పల్లి 10.40,1.35,4.30,7.25,7.40,10.20

ASIAN అత్తాపూర్ 10.40,1.25,1.35,4.30,7.25,7.35,10.20

ASIAN RADHIKA కాప్రా 10.35,1.30,4.25,7.25,7.40,10.25

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,2.30,6.15,9.30

PRASADS ఎన్‌టిఆర్ గార్డెన్స్ - 8.45,8.45,8.45, 8.45,11.30,2.15,5.00,7.45,10.30
బిగ్ స్క్రీన్: 8.45,11.15,2.30,5.15,8.00,10.45

PVR మాదాపూర్ - 10.20,11.30,1.10,2.30,4.10,7.10,10.10

PVR బంజారాహిల్స్ 10.20,4.00,7.40,11.00

PVR పంజాగుట్ట 10.20,11.10,1.15,2.10,4.15,7.20,10.20

PVR కూకట్‌పల్లి 10.00,10.40,1.20,1.50,2.20,4.20,7.20,8.00

INOX 10.30,1.00,2.00,4.15,7.35,10.30

INOX కాచిగూడ - 10.15,12.50,3.05,7.25,10.20

Cinemas AMEERPET 11.00,1.30,4.30,7.30,10.30

Cinemas SHAMEERPET ఎ/సి - 11.00,1.30,7.30,10.30

Cinépolis KUKATPALLY 11.20,1.20,2.15,3.00,5.10,8.05,10.15,11.00

Cinépolis 10.20,1.15,2.15,4.10,5.10,7.05,10.00,11.00

Cinépolis ATTAPUR 9.20,11.20,1.15,2.15,4.10,5.10,7.05,8.05,10.00,11.00

TIVOLI SECUNDERABAD - సికింద్రాబాద్ 10.30,2.45,4.40,10.20

Cine Planet - కొంపల్లి 10.25,1.25,4.25,7.25,10.20

దిల్‌సుఖ్‌నగర్ 10.30,1.20,5.00,7.45,10.45

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,2.00,6.00,9.00

Cinetown - మియాపూర్ 11.00,2.30,6.00,9.30

BVK MULTIPLEX ఎల్.బి.నగర్ 10.30,2.00,4.45,7.30,10.30

ASIAN హన్మకొండ 10.40,1.35,1.45,4.30,7.25,7.45,10.20

GEETHA ASIAN నిజామాబాద్ 10.15,10.40,1.35,4.30,7.25,10.20

ప్రతీమ ఎ/సి - కరీంనగర్

ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00 (అడ్వాన్స్ బుక్కింగ్ ఇవ్వబడును)

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

అర్జున్ ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
విమల్ ఎ/సి - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00
అంబ ఎ/సి - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
BRహైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి పురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30
మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస ఎ/సి - ఉప్పల్ 11.30,2.30,6.30,9.30
కుమార్ ఎ/సి - కాచిగూడ 11.30,2.30,6.15,9.15
సెలెక్ట్ - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
గోకుల్ ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారదా ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిపూజ - సూరారం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.15,9.15
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP.,

తీరనున్న తాగునీటి కష్టాలు


● సీఎం ఆదేశంతో ప్రారంభమైన 1.05 టీఎంసీల నీటి విడుదల
● హైదరాబాద్ తాగుజలాల్లో కోత

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

జిల్లాకేంద్రంతోపాటు సుమారు 600 గ్రామాల్లో పొంచి ఉన్న నీటిఎద్దడిని దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్‌కు సింగూరు జలాలను మళ్లించాలని, నల్లగొండకు కృష్ణాజలాలు పెంచాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో బుధవారం చర్యలు ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌కు ప్రతిరోజు 525 క్యూసెక్కుల నీటిని ప్రస్తుతం విడుదల చేస్తున్నారు. అయితే సీఎం కేసీఆర్ ఆదేశంతో హైదరాబాద్‌కు తరలించే నీటిని 350 క్యూసెక్కులకు కుదించారు. దీంతో 175 క్యూసెక్కుల నీటిని ఉదయ సముద్రానికి మళ్లించేందుకు మార్గం ఏర్పడింది. నల్లగొండ పట్టణంతోపాటు 600గ్రామాలకు తాగునీటిని అందించే ఉదయ సముద్రం రిజర్వాయర్‌కు 1.05 టీఎంసీల నీటిని చేరవేయాలని అధికారులు నిర్ణయించి, ఆమేరకు బుధవారం అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌నుంచి నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బుధవారం 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. గురువారం ఉదయంనుంచి 400 క్యూసెక్కుల మేర నీటిని విడుదల చేసేందుకు ఏర్పాట్లు పూర్తిచేశారు. డెడ్ స్టోరేజ్‌లోనూ నీటి విడుదలకు సీఎం ఆదేశాలు జారీ చేయడంపై మంత్రి జగదీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

దేవరకొండ: ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండ జిల్లాలోని ఉదయసముద్రానికి బుధవారం తాగునీరు విడుదల చేసినట్లు నాగార్జునసాగర్ సీఈ సునీల్ తెలిపారు. జిల్లాకు తాగునీరు విడుదలచేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు జారీచేయడంతో ఉదయ సముద్రానికి నీటిని విడుదలచేసినట్లు పేర్కొన్నారు. హైదరాబాద్ జంటనగరాలకు 350 క్యూసెక్కులు, నల్లగొండ జిల్లాకు 200 క్యూసెక్కులనీరు ప్రస్తుతం సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. గురువారంనుంచి నల్లగొండ జిల్లాకు అదనంగా నీరు విడుదల చేస్తామన్నారు. ఉదయసముద్రానికి నీటిని విడుదల చేస్తున్నామని, తాగునీటి అవసరాలకే నీటిని వినియోగించాలన్నారు. నాగార్జునసాగర్‌లో నీటిమట్టం గణనీయంగా తగ్గినందువల్ల నీటిని పొదుపుగా వాడుకోవాలని, దుర్వినియోగం చేయవద్దన్నారు. ఆయకట్టు పరిధిలోని రైతులు మోటర్ల ద్వారా సాగునీటిని వినియోగిస్తే చర్యలు తప్పవన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: ఏఎమ్మార్పీ పుట్టంగండి జీరో పాయింట్ వద్ద జరుగుతున్న డెర్జింగ్ పనులను సీఈ సునీల్ పరిశీలించారు. అప్రోచ్ కెనాల్ నీటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఏకేబీఆర్‌నుంచి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఆయన వెంట ఈఈ కరుణాకర్‌రెడ్డి, డీఈ చక్రపాణి, ఏఈఈ మహేందర్ తదితరులున్నారు.



ఏఎమ్మార్పీనుంచి నల్లగొండకు తాగునీరు విడుదల చేస్తున్న సీఈ సునీల్, ప్రవహిస్తున్న జలాలు

హోరాహోరీ పోటీలు

● జిల్లాకేంద్రంలో డివిజన్‌స్థాయి క్రీడలు
● ప్రారంభించిన డీఈవో చంద్రమోహన్



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డీఈవో, పోటీల్లో తలపడుతున్న జట్లు

నల్లగొండ స్పోర్ట్స్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నల్లగొండ డివిజన్‌స్థాయి క్రీడా పోటీలు జిల్లాకేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో బుధవారం హోరాహోరీగా సాగాయి. నువ్వా.. నేనా.. అనే రీతిలో ఇరు జట్లు పోటీపడ్డాయి. డీఈవో డాక్టర్ ఏలె చంద్రమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యం కలిగిన క్రీడాకారులు జిల్లాలో ఎందరో ఉన్నారని, వారందరూ ఇలాంటి పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో గత సంవత్సరం 11 రాష్ట్రస్థాయి, మూడు జాతీయస్థాయి టోర్నమెంట్లను నల్లగొండలో నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం డివిజన్ పరిధిలోని 11 మండలాల నుంచి అండర్-14, 17 బాలుర విభాగం కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాల్లో 790 మంది క్రీడాకారులు పాల్గొని తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించారు.



ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు

సందడి.. సందడిగా..

ఉదయంనుంచి రాత్రివరకు ఈ పోటీలు కొనసాగాయి. దీంతో మైదానమంతా క్రీడా సందడిగా మారింది. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ అండర్-14, 17 విభాగాల్లో విజేతలకు బహుమతి ప్రదానంచేశారు. కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎం.నాగిరెడ్డి, డివిజన్ కార్యదర్శి డి.విమల, కె.కరుణాకర్ రెడ్డి, వివిధ క్రీడా సంఘాల నాయకులు కుంభం నర్సిరెడ్డి, పి.కృష్ణమూర్తి, దుబ్బ ఆనంద్, తాటికొండ కృష్ణారెడ్డి, ఎం.నాగరాజు, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ పోటీలను వ్యాయామ ఉపాధ్యాయులు బాలు, సత్యనారాయణ, గిరిబాబు, చందు, శ్రీనివాస్, యాదయ్య, ధర్మేందర్ రెడ్డి, ఇస్మాయిల్, సురేష్, శంభులింగం నిర్వహించారు.



హాజరైన క్రీడాకారులు

ఖైరతాబాద్ వినాయకుడి వద్ద మన పూజారి



నల్లగొండ కల్చరల్: ఖైరతాబాద్ వినాయకుడి విగ్రహం వద్ద ప్రధాన పూజారి మారవర్జుల మోహన్‌శర్మది నల్లగొండ జిల్లానే. గత 20 సంవత్సరాలనుంచి ఖైరతాబాద్‌లో ప్రతిష్ఠించే వినాయకుడి వద్ద పూజలు నిర్వహిస్తున్నారు. 10 రోజుల పాటు అక్కడే ఉంటారు. ఈయన స్వగ్రామం నిడమనూరు మండలం రాజన్నగూడేనికి చెందినవారు.

నిమజ్జన శోభయాత్రకు భారీ భద్రత



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ

● 127 సీసీ కెమెరాల ఏర్పాటు
● ఎస్పీ ప్రకాష్‌రెడ్డి

నల్లగొండ క్రైం: గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం గణేష్ ఉత్సవాలకు సంబంధించి సీసీ కెమెరాల పరిశీలన, శోభయాత్ర నిర్వహించే ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 5,262 విగ్రహాలను ఏర్పాటు చేశారని, పట్టణంలో మొత్తం 2,493 విగ్రహాలు ప్రతిష్ఠించినట్లు చెప్పారు. ఈ విగ్రహాలను పట్టణంలోని బతుకమ్మ చెరువు, ఎరసానిగూడెం గ్రామం వద్ద ఉన్న గచ్చుగురు చెరువులో, మిర్యాలగూడ, హాలియా, నిడమనూరు, పెద్దవూర, దేవరకొండ మండలాల్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను స్థానికంగా ఉన్న చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పట్టణంలో 265 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామని, 127 సీసీ కెమెరాల ద్వారా బందోబస్తు పర్యవేక్షిస్తున్నామన్నారు.